


గీతలు

విచారణ

రమణ గీత




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120029893

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం

శ్రీ రమణాయనమః

శ్రీ వాసిష్ఠ గణపతిముని గ్రథిత

శ్రీ రమణగీత

తాత్పర్య సహితము

శ్రీ రమణ చత్వారింశత్, విభక్త్యష్టకము,
గురుగీతమను సతాత్పర్యానుబంధములతో

మూడవ కూర్పు

ప్రకాశకులు:
నిరంజనానందస్వామి
సర్వాధికారి
శ్రీ రమణాశ్రమము
తిరువణ్ణామలై
1938

 [వెల అ. 6.

విషయానుక్రమణిక

శ్రీ రమణగీతా

అధ్యాయము



శ్రీ వాసిష్ఠ గణపతిమునులు

ఉపోద్ఘాతము

ంమలయందు జ్ఞానతేజోమూర్తులై ప్రకాశిం
వాన్ శ్రీ రమణమహర్షుల ఉపదేశరూపగ్రంథ
ం లీ గ్రంథము నందలి విషయములఁ బరిశీలించి
తు రని వీనినిట ప్రస్తావింపలేదు. మహత్తర
మాత్రప్రాయమగు నొప్పు నీ గ్రంథము నెవముగ
సంగ్రహముగఁ దెలుపఁగలరు? కాని మంత్ర
యోగ జ్ఞానయోగ భక్తియోగ రహస్యములిందు
రూపింపఁబడినవని మాత్రముఁ జెప్పనగును.

నుపదేశించిన మహాపురుషుల నామముఁగాని
తా'' యని యీ గ్రంథము వ్యవహరింపఁబడు

గవాన్ వాసుదేవుఁడు భగవద్గీతయందు నుపదే
వాన్ కృష్ణద్వైపాయనుఁడు తదనుసారముగ గ్రం
యు నయినట్లు, ఇందు భగవాన్ శ్రీ రమణ
దేష్టయు శ్రీ వాసిష్ఠగణపతి మునీంద్రులు తదను
ంథ నిబంధకర్తయునై యొప్పుచున్నారు. ప్రశ్న
కులై గ్రంథ నిబంధకర్తయు వారిలో నొకరుగ
త్రమిట విశేషాంశము.

ంషణలు జరిగిన దినము లీ ప్రశ్నోత్తరమాలలో

విశదమగుటచే నివి ఒకేదినమున జేరుగ లేదని స్పష్టమగుచుండ నీ విషయ మిచ్చట మఱల జెప్పనక్కఱలేదు.

ప్రశ్నలకు శ్రీ భగవాను లుత్తర మిచ్చునపుడును, లేక తామె ఉపన్యసించునపుడును గ్రంథకర్త సన్నిహితుఁడై తదంశములను శ్లోకరూపమున రచించినట్లు స్పష్టముగఁ దెలియనగును. తమ ప్రశ్నలివియని తెల్లమగునట్లు గ్రంథకర్త ఉత్తమపురుష ప్రయోగించిరి. ద్వితీయాధ్యాయమునందు రెండవ శ్లోకము శ్రీ భగవానులు స్వయముగనే యనుగ్రహించిరి. ఆ అధ్యాయ పరిశిష్టశ్లోకముల వలన ఈ శ్లోకార్థమును గ్రంథకర్త విశదీకరించిరి. 5–వ 6–వ అధ్యాయములు శ్రీ భగవానులె ఉపన్యసించిరి; ఇతర అధ్యాయములలో ప్రశ్నలకనుగుణ్యమగు నుత్తరము లొసఁగిరి.

ఈ గ్రంథోపదేశకులను గూర్చియు గ్రంథకర్తను గూర్చియు కొలఁదిగఁ దెలిపి విరమింతును.

ఉపదేశకులగు భగవాన్ శ్రీరమణమహర్షులు ప్రమాథి సంవత్సర మార్గశీర్ష మాస పునర్వసు నక్షత్రమం దావిర్భవించి, దుర్ముఖి సంవత్సర శ్రావణమాసమునందు కేవల మీశ్వరానుగ్రహముచే ఆత్మసాక్షాత్కారము బడసి పితృగృహము వీడి శ్రీ అరుణగిరి జేరి నిత్య సహజాత్మ నిష్ఠాగరిష్ఠులై ప్రకాశించుచున్నారు.

పాండ్య దేశమునఁదు తిరుచ్చుళి నివాసులు పరాశర కులోద్భవులును బ్రాహ్మణశ్రేష్ఠులును అగు శ్రీసుందరమయ్యరుకును అళఘమ్మకు నుద్భవించి, బ్రహ్మచర్యమునుండియే వీరు పరమహంస్లు లయిరి.

2

శాస్త్రప్రమాణముల నాధారముగఁ జేసిగాని, అనుమానపూర్వక తర్కనిరూపణముచేగాని శ్రీ భగవాను లుపదేశించువారు గారు. అంతర్ధ్యానదృష్టిచే స్వానుభవమువలన జూచిన దాని నుపదేశించు వీరు త్రిమతస్థు లనేకులచే గురుభావముతో నారాధింపఁ బడుచున్నారు. ధీమంతులగు శిష్యులనేకులు నిత్య సహజాత్మనిష్ఠాగరిష్ఠులగు శ్రీ భగవానులు గుహాంశ సంభూతులని మొక్కుచున్నారు. శిష్యులలో శ్రేష్ఠులగు ఈ గ్రంథకర్తయు నిట్లే ఉత్తమస్తుతిఁగావించిరి. దివ్యజ్ఞాన దృష్టిచేఁ దెలియనగు యీ విషయము నిసుమంతయు నిరూపింప నే నశక్తుఁడనైనను విశ్వసింతునని మాత్రము చెప్పగలను.

గ్రంథకర్తయగు శ్రీ గణపతి మునీంద్రులు విశాఖ పట్టణజిల్లా కలవరాయి గ్రామ నివాసులగు శ్రీ నరసింహా శాస్త్రిల పుత్రులు. బహుధాన్యసంవత్సర కార్తికమాస మఘ నక్షత్రమున జన్మించి, ప్లవంగసంవత్సరమునందు వీరు శ్రీ భగవానుల శిష్యులైరి. తపోఘనులగు వీరు గతించిన ధాతృ సంవత్సర శ్రావణశుద్ధ సప్తమినాఁడు కీర్తిశేషులైరి.

వస్తుతః ఏతద్గ్రంథ పరిశీలనాపరులు నిష్కల్మష యోగ మార్గాభిజ్ఞులగుదు రనుటయందు లేశమైన సంశయము లేదు. జిజ్ఞాసులకు యోగసాధకులకు నీ గ్రంథ ప్రచురణము మిక్కిలి యుపకరించుననుట నిర్వివాదాంశము.

ఇట్లు,

సజ్జన సేవకుడు.

శాస్త్రప్రమాణముల నాధారముగఁ జేసిగాని, అనుమానపూర్వక తర్కనిరూపణముచేగాని శ్రీ భగవాను లుపదేశించువారు గారు. అంతర్ధ్యానదృష్టిచే స్వానుభవమునలన జూచిన దాని నుపదేశించు వీరు త్రిమతస్థు లనేకులచే గురుభావముతో నారాధింపఁ బడుచున్నారు. ధీమంతులగు శిష్యు లనేకులు నిత్య సహజాత్మనిష్ఠాగరిష్ఠులగు శ్రీ భగవానులు గుహాంశ సంభూతులని మొక్కుచున్నారు. శిష్యులలో శ్రేష్ఠులగు ఈ గ్రంథకర్తయు నిట్లే ఉత్తమస్తుతిఁగావించిరి. దివ్యజ్ఞాన దృష్టిచేఁ దెలియనగు యీ విషయము నిసుమంతయు నిరూపింప నే నశక్తుఁడనైనను విశ్వసింతునని మాత్రము చెప్పగలను.

గ్రంథకర్తయగు శ్రీ గణపతి మునీంద్రులు విశాఖపట్టణజిల్లా కలవరాయి గ్రామ నివాసులగు శ్రీ నరసింహశాస్త్రిల పుత్రులు. బహుధాన్యసంవత్సర కార్తికమాస మఘ నక్షత్రమున జన్మించి, ప్లవంగసంవత్సరమునందు వీరు శ్రీ భగవానుల శిష్యులైరి. తపోధనులగు వీరు గతించిన ధాత సంవత్సర శ్రావణశుద్ధ సప్తమినాఁడు కీర్తిశేషులైరి.

వస్తుతః ఏతద్గ్రంథ పరిశీలనాపరులు నిష్కల్మష యోగ మార్గాభిజ్ఞులగుదు రనుటయందు లేశమైన సంశయములేదు. జిజ్ఞాసులకు యోగసాధకులకు నీ గ్రంథ ప్రచురణము మిక్కిలి యుపకరించుననుట నిర్వివాదాంశము.

ఇట్లు,

స జ్జ న సే వ కు డు.

ఆమోదోక్తి

సదసద్వ్యక్తి హేతువులారా!

శ్రీరమణభగవానునిఁ జిత్తమున నుంచి రమణగీతోపనిషత్పరామర్శ మొనరింతునని యెంచితిని. కాని తత్పరనానందమున నున్నప్పుడు వ్రాయఁదరము కాదని యనవలసివచ్చుచున్నది. "ఆనందమే బ్రహ్మమని దెలియఁదగు" నను గూఢోపదేశము రూఢమగుచున్నది. పరామర్శించు టెక్కడ? అపారభావసంభావనాధేయమగు రమణగీతను విమర్శింతుననుటకంటె వింతలేదు. ప్రతిపదము సారస్ఫురితమయి యున్నది. విషయము భగవద్రమణగదితము, గణపతిముని గ్రథితమయి సుగుప్తమైయున్నది. ఇఁకఁగావలయునదేమి? ఆ వ్యక్తులెవరు? ఎవరైననేమి? తెలిసికొందమన్న వేఱొకచో నడుగుఁడు. నన్నడుగఁదలఁతురేని, వినుఁడు. వారిరువురు నరనారాయణులు. ఆర్యజ్ఞానహీనతాదవనిర్దగ్ధభారతీయజనతరుమండల ప్రాప్త దివ్యజ్ఞానామృతాంభోధరాధి దేవతలు. ఇతరులు కారు.

ఆవశ్యకత.

భగవద్గీత గలదు. రమణగీతయేల? భగవద్గీతానువాదమనుటకు మాఱు రమణగీతయనిరా? అపూర్వవిషయమిందేమి కలదు? నామభేదమే యందురా? పై శంకల నిరాకరించి యావశ్యకతఁ జూపవలయును. భగవదుక్తి యగుటయే

యావశ్యకతయని భక్తులకుఁ జెప్పెదను. విమర్శకులకిట్లు వ్రాయుచున్నాను. వేదవేదాంగ వేదాంతములనేకధావ్యాఖ్యాతవాక్య ములయి జిజ్ఞాసుసందేహ నివారణాక్షమములై విశ్వాసపాత్ర ములుగాక విమర్శక జనులకు సత్యాన్వేషకులకు నూహాభంగ ములై యిప్పుడున్నవి. అన్యమత సిద్ధాంతముల నరయుట కాస హెచ్చెయ్యెను. దీనిని నివారించుటయెట్లు? జ్ఞానకాండ మని యలసత నలవరించుకొనవలయునా? ఆదర్శకస్థితి నొంద వలయునా? స్థితప్రజ్ఞుఁడేమిచేయఁదగును? మొదలగు సంశ యములుగలవు. సంసారియెట్లుండవలయును? గృహస్థుఁడేమి చేయఁదగును? వీనికిఁ బ్రత్యుత్తర మొక్కరీతి నిచ్చువారేరి? కలుగకపోవరు. వారేవీరు. "సత్యాసత్యవివేకము వైరాగ్య సాధనము. ఆత్మనిష్ఠ బంధహానియగును". అని రమణగీత యుపక్రమింపఁబడినది. సిద్ధలోక మహిమాభివర్ణనముతో నుపసంహరింపఁబడినది. అని తాత్పర్యలింగమిందు గ్రహింప వలనుపడదు. ఒక్కొక్క ప్రశ్నకు నుత్తరమును విమర్శించు కొనుచు రావలయును. కావున ననేకసంశయోచ్ఛేదియని చెప్పకయ చెప్పుచున్నది. వానప్రస్థులకును, గృహస్థులకును, బ్రహ్మవాదులకును, సన్యాసులకును, సాంఖ్యులకును, శాసకుల కును, భారతీయులకును, నితరులకును నందఱకు నన్నివిధముల నుపపత్తిఁజూపి, తత్తదభిరుచిమూలమునఁ పరమపదము బోధించి యనుభూతిమార్గములఁ జూపి యసాధారణ కార్య నిర్వహణ సామర్థ్యము ప్రకటించు గ్రంథముకలదా? బ్రహ్మ సూత్రములున్నవి. లేకేమి? అనేక విజ్ఞానేకాధాభిప్రేతము. సంశయప్రోతము. నివృత్తియెట్లు? రమణగీతయే. ఇట్టిగ్రంథ

ముదయింపవలసివచ్చెను. భగవదుక్తియగుట సత్యంతావశ్యకమయగును.

వి శే ష ము లు.

శిష్యు లనేక స్థితులవారును ప్రశ్నము లనేక మతములునై తదుద్ధరణార్థముగ బోధించిన బోధములు నుత్తరములు వివిధవిషయ నిర్ణాయకములని చెప్పవలయునా? ద్వైతమా? అద్వైతమా? ఏమియో సత్యమతము. ఇట్టివిషయములనేకములు గలవు. ఇదియొక యపూర్వత.

గ్రం థ ప్ర శం స.

బ్రహ్మసూత్రములకు, ధర్మపదమునకు (దమ్మపదము), ఉపనిషత్తులకు, గీతలకు, అన్యమత గ్రంథములకు (బైబిలు, కొరాను ఇత్యాదులకు), సమన్వయ వ్యాఖ్యానము కావలయునని తలంచువారీ "రమణగీత" పఠింపఁదగును. నీలకంఠ, శంకర, రామానుజ, మధ్వాది వ్యాఖ్యాతృజన హృదయవిద్యనెఱుంగుదమన్న రమణగీతఁ బఠింపవలయును. శంకరుఁడు జగత్తు నసత్యమనలేదని యెన్నేని యుక్తివాదములు లోకములోఁ బుట్టలేదు? వారివారి నిష్కృష్టాభిప్రాయముల నెందఱో యన్వేషించిరి, సంశయించిరి.

"నాసత్యంచింతయేద్విశ్వం । నవాస్వస్యతదన్యతాం॥"
"సిద్ధానాంకృతకృత్యానాం । గళంతినియమాస్స్వయం॥"
"ఉపాసనంవినాసిద్ధిర్నైవ"
"కుర్వంతిభూయస్యైచిత్తశుద్ధయే ॥"

ఇత్యాది మహావాక్యముల నరయునప్పు డనేక సంశయ

నివారణైక గ్రంథమిదియే యని యందుము. పంచమాధ్యాయములోని హృదయవిద్య, దశమాధ్యాయములోని సంఘవిద్య, అష్టమాధ్యాయములోని యాశ్రమధర్మ నిర్వచనము, "సోపానవత్పరం ప్రాప్తుం"; "అత్యంతపక్వచిత్తస్య క్రమాపేక్షానవిద్యతే" అను వాక్యములలోని గంభీరాభిప్రాయమును గ్రహించితీరవలయును. భావసంబంధాఖిల పరాపర విద్యలకు నాకరంబై సకలశాస్త్ర సాగరమై సజ్జనసేవ్యమై యొప్పు రమణగీత విమర్శింపఁ గడంగుదు రేని మూలగ్రంథమునకు మించునని విస్తరభీతిచే విరమించుచున్నాను.


10-11-23,
B. H. School,
Madanapalle.

ఇట్లు,
భావానందుఁడు,
కాశీభట్ట కృష్ణరాయశాస్త్రి,
సాలూరు,
Vizag District.

శ్రీ రమణస్తుతి

అపారసచ్చిత్సుఖవారిరాశే
ర్యస్యోర్మి మాత్రం భువనం సమస్తం।
గుహాహితం తం రమణం గభీరం
చింతావిహీనం హృది చింతయామి॥

లోకమంతయు అలలు మాత్రమై ఒప్పు అనంత సచ్చిత్సుఖ సాగర స్వరూపుఁడును, హృదయ గుహావాసియు, గంభీరుఁడును, చింతా రహితుఁడునగు శ్రీ రమణుని హృదయమున స్మరింతును.



భగవాన్ శ్రీ రమణ మహర్షుల వారు

ఓం

శ్రీరమణాయనమః

శ్రీ అరుణాచల పంచరత్నం.

1. కరుణా పూర్ణ సుధాబ్ధే।
కబళిత ఘన విశ్వరూప కిరణావల్యా।
అరుణాచల పరమాత్మ।
న్నరుణోభవ చిత్తకంజ సువికాసాయ॥

దయచే నిండిన అమృత సముద్రమా! కిరణపంక్తిచే మ్రింగబడిన గొప్ప ప్రపంచరూపము గలవాడవైన అరుణాచల పరమాత్మా! హృదయ పద్మము మిగుల వికసింప జేయుటకై సూర్యుడ వగుమా!

2. త్వయ్యరుణాచల సర్వం।
భూత్వాస్థిత్వా ప్రలీనమేతచ్చిత్రం।
హృద్యహమిత్యాత్మతయా।
నృత్యసిభోస్తేవదంతి హృదయంనామ॥

అరుణాచలుఁడా! నీయందీ చిత్రమంతయుబుట్టి, నిలిచి, లయమగు చున్నది. ఆత్మ స్వరూపుఁడవగుటచేత హృదయమునందు "నేను" అని, ఓయీ! నాట్యమాడుచున్నావు గదా! దానివలన నీకు హృదయమను పేరు గలిగెననుచున్నారు.

3. అహమితి కుతఆయాతీ।
త్యన్విష్యాంతః ప్రవిష్టయాఽత్యమలధియా।

అవగమ్య స్వం రూపం ।
శామ్యత్యరుణాచల త్వయినదీవాబ్ధౌ ॥

ఆ "నేను" యనున దెచ్చటనుండి వచ్చుచున్నది యని లోపల ప్రవేశించిన నిర్మలమగు బుద్ధిచే వెదకి స్వీయమగు అనగా తనదియగు రూపమును దెలిసికొని, అరుణాచలుఁడా! సముద్రమునందలి నదివలె నీయందే చేరుచున్నాడు.

4. త్యక్త్వా విషయం బాహ్యం ।
రుద్ధప్రాణేన రుద్ధమనసాంతస్త్వాం ।
ధ్యాయన్పశ్యతి యోగీ ।
దీధితి మరుణాచల త్వయి మహీయంతే ॥

ఓయీ! యరుణాచలుఁడా! బాహ్యవిషయములను వదలి నిరోధించిన ప్రాణముచే నిరోధింపబడిన మనస్సుచే యోగి నిన్ను లోపల ధ్యానించుటచేత నీయందలి వెలుగును జూచుచున్నాడు. ఈ నీ వెలుగు గొప్పది.

5. త్వయ్యర్పితమనసా త్వాం ।
పశ్యం త్సర్వం తవాకృతితయా సతతం ।
భజతేఽనన్యప్రీత్యా ।
సజయత్యరుణాచల త్వయి సుఖే మగ్నః ॥

నీయందర్పించిన మనస్సుచే సర్వమును నీయాకారముగ నెప్పుడును చూచుచున్నవాడై, అనన్యమగు భక్తిచేత నిన్నెవ్వఁడు ధ్యానింపుచున్నాడో, ఓయీ యరుణాచలుఁడా! వాఁడు సుఖస్వరూపుఁడవగు నీయందు మునిగినవాఁడై విజయముఁ జెందుచున్నాడు.

శ్రీమద్రమణమహర్షే ।
ర్దర్శన మరుణాచలస్య దేవగిరా ।

గళంతీ గంగేయం విమలతరగీతైవ మహతో ।
నగాధీశాచ్ఛ్రీమద్రమణ ముని రూపాజ్జనిమతీ ।
పథో వాణీరూపా ద్గణపతికవేర్భక్త హృదయం ।
సముద్రం సంయాతి ప్రబలమలహారిణ్యానుపదం ॥

అతి నిర్మలమైన ఈ రమణగీత గంగ శ్రీరమణముని యను అత్యున్నత పర్వతరాజములో నుద్భవించి గణపతికవి వాగ్రూప మార్గమున పదేపదే బహు కల్మషనాశినియై ప్రవహించుచు భక్తహృదయార్ణవములో సంగమమగును.

ఓం

శ్రీరమణాయనమః

శ్రీ రమణగీతా.

ప్రథమోధ్యాయః

ఉపాసన ప్రాధాన్య నిరూపణం.

---

1. మహర్షిం రమణం నత్వా కార్తికేయం నరాకృతిం ।
మతం తస్య ప్రసన్నేన గ్రంథే నోపనిబధ్యతే ॥

మొదటి అధ్యాయము.

మనుష్యాకృతిఁ దాల్చిన కుమారస్వామియగు రమణమహర్షిని నమస్కరించి, యతని మతంబును నిర్మలంబగు గ్రంథరూపంబుగ నొనర్చెదను.

2. ఈశపుత్రశకే౽రామ భూమినందధరామితే ।
ఏకోన త్రింశద్దివసే ద్వాదశే మాసి శీతలే ॥

1913 క్రీస్తుశకము డిసెంబరునెల ఇరువదితొమ్మిదియవ తేదీని.

3. ఉపవిష్టేషు సర్వేషు శిష్యేషు నియతాత్మసు ।
భగవంత మృషిం సో౽హ మపృచ్ఛం నిర్ణయాప్తయే ॥

సకలురగు శిష్యులు చలించని చిత్తముకలవారై కూర్చొనియుండగ సిద్ధాంతమును దెలిసికొను నిమిత్తము భగవంతుఁడగు ఋషిని నేనడిగితిని.

ప్రథమః ప్రశ్నః.

4. సత్యాసత్యవివేకేనముచ్యతే కేవలేన కిం ।
ఉతాహో బంధహానాయ విద్యతే సాధనాంతరం ॥

మొదటి ప్రశ్న.

ఇది సత్య మిది యసత్య మని పరామర్శించుటచేతనే ముక్తిని చెందు చున్నాడా? లేక బంధమునుండి తొలగుటకు వేఱగు సాధనమున్నదా?

ద్వితీయః ప్రశ్నః.

5. కిమలం శాస్త్రచర్చైవ జిజ్ఞాసూనాంవిముక్తయే।
యథాగురూపదేశంకి ముపాసనమపేక్షతే॥

రెండవ ప్రశ్న.

ఆత్మను దెలియఁగోరువారికి ముక్తికొఱకు శాస్త్రచర్చయే చాలు నా? గురూపదేశము ననుసరించి యేదైన నొక యుపాసన మపేక్షింపఁ బడునా?

తృతీయః ప్రశ్నః.

6. స్థితప్రజ్ఞః స్థితప్రజ్ఞ మాత్మానం కింసమర్థయేత్।
విదిత్వా పరిపూర్ణత్వం జ్ఞానస్యోపరతేరుత॥

మూడవ ప్రశ్న.

సహజస్థితిగలవాఁడు పూర్ణత్వమును దెలిసికొనియో లేక ప్రాపంచకజ్ఞాన ముపరమించుటవలననో తనను సహజస్థితి కలవానినిగా నిశ్చ యించుకొనగలఁడా?

చతుర్థః ప్రశ్నః.

7. జ్ఞానినం కేనలింగేన జ్ఞాతుం శక్నువన్తి కోవిదాః। క్నం

నాలుగవ ప్రశ్న.

విద్వాంసు లేగుర్తుచేత (నొకనిని) జ్ఞానముకలవానినిగ గన్గొనెదరు?

పంచమః ప్రశ్నః.

జ్ఞానాయైవ సమాధిః కిం కామాయాప్యుత కల్పతే॥

అయిదవ ప్రశ్న.

యోగము జ్ఞానమాత్రసాధనమా? లేక కోరికకు గూడ సాధనమగునా?

షష్ఠః ప్రశ్నః

8. కామేనయోగ మభ్యస్య స్థితప్రజ్ఞో భవేద్యది।
సకామోఽ ముష్యసాఫల్య మధిగచ్ఛతివానవా॥

ఆఱవ ప్రశ్న.

కోరికనిమిత్తమై యోగమభ్యసించి వృత్తినిరోధమాహాత్మ్యముచే మధ్యకాలమునందు పూర్ణజ్ఞానసిద్ధి తటస్థించినయెడల నతనికి పిమ్మట మొదటికోరిక ఫలించునా?

9. ఏవం మమ గురుః ప్రశ్నా నాకర్ణ్య కరుణానిధిః।
అబ్రవీత్సంశయచ్ఛేదీ రమణో భగవానృషిః॥

దయాసముద్రుఁడును, సంశయములఁ బోగొట్టువాఁడును, భగవంతుడును, గురువునగు రమణమహర్షి యివ్విధముగ నేనడిగిన ప్రశ్నల విని బదులు చెప్పెను.

ప్రథమ ప్రశ్నస్యోత్తరం.

10. మోచయేత్సకలాన్బంధా నాత్మనిష్ఠైవ కేవలం।
సత్యాసత్య వివేకంతు ప్రాహుర్వైరాగ్యసాధనం॥

మొదటి ప్రశ్న కుత్తరము.

ఆత్మయందలి నిలకడ యొక్కటియె సకల బంధములఁ బోగొట్టును. సత్యమును అసత్యమును విమర్శించి వేఱుపఱచి తెలిసికొనుటను వైరాగ్యమునకు సాధనమని చెప్పుచున్నారు.

11. సదాతిష్ఠతి గంభీరో జ్ఞానీకేవల మాత్మని।
నాసత్యం చింతయేద్విశ్వం నవాస్వస్య తదన్యతాం॥

జ్ఞాని యాత్మయందే గంభీరుడై యెల్లప్పుడు నిలకడఁ జెంది యుం
డును. ప్రపంచమును యసత్యమని తలచడు. ప్రపంచము తనకంటె వేఱని
యుఁ దలచడు.

ద్వితీయ ప్రశ్నస్యోత్తరం.

12. నసంసిద్ధి ర్విజిజ్ఞాసోః కేవలం శాస్త్రచర్చయా।
ఉపాసనం వినాసిద్ధి ర్నైవస్యాదితినిర్ణయః॥

రెండవప్రశ్న కుత్తరము.

ఆత్మ నెఱుగ దలచిన వానికి కేవలము శాస్త్రశోధనచేత సిద్ధిగలు
గదు. ఉపాసన లేక సిద్ధి కలుగదని సిద్ధాంతము.

13. అభ్యాసకాలేసహజాం స్థితింప్రాహురుపాసనం।
సిద్ధిం స్థిరాం యదాగచ్ఛేత్ సైవజ్ఞానంతదోచ్యతే॥

అభ్యాసకాలమందలి సహజమగు నిలకడను యుపాసనయని చెప్పు
చున్నారు. ఆనిలకడ ఎప్పుడు స్థిరమగుసిద్ధిని పొందునో అప్పుడదియే జ్ఞాన
మని చెప్పబడుచున్నది.

14. విషయాన్ సంపరిత్యజ్య స్వస్వభావేనసంస్థితిః।
జ్ఞానజ్వాలాకృతిః ప్రోక్తా సహజాస్థితిరాత్మనః॥

ఆత్మకు విషయముల వదలి జ్ఞానజ్వాలాకారమైన స్వాభావికమగు
నిలకడ సహజస్థితి యనబడుచున్నది.

తృతీయ ప్రశ్నస్యోత్తరం.

15. నిర్వాసనేనమౌనేన స్థిరాయాం సహజస్థితౌ।
జ్ఞానీజ్ఞానినమాత్మానం నిస్సందేహస్సమర్థయేత్॥

మూడవప్రశ్న కుత్తరము.

వాసనారహితమగు [మునియొక్క భావమగు] మౌనముచేత సహ

గా జ్ఞాని తనను సందేహములేక జ్ఞానిగా నిశ్చ

చతుర్థ ప్రశ్నస్యోత్తరం.

సమత్వేన లింగేన జ్ఞాన మూహ్యతాం।

నాలుగవప్రశ్న కుత్తరము.

యందు పక్షపాతములేక మెలగుట యను గుర్తుచేత
దని యూహింపవలయును.

పంచమ ప్రశ్నస్యోత్తరం.

స్సమాధిస్తు కామం ఫలతి నిశ్చితం॥

అయిదవప్రశ్న కుత్తరము.

ాధియోగ మభ్యసించిన వానికి నిశ్చయముగా కోరిక

షష్ఠ ప్రశ్నస్యోత్తరం.

యోగమభ్యస్య స్థిత ప్రజ్ఞోభ వేద్యది।
ముష్య సాఫల్యం గచ్ఛన్నపినహార్షయేత్॥

ఆఱవప్రశ్న కుత్తరము.

యోగమభ్యసించి మధ్యయందు పూర్ణజ్ఞానియైన
క యతనికి ఫలించును, గాని దానిచే నతడు సంత
[illegible]

తాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
వాసినో వాసిష్ఠస్య గణపతే రుపని
ఉపాసనప్రాధాన్య నిరూపణం
ామ ప్రథమోధ్యాయః॥

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీత యందు రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన గ్రంథమున ఉపాసన ప్రాధాన్య నిరూపణమను మొదటి అధ్యాయము.

ద్వితీయోఽధ్యాయః

మార్గత్రయ కథనం.

1. ఈశపుత్ర శకే బాణ
భూమినందధరామితే।
చాతుర్మాస్యే జగౌసారం
సంగృహ్య భగవాన్ ఋషిః॥

రెండవ అధ్యాయము.

1915 క్రీస్తుశకము చాతుర్మాస్యములో సారమును సంగ్రహించి భగవంతుఁడగు ఋషి యీక్రింది శ్లోకముచే గీర్తించెను.

2. "హృదయ కుహరమధ్యే కేవలం బ్రహ్మమాత్రం
హ్యహమహమితిసాక్షా దాత్మరూపేణభాతి।
హృదివిశ మనసాస్వం చిన్వతా మజ్జతావా
పవనచలన రోధా దాత్మనిష్ఠోభవత్వం॥"

హృదయమను గుహయొక్క మధ్యమున కేవలము బ్రహ్మమే "నేను నేను" అని ప్రత్యక్షముగ యాత్మరూపముగ ప్రకాశింపుచున్నది. ఆత్మనుగురించి వెదకుచున్న లేక మునుగుచున్న మనస్సుచే హృదయమున ప్రవేశింపుము; లేక ప్రాణవృత్తి నిరోధమువలన నీవాత్మయందు నిలకడఁ గలవాఁడవగుము.

3. శ్లోకం భగవతో వక్త్రాన్మహర్షేరిమముద్గతం।
శ్రుత్యంతసారం యో వేద సంశయో నాస్య జాతుచిత్॥

భగవంతుఁడగు రమణఋషి ముఖమునుండి బయలువెడలిన వేదాంత సారభూతమగు నీ శ్లోకము నెవఁడు తెలిసికొనునో యతని కెప్పుడును సంశయము గలుగదు.

4. అత్రశ్లోకే భగవతా పూర్వార్ధే స్థానమీరితం।
శారీరకస్య దృశ్యేస్మిన్ శరీరే పాంచభౌతికే॥

దృశ్యమగునదియు పంచభూతములచే నేర్పడిన ఈ శరీరము నాశ్రయించిన యాత్మయొక్క స్థానమును భగవంతుఁడీ శ్లోకమున పూర్వార్ధమందు (హృదయకుహరమధ్యమని) వచించెను.

5. తత్రైవలక్షణం చోక్తం ద్వైతమీశాచవారితం।
ఉక్తంచాప్యపరోక్షత్వం నానాలింగ నిబర్హణం॥

ఆ పూర్వార్ధమునందే లక్షణమును వచించెను. జీవేశ్వర భేదమును బోఁగొట్టెను. అనేకచిహ్నములనుండి దొలగినదగు ప్రత్యక్షభావమును వచించెను.

6. ఉపదేశో ద్వితీయార్ధే శిష్యాభ్యాసకృతేకృతః।
త్రేధాభిన్నేన మార్గేణ తత్వాద్వైక్యం సమీయుషా॥

ద్వితీయార్ధమందు మూఁడు విధములుగ భేదమును జెందినదియు, తత్వమువలన ఏకత్వము నొందిన మార్గముచే శిష్యుల కభ్యాసమగుటకై యుపదేశ మొనర్చెను.

7. ఉపాయో మార్గణాభిఖ్యః ప్రథమస్సం ప్రకీర్తితః।
ద్వితీయో మజ్జనాభిఖ్యః ప్రాణరోధ స్తృతీయకః॥

ఆత్మను వెదుకుటయు, యాత్మయందే మునుఁగుటయు, ప్రాణమును స్థిరపరచుటయు ఆత్మను కన్గొనుట కీ మూఁడు యుపాయము లుపదేశింపఁబడెను.

[illegible]

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుప
నిబంధే మార్గత్రయ కథనం నామ

ద్వితీయోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణ గీత
యందు రమణశిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున మార్గత్రయ కథనమను
రెండవ అధ్యాయము.

తృతీయోధ్యాయః

ముఖ్యకర్తవ్య నిరూపణం.

1. దైవరాతస్య సంవాద మాచార్య రమణస్యచ।
నిబధ్నీమ స్తృతీయేస్మిన్ అధ్యాయే విదుషాంముదే॥

మూడవ అధ్యాయము.

దైవరాతునికిని యాచార్యుఁడగు రమణునికిని జరిగిన సంవాదమును ఈ మూడవ యధ్యాయమున విద్వాంసులు సంతసించుటకై చేర్చుచున్నారము.

దైవరాత ఉవాచ.

2. కింకర్తవ్యం మనుష్యస్య ప్రధానమిహసంసృతౌ।
ఏకంనిర్ధార్యభగవాన్ తన్మేవ్యాఖ్యాతు మర్హతి॥

దైవరాతుని వాక్యము.

మనుష్యునికీసంసారమున ముఖ్యముగ జేయఁదగిన కార్యమెద్దియో, ఓ భగవంతుఁడా! నాకు విస్తరించి చెప్పుము.

భగవానువాచ.

3. స్వస్యస్వరూపం విజ్ఞేయం ప్రధానం మహదిచ్ఛతా।
ప్రతిష్ఠాయత్ర సర్వేషాం ఫలానాముతకర్మణాం॥

భగవంతుని వాక్యము.

గొప్పతనము నిచ్ఛించువానిచే యెచ్చట సకలమునైన ఫలములును కర్మలును గాపురముండునో యాతనదగు యాత్మరూపము ప్రధానవిజ్ఞే యము.

దైవరాత ఉవాచ.

4. స్వస్యస్వరూపవిజ్ఞానే సాధనంకిం సమాసతః।
సిధ్యేత్కేనప్రయత్నేన ప్రత్యగ్దృష్టిర్మహీయసీ॥

దైవరాతుని వాక్యము.

సంగ్రహముగా తన్ను తాఁదెలిసికొను సాధనమెద్ది? ఏ ప్రయత్నముచే మిగుల గొప్పదగు ప్రత్యగ్దృష్టి (తన్ను దా చూచుట) లభించును.

భగవానువాచ.

5. విషయేభ్యఃపరావృత్య వృత్తీస్సర్వాఃప్రయత్నతః।
విమర్శే కేవలంతిష్ఠే దచలేనిరుపాధికే॥

భగవంతుని వాక్యము.

ప్రయత్నముచే సర్వములగు వ్యాపారములను విషయములగు భోగములనుండి మరలించి (అనగ తొలగించి) చలించనిదియు విషయములేనిదియునగు కేవల విమర్శయందే నిలకడ జెంది యుండవలయును.

6. స్వస్యస్వరూపవిజ్ఞానే సాధనం తత్సమాసతః।
సిధ్యేత్తే నైవయత్నేన ప్రత్యగ్దృష్టిర్మహీయసీ॥

తనయొక్క యాత్మరూపమునుఁ దెలిసికొనుటకు మున్ను బేర్కొనఁబడినదియె సంగ్రహముగ సాధనము. ఆ ప్రయత్నముచేతనే మిగుల

గొప్పదగు ప్రత్యగ్దృష్టి సిద్ధింపుచున్నది. [అనగా, తన (ఆత్మ) బింబ మును (ఆత్మయగు) తాను చూచుట కలుగుచున్నది.]

దైవరాత ఉవాచ.

7. యావత్సిద్ధిర్భవేన్నౄణాం యోగస్య మునికుంజర।
తావంతంనియమాః కాలం కిం యత్నముపకుర్వతే॥

దైవరాతుని వాక్యము.

ఓ మునిశ్రేష్ఠుడా! యెంతకాలములోగ మనుష్యులకు యోగసిద్ధి కలుగునో యంతకాలమువఱకు యాయోగ ప్రయత్నమునకు నియమము లుపకార మొనర్చుచున్నవా?

భగవానువాచ.

8. ప్రయత్నముపకుర్వంతి నియమాయుంజతాంసతాం।
సిద్ధానాంకృతకృత్యానాం గలంతినియమాస్స్వయం॥

భగవంతుని వాక్యము.

యోగమభ్యసింపుచున్న సత్పురుషులయొక్క యోగప్రయత్నము నకు నియమములు తోడ్పడుచున్నవి; పట్టుగలను సాధించిన సిద్ధులనుండి నియమములు తమంతటనె తొలఁగుచున్నవి.

దైవరాత ఉవాచ.

9. కేవలేనవిమర్శేన స్థిరేణ నిరుపాధినా।
యథాసిద్ధిస్తథామంత్రైః జప్తైస్సిద్ధిర్భవేన్నవా॥

దైవరాతుని వాక్యము.

ఉపాధిరహితమగు స్థిరమైన కేవల విమర్శచే సిద్ధి గలిగినటుల మంత్రజపములచే సిద్ధి కలుగునా? లేదా?

భగవానువాచ.

10. అచంచలేనమనసా మంత్రైర్జప్తైర్నిరంతరం।
సిద్ధిస్స్యాత్ శ్రద్ధధానానాం జప్తేన ప్రణవేనవా॥

భగవంతుని వాక్యము.

అచంచలమగు మనస్సుచే నెడతెగక జపించిన మంత్రముచేనైనను ప్రణవ జపముచేనైనను, శ్రద్ధగలవానికి సిద్ధి యొదవును.

11. వృత్తిర్జపేనమంత్రాణాం శుద్ధస్యప్రణవస్యవా।
విషయేభ్యఃపరావృత్తా స్వస్వరూపాత్మికాభవేత్॥

మంత్రముయొక్కగాని శుద్ధప్రణవముయొక్కగాని జపముచే విషయములనుంచి తొలగిన వ్యాపారము తనయొక్క యాత్మరూపముతో నైక్యముఁ జెందినదగును.

12. ఈశపుత్రశకే శైలభూమినందధరామితే।
సప్తమే సప్తమేసోయం సంవాదోఽభవదద్భుతః॥

1917 క్రీస్తుశకము జూలై నెల యేడవ తేదీని యీ అద్భుత సంవాదము జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుప
నిబంధే ముఖ్యకర్తవ్యనిరూపణంనామ
తృతీయోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ముఖ్యకర్తవ్య నిరూపణమను
మూడవ అధ్యాయము.

చతుర్థోధ్యాయః.

జ్ఞా న స్వ రూ ప క థ న ం.

ప్రథమః ప్రశ్నః.

1. అహంబ్రహ్మాస్మీతి వృత్తిః కింజ్ఞానం మునికుంజర ।
ఉతబ్రహ్మాహమితిధీః ధీరహం సర్వమిత్యుత ॥

నాలుగవ అధ్యాయము.

మొదటి ప్రశ్న.

మునిశ్రేష్ఠుఁడా! "నేను బ్రహ్మమగుచున్నాను" అను వృత్తి జ్ఞానమా? లేక "బ్రహ్మము నేను" యను బుద్ధి జ్ఞానమా? "నేను సర్వము" అను బుద్ధియా?

2. అథవాసకలంచైతత్ బ్రహ్మేతిజ్ఞానముచ్యతే ।
అస్మాత్ వృత్తి చతుష్కాద్వా కిన్నుజ్ఞానం విలక్షణం ॥

మఱియు "ఈ సర్వప్రపంచమును బ్రహ్మ" మనునది జ్ఞానమా? ఈ నాలుగు వృత్తులకంటె విలక్షణమగునదియే జ్ఞానమా?

అస్యోత్తరం.

3. ఇమంమమగురుఃప్రశ్న మంతేవాసినఆదరాత్ ।
ఆకర్ణ్యరమణోవాక్య మువాచభగవాన్మునిః ॥

ఉత్తరము.

శిష్యుఁడగు నాయొక్క ఈ ప్రశ్న నాదరముచే విని భగవంతుఁడును గురువునగు రమణఋషి ప్రత్యుత్తరమును వచించెను.

4. వృత్తయోభావనా ఏవ సర్వాఏతానసంశయః ।
స్వరూపావస్థితింశుద్ధాం జ్ఞానమాహుర్మనీషిణః ॥

ఈ సకలములగు వృత్తులు తలంపులేను. సంశయములేదు. విద్వాంసులు పరిశుద్ధమగు నాత్మరూపమునందలి నిలకడను జ్ఞానమని చెప్పచున్నారు.

ద్వితీయః ప్రశ్నః.

5. గురోర్వచ స్తదాకర్ణ్య సంశయచ్ఛేదకారకం ।
అపృచ్ఛంపునరేవాహ మన్యంసంశయముద్గతం ॥

రెండవ ప్రశ్న.

సంశయమును బోగొట్టు గురువుయొక్క యీమాటను విని తిరుగ వేఱగు సంశయమును గుఱించి యడిగితిని.

6. వృత్తివ్యాప్యంభవేద్బ్రహ్మ నవానాథతపస్వినాం ।
ఇమంమేహృదిసంజాతం సంశయంఛేత్తుమర్హసి ॥

తపస్సులయొక్క పతియగు ఓ ఋషీ! వృత్తిచే బ్రహ్మ వ్యాపింపబడునా కాదా? నాయొక్క హృదయమునఁ గలిగిన ఈ సంశయమునుఁ బోగొట్ట నర్హుఁడగుచున్నావు.

అస్యోత్తరం.

7. తమిమంప్రశ్నమాకర్ణ్య మిత్రమంఘ్రిజుషాంఋషిః ।
అభిషిచ్యకటాక్షేణ మామిదంవాక్యమబ్రవీత్ ॥

ఉత్తరము.

ఈ ప్రశ్న విని తనయొక్క పాదసేవకులకు మిత్రమగు నన్ను క్రేగంట జూచి, ఋషి పలికెను.

8. స్వాత్మభూతంయదిబ్రహ్మ జ్ఞాతుంవృత్తిఃప్రవర్తతే ।
స్వాత్మాకారాతదాభూత్వా నపృథక్ ప్రతితిష్ఠతి ॥

వృత్తి తనయొక్క యాత్మయైన బ్రహ్మను తెలిసికొనుటకు

మెలగుచున్నట్టాయెనా యప్పుడు ఆ యాత్మతో నైక్యమునుఁ జెందినదై యాత్మకంటె వేఱుగ నుండదు.

9. అయంప్రాగుక్తసంవాద్దే సప్తమేత్వేకవింశకే ।
అభవన్నామిత్రగ్రంథః సంవాదో రోమహర్షణః ॥

ఈ చిన్నదగు మా గంభీర సంవాదము 1917 జూలై యిరువది యొకటియవ తేదీని జఱిగెను.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానస్వరూపకథనంనామ చతుర్థోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానస్వరూపకథనమను నాలుగవ అధ్యాయము.

పంచమోధ్యాయః.

హృదయవిద్యా.

1. ప్రాగుక్తేబ్దేష్టమేమాసి నవమేదివసేనిశి ।
ఉపన్యసితవాన్సమ్య గుద్దిశ్యహృదయంమునిః ॥

అయిదవ అధ్యాయము.

మున్ను జెప్పఁబడిన వత్సరమున ఎనిమిదవ నెలయందు తొమ్మిదవ దినమున రాత్రి ఋషి హృదయమును గుఱించి యుపన్యసించెను.

2. నిర్గచ్ఛంతియతస్సర్వా వృత్తయో దేహధారిణాం ।
హృదయంతత్సమాఖ్యాతం భావనాకృతివర్ణనం ॥

దేహధారులకు సకలములగు వ్యాపారము లెచ్చటనుంచి బయలు వెడలుచున్నవో అదియె హృదయమనబడును. ఆకారవర్ణనము కేవల భావన.

3. అహంవృత్తిస్సమస్తానాం వృత్తీనాంమూలముచ్యతే ।
నిర్గచ్ఛతియతోహంధీః హృదయం తత్సమాసతః ॥

సకలవృత్తులకు "నేను" అను వృత్తి మూలమని చెప్పబడుచున్నది. "నేను" అను బుద్ధి ఎచ్చటనుండి బయలు వెడలుచున్నదో యదియె హృదయము.

4. హృదయస్యయదిస్థానం భవేచ్చక్రమనాహతం ।
మూలాధారంసమారభ్య యోగస్యోపక్రమఃకుతః ॥

హృదయమున కనాహతచక్రమే స్థానమైనయెడల మూలాధారము నుండి యోగారంభ మెట్లు సిద్ధించును ?

5. అన్యదేవ తతోరక్త పిండాద్ధృదయముచ్యతే ।
అయంహృదితివృత్త్యాత చాత్మనోరూపమీరితం ॥

ఆ రక్తపిండముకంటె హృదయము వేఱగునదియే. హృత్ + అయం=హృదయం అను పదవిభాగముచే ఆత్మరూపము హృదయమని చెప్పబడుచున్నది.

6. తస్యదక్షిణతోధామ హృత్పీఠేనైవవామతః ।
తస్మాత్ప్రవహతిజ్యోతిః సహస్రారంసుషుమ్నయా ॥

హృత్ఫలకమునందు హృదయము కుడివైపుననున్నది. ఎడమవైపున కాదు. ఆ హృదయస్థానమునుండి సుషుమ్నా నాడియొక్క మార్గముగ జ్యోతిస్సు (వెలుతురు) సహస్రారమునకు ప్రవహింపుచున్నది.

7. సర్వందేహంసహస్రారా త్తదా లోకానుభూతయః ।
తాఃప్రపశ్యన్విభేదేన సంసారీమనుజోభవేత్ ॥

ఆ జ్యోతిస్సు సహస్రారమునుంచి దేహమునందంతయు (నాడుల ద్వారా) ప్రసరింపుచున్నది. [అనగా యాజ్యోతి దశేంద్రియములద్వారా వెలి ప్రవాహము గలదగుచున్నది]. అప్పుడు లోకానుభవములు కలుగుచున్నవి. మనుష్యుఁడా లోకానుభవములను యాత్మప్రకాశముకంటె వేఱని తలచెనా సంసారమునం జిక్కికొనును.

8. ఆత్మసస్థస్యసహస్రారం శుద్ధంజ్యోతిర్మయంభవేత్ ।
తత్రజీవేన్నసంకల్పో యదిసాన్నిధ్యతఃపతేత్ ॥

ఆత్మయందు నిలకడఁ జెందినవానియొక్క సహస్రారము శుద్ధమై జ్యోతిస్వరూపమగును. సాన్నిధ్యబలమువల్ల దానియందుపడిన సంకల్పము జీవించదు.

9. విజ్ఞాయమాన విషయం సన్నికర్షేణయద్యపి ।
నభవేద్యోగభంగాయ భేదస్యాగ్రహణేమనః ॥

మనస్సు సాన్నిధ్యముచే లోక విషయంబులఁ దెలిసికొనుచున్నను భేదమును గ్రహింపనప్పుడు యోగమునకు భంగము కలుగదు.

10. గృహ్ణతోఽపిస్థిరైకాధీ స్సహజాస్థితిరుచ్యతే ।
నిర్వికల్పస్సమాధిస్తు విషయాసన్నిధౌభవేత్ ॥

విషయములను గ్రహించునపుడుకూడ స్థిరంబైన ఏకాకారబుద్ధి సహజస్థితి యని చెప్పబడుచున్నది. విషయములను గ్రహింపనపుడు నిర్వికల్ప సమాధి గలుగును.

11. అండంవపుషినిశ్శేషం నిశ్శేషంహృదయేవపుః ।
తస్మాదండస్యసర్వస్య హృదయంరూపసంగ్రహః ॥

శరీరమున మిగతలేనిదిగ యండముండును. హృదయమున శరీరము మిగతలేక యుండును. అందువలన సర్వమగు యండముయొక్క రూప సంగ్రహము హృదయము.

12. భువనంమనసోనాన్య దన్యన్నహృదయాన్మనః ।
అశేషాహృదయేతస్మా త్కథాపరిసమాప్యతే ॥

భువనం మనస్సుకంటె వేఱైనది గాదు. మనస్సు హృదయమున కంటె వేఱగునదిగాదు. అందువలన హృదయమున సర్వప్రపంచకథయు ముగింపఁబడుచున్నది.

13. కీర్త్యతేహృదయంపిండే యథాండేభానుమండలం ।
మనస్సహస్రారగతం బింబంచాంద్రమసంయథా ॥

బ్రహ్మాండమున సూర్యమండలమువలె, పిండాండమున హృదయ మున్నది. అండమున చంద్రబింబమువలె పిండమున సహస్రారగతంబగు మనంబున్నది.

14. యథాదదాతితపనః తేజఃకైరవబంధవే ।
ఇదంవితరతిజ్యోతిః హృదయంమనసేతథా ॥

తేజస్సును చంద్రునికి సూర్యుఁడిచ్చినటుల, హృదయము మనస్సునకు వెలుతురు నిచ్చుచున్నది.

15. హృద్యసన్నిహితోమర్త్యః మనఃకేవలమీక్షతే ।
అసన్నికర్షేసూర్యస్య రాత్రౌచంద్రే యథామహః ॥

సూర్యునియొక్క పరోక్షమున రాత్రికాలమున చంద్రునియందలి తేజస్సునువలె, హృదయముయొక్క పరోక్షమున మనుజుఁడు మనస్సును మాత్రము చూచుచున్నాడు.

16. అపశ్యన్ తేజసోమూలం స్వరూపంసత్యమాత్మనః ।
మనసాచపృథక్పశ్యన్ భావాన్నశ్యతిపామరః ॥

తేజస్సునకు మూలమును సత్యమునగు యాత్మయొక్క స్వరూపమును కన్గొననివాఁడై భావములను వేఱుగా మనస్సుచే చూచుచూ పామరుఁడు నశించుచున్నాడు.

17. హృదిసన్నిహితో జ్ఞానీ లీనం హృదయతేజసి।
ఈక్షతే మానసం తేజః దివా భానావివైందవం॥

జ్ఞానియగువాఁడు హృదయసన్నిధానమున మెలగుచున్నవాఁడై హృదయ తేజస్సునందిమిడియున్న మానసంబగు తేజంబును పగలు సూర్యునియందిమిడియున్న చంద్రుని తేజమునువలె కన్గొనుచున్నాడు.

18. ప్రజ్ఞానస్యప్రవేత్తారః వాచ్యమర్థం మనోవిదుః।
అర్థంతులక్ష్యంహృదయం హృదయాన్నాపరఃపరః॥

విద్వాంసులు మనస్సును జ్ఞానమునకు వాచ్యార్థమని వచింపుచున్నారు. హృదయమును లక్ష్యార్థమని చెప్పుచున్నారు. హృదయముకంటె ఈశ్వరుఁడు వేఱుకాడు.

19. దృగ్దృశ్యభేదధీరేషా మనసిప్రతితిష్ఠతి।
హృదయేవర్తమానానాం దృగ్దృశ్యైకతాంవ్రజేత్॥

చూచునది చూడదగినదను భేదబుద్ధి మనస్సునందున్నది. హృదయమున (ఆత్మయందు) మెలగుచున్నవారికి దృగ్దృశ్యములందు ఐక్యముఁగలుగును.

20. మూర్ఛానిద్రాతిసంతోష శోకావేశభయాదిభిః।
నిమిత్తైరాహతావృత్తిః స్వస్థానంహృదయంవ్రజేత్॥

మూర్ఛ నిద్ర గొప్పసంతోషము దుఃఖము ఆవేశము భయము మున్నగు నిమిత్తములచే గొట్టబడినదగు వృత్తి తన తావగు హృదయమునఁ జేరును.

21. తదానజ్ఞాయతేప్రాప్తిః హృదయస్యశరీరిణా।
విజ్ఞాయతేసమాధౌతు నామభేదోనిమిత్తతః॥

ఆ సమయమున శరీరులకు హృదయముయొక్క సంబంధముఁ దెలి

యదు; సమాధియందైననో ఈ సంబంధము దెలియుచున్నది. నామభేదము నిమిత్తభేదముచే గలిగినది.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతే వాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
హృదయవిద్యానామ పంచమోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున హృదయవిద్యయను అయిదవ అధ్యాయము.

షష్ఠోఽధ్యాయః.

మ నో ని గ్ర హో పా య ః .

---

1. నిరూప్యహృదయస్యైవం తత్వంతత్వవిదాంవరః ।
మనసోనిగ్రహోపాయ మవదద్రమణోమునిః ॥

ఆఱవ అధ్యాయము.

హృదయముయొక్క తత్వము నిట్లు నిరూపించి తత్వవేత్తలలో శ్రేష్ఠుడగు రమణఋషి మనస్సును నిగ్రహించు యుపాయమును వచించెను.

2. నిత్యవృత్తి మతాంన్నృణాం విషయాసక్తచేతసాం ।
వాసనానాం బలీయస్త్వా న్మనోదుర్నిగ్రహంభవేత్ ॥

విషయములందాసక్తమగు చిత్తముగలవారును ఎడతెగని వ్యాపారముఁ గలవారునౌ మనుజులయొక్క మనస్సు దుర్వాసనలచే బలిష్ఠమగుట వలన లోబఱచుకొనుట కలవిగానిదిగ యుండును.

3. చపలంతన్నిగృహ్ణీయా త్ప్రాణరోధేనమానవః ।
పాశబద్ధోయథాజంతు స్తథాచేతోనచేష్టతే ॥

చలంబగు ప్రాణవాయువు నడ్డగించి చంచలంబగు ఆ మానసంబును లోబఱచుకొనవలయును. అప్పుడు త్రాటిచేగట్టిన పశువువలె మనస్సు చలింపదు.

4. ప్రాణరోధేనవృత్తీనాం నిరోధస్సాధితోభవేత్ ।
వృత్తిరోధేనవృత్తీనాం జన్మస్థానే స్థితోభవేత్ ॥

చలంబగు ప్రాణమును యడ్డగించుటచే వృత్తుల నడ్డగింపవచ్చును. వృత్తుల నడ్డగించుటచే యా వృత్తులు బుట్టిన తావగు హృదయమున నిలకడ జెందినవాడగును.

5. ప్రాణరోధశ్చమనసా ప్రాణస్యప్రత్యవేక్షణం ।
కుంభకంసిద్ధ్యతిహ్యేవం సతతప్రత్యవేక్షణాత్ ॥

మనస్సుచే ప్రాణరూపమగు వాయువు నెదురుచూచుటయే ప్రాణరోధము. ఇటుల యెడతెగక ప్రాణవాయువును నెదురుచూచుటచే కుంభకముఁ గలుగుచున్నది.

6. యేషాంనై తేనవిధినా శక్తిఃకుంభకసాధనే ।
హఠయోగవిధానేన తేషాంకుంభకమిష్యతే॥

ఎవ్వరికివ్విధముగ కుంభకము సాధించుటకు శక్తిచాలదో వారికి హఠయోగము ననుసరించినయెడల కుంభకమేర్పడును.

7. ఏకదారేచకంకుర్యాత్ కుర్యాత్పూరకమేకదా।
కుంభకంతుచతుర్వారం నాడీశుద్ధిర్భవేత్తతః॥

గాలిని ఒకతూరిపూరించి (నిండించి) యొకతూరి రేచించి (విడిచి) నాలుగుతూరులు కుంభించ (చేర్చ) వలయును. ఇందుచే నాడీశుద్ధిగలుగును.

8. ప్రాణోనాడీషుశుద్ధాసు నిరుద్ధఃక్రమశోభవేత్।
ప్రాణస్యసర్వధారోధ శ్శుద్ధంకుంభకముచ్యతే॥

నాడులు శుద్ధములాయెనా క్రమముగ ప్రాణవాయువు నడ్డగింప వచ్చును. అన్నివిధముల ప్రాణవాయువు నడ్డగించుట శుద్ధమగు కుంభక మని చెప్పుచున్నారు.

9. త్యాగం దేహాత్మభావస్య రేచకంజ్ఞానినఃపరే।
పూరకంమార్గణంస్వస్య కుంభకంసహజస్థితిం॥

కొందరు జ్ఞానులు దేహమే యాత్మయను భావమును వదలుటను రేచకమనియు, తన్ను దావెదకికొనుటను పూరకమనియు, తనయొక్క సహజమగు నిలకడను కుంభకమనియు వచింపుచున్నారు.

10. జపేనవాథమంత్రాణాం మనసోనిగ్రహోభవేత్।
మానసేనతదామంత్రః ప్రాణేనైకతాంవ్రజేత్॥

ప్రణవజపము నామజపము మంత్రజపములచే మనస్సుయొక్క నిలకడ గలుగును. అప్పుడు మనస్సుతో మంత్రప్రాణములైక్యముఁ జెందును.

11. మంత్రాక్షరాణాంప్రాణేన సాయుజ్యంధ్యానముచ్యతే।
సహజస్థితయేధ్యానం దృఢభూమిప్రకల్పతే॥

ప్రాణముతో మంత్రాక్షరములు ఐక్యముఁ జెందుటయే ధ్యానము. దృఢధ్యానమే సహజస్థితిని గలుగజేయును.

12. సహవాసేనమహతాం సతామారూఢచేతసాం।
క్రియమాణేనవానిత్యం స్థానేలీనంమనోభవేత్॥

ఆత్మచే నారోహింపఁబడిన చిత్తముఁ గలవారును సత్పురుషులునైన మహాత్ములతో సహవాసమొనర్చుచున్నయెడల మనస్సు ఆత్మయొక్క నిలకడ యందైక్యముఁ జెందిన వాఁడగును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
మనోనిగ్రహోపాయోనామ షష్ఠోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున మనోనిగ్రహోపాయమను ఆఱవ అధ్యాయము.

సప్తమోధ్యాయః.

ఆత్మవిచారాధికారి తదంగనిరూపణం.

1. భారద్వాజస్యవై కార్ష్ణే రాచార్యరమణస్యచ।
అధ్యాయేకథ్యతేశ్రేష్ఠ స్సంవాదఇహసప్తమే॥

ఏడవ అధ్యాయము.

భరద్వాజగోత్రోద్భవుఁడగు కార్ష్ణియొక్కయు యాచార్యుఁడగు రమణుని యొక్కయు సంవాదమీసప్తమాధ్యాయమునఁ జెప్పుచున్నాము.

కార్ష్ణిరువాచ.

2. రూపమాత్మవిచారస్య కిన్నుకింవాప్రయోజనం।
లభ్యాదాత్మవిచారేణ ఫలంభూయోన్యతోస్తివా॥

కార్ష్ణివాక్యము.

ఆత్మవిచారముయొక్క రూపమేలాటిది? దీని ప్రయోజనమేమి? ఆత్మవిచారముచేఁ గలుగు ఫలముకంటె నధిక ఫలము మఱియొకదానిచేఁ గలుగుచున్నదా?

భగవానువాచ.

3. సర్వాసామపివృత్తీనాం సమష్టిర్యాసమీరితా।
అహంవృత్తేరముష్యాస్తు జన్మస్థానంవిమృశ్యతాం॥

భగవంతుని వాక్యము

దేనిని సకలములగు వృత్తులయొక్క చేరిక యని చెప్పుచున్నారో అట్టి ఈ "నేను" అను వృత్తియొక్క పుట్టినతావును విమర్శింపవలయును.

4. ఏషఆత్మవిచారస్స్యాత్ నశాస్త్రపరిశీలనం।
అహంకారోవిలీనస్స్యాత్ మూలస్థానగవేషణే॥

ఇటుల విచారించుటయే ఆత్మవిచారము. శాస్త్రపరిశీలనమాత్రమాత్మవిచారముకాదు. వృత్తియొక్క జన్మస్థానము వెదకి కన్గొనిన యహంకారమడగును.

5. ఆత్మాభాసస్త్వహంకార స్సయదాసంప్రలీయతే।
ఆత్మాసత్యోభితఃపూర్ణః కేవలఃపరిశిష్యతే॥

ఆత్మాభాసమగు యహంకారము యెప్పుడు యాత్మయందడగునో యప్పుడు సత్యస్వరూపమగు యాత్మయొక్కటియె అంతట నిండినదై మిగులును.

6. సర్వక్లేశనివృత్తిస్స్యాత్ ఫలమాత్మవిచారతః।
ఫలానామవధిస్సోయ మస్తినేతోధికంఫలం॥

ఆత్మ విచారముచేనగు ప్రయోజనము సర్వకష్టములు తనకంటకుండుటయే. ఇంతకంటె నతిశయించిన ఫలములేదు.

7. అద్భుతాస్సిద్ధయస్సాధ్యాః ఉపాయాంతరతశ్చయాః।
తాఃప్రాప్తోపిభవత్యంతే విచారేణైవనిర్వృతః॥

ఇతరోపాయములచే సాధింపతగిన సిద్ధులన్నియుం బొందియు యాత్మవిచారము చేతనే కడపట ముక్తినిచెందుచున్నాడు.

కార్ష్ణిరువాచ.

8. ఏతస్యాత్మవిచారస్య ప్రాహుఃకమధికారిణం।
అధికారస్యసంపత్తిః కింజ్ఞాతుంశక్యతేస్వయం॥

కార్ష్ణి యొక్క వాక్యము.

ఈ యాత్మవిచారమున కెవనిని యధికారియని చెప్పుచున్నారు? తానుగ అధికారసంపదను దెలిసికొనుట సాధ్యమగునా?

భగవానువాచ.

9. ఉపాసనాదిభిశ్శుద్ధం ప్రాగ్జన్మసుకృతేనవా।
దృష్టదోషంమనోయస్య శరీరేవిషయేషుచ॥

భగవంతుని వాక్యము.

ఉపాసన మున్నగువానిచేనైన లేక పూర్వజన్మ సుకృతముచేనైనను బరిశుద్ధమగు యెవనియొక్క మనస్సు శరీరమందలి ఇంద్రియ విషయములందలి దోషములఁ గన్గొనుచున్నదో,

10. మనసాచరతోయస్య విషయేష్వరుచిర్భృశం।
దేహేచానిత్యతాబుద్ధిస్తంప్రాహురధికారిణం॥

మనస్సుచే చరింపుచున్న యెవనికి మిగుల విషయములయందభిలాష లేమియు, దేహమునందశాశ్వతబుద్ధియుఁ గలుగుచున్నదో వానినధికారిగఁ జెప్పుచున్నారు.

11. దేహేనశ్వరతాబుద్ధేర్వైరాగ్యాద్విషయేషుచ।
ఏతాభ్యామేవలింగాభ్యాం జ్ఞేయాస్వస్యాధికారితా॥

దేహమస్థిరమను బుద్ధిచే, విషయములయందలి వైరాగ్యముచే, ఈ రెండుగుర్తులచేతను యాత్మవిచారమునకు "అర్హుడనైతి"నని తెలిసికొనవలయును.

కార్ష్ణిరువాచ.

12. స్నానంసంధ్యాజపోహోమః స్వాధ్యాయో దేవపూజనం।
సంకీర్తనంతీర్థయాత్రా యజ్ఞోదానంవ్రతానిచ॥

కార్ష్ణి యొక్క వాక్యము.

స్నానము, సంధ్య, జపము, హోమము, వేదాధ్యయనము, దేవతలను బూజించుటయు, నామకీర్తనము, యజ్ఞము, తీర్థయాత్రయు, దానము, వ్రతములు,

13. విచారేసాధికారస్య వైరాగ్యాచ్చవివేకతః।
కింవాప్రయోజనాయస్యు రుతకాలవిఘాతయే॥

పైజెప్పినవి వైరాగ్యముచే వివేకముచేతను యాత్మవిచారమున యధికారియగు వానికి ప్రయోజనములగునా లేక గాలమును గడుపునవియగునా?

భగవానువాచ.

14. ఆరంభిణాంక్షీయమాణ రాగాణామధికారిణాం।
కర్మాణ్యేతానిసర్వాణి భూయస్యైచిత్తశుద్ధయే॥

భగవంతుని వాక్యము.

ఆత్మవిచారమున కారంభించిన వారలై వైరాగ్యముగలవారికి కర్మలన్నియు అధికమైన చిత్తశుద్ధి గలుగఁజేయును.

15. యత్కర్మసుకృతంప్రోక్తం మనోవాక్కాయసంభవం।
తత్తుకర్మాంతరంహంతి మనోవాక్కాయసంభవం॥

మనోవాక్కాయములచే గలిగిన సుకృతము మనస్సు వాక్కు శరీరములచే నొనర్పబడు దుష్కృతమును యడ్డగింపుచున్నది.

16. అత్యంతశుద్ధమనసాం పక్వానామధికారిణాం।
ఇదంలోకోపకారాయ కర్మజాలంభవిష్యతి॥

మిగుల పరిశుద్ధ మానసము గలవారై పరిపాకముఁ జెందినవారై యాత్మవిచారమున కధికారులగు వారొనర్చిన ఈ కర్మలయొక్క సమూహము లోకోపకారమున కుపయోగపడును.

17. పరేషాముపదేశాయ క్షేమాయచమనీషిణః।
పక్వాశ్చకర్మకుర్వంతి భయాన్నాదేశశాస్త్రతః॥

వేత్తలు యితరుల కుపదేశించుటకొఱకును, వారి మేలునకును పరిపాకము జెందినవారై కర్మలొనర్చుచున్నారు, గాని విధి శాస్త్రభయము చే యాచరించువారు గారు.

18. విచారప్రతికూలాని నపుణ్యానినరర్షభ।
క్రియమాణాన్యసంగేన భేదబుద్ధ్యుపమర్దినా॥

భేదబుద్ధిలేని సంగరహితునిచే జేయబడు కర్మలు ఆత్మవిచార ప్రతికూలములు కావు.

19. నచాకృతానిపాపాయ పక్వస్యాత్మవిమర్శినః।
స్వవిమర్శోమహత్పుణ్యం పావనానాంహిపావనం॥

కర్మల నాచరించకపోయినను పరిపాకము జెందినవారికి పాపము గలుగదు. ఆత్మవిమర్శయె గొప్పపుణ్యము. అదియె పావన కార్యములలో నెల్ల మిగుల పావనమైనది.

20. దృశ్యతేద్వివిధానిష్ఠా పక్వానామధికారిణాం॥
త్యాగఏకాంతయోగాయ పరార్థంచక్రియాదరః॥

పరిపాకముఁజెందిన యధికారులయొక్క నిలకడ రెండు విధములుగ యగుపడుచున్నది. కర్మను విడుచుట ఏకాంత యోగమునకును, కర్మయందలి యాదరము ఇతరుల నిమిత్తమునకును యని తెలిసికొనవలయును.

కార్ష్ణిరువాచ.

21. నిర్వాణాయాస్తిచేదన్యో మార్గఆత్మవిచారతః।
ఏకోవావివిధస్తం మే భగవాన్వక్తుమర్హతి॥

కార్ష్ణియొక్క వాక్యము.

ఆత్మవిచారముకాక మోక్షమునుఁ బొందుటకు మఱి యేదయిన మార్గమున్నదా? అది యొకటియా? అనేకవిధములా? చెప్పవలయును.

భగవానువాచ.

22. ఏకః ప్రాప్తుం ప్రయతతే పరః ప్రాప్తార మృచ్ఛతి।
చిరాయప్రథమోగచ్ఛన్ప్రాప్నోత్యాత్మానమంతతః॥

భగవంతుని వాక్యము.

ఒకఁడాత్మనుబొందుటకు ప్రయత్నించుచున్నాఁడు. మఱియొకఁడు పొందువాఁడెవఁడని కనిపెట్టుచున్నాఁడు. మొదటివాఁడు చాలాకాలము పోయిపోయి కడపట యాత్మనే పొందుచున్నాఁడు.

23. ఏకస్యధ్యానతశ్చిత్త మేకాకృతిభవిష్యతి।
ఏకాకృతిత్వంచిత్తస్య స్వరూపేస్థితయేభవేత్॥

ఒక వస్తువుయొక్క ధ్యానమువలన చిత్తమేకాకారము గలదగును. చిత్తమేకాకారము గలదైనయెడల యాత్మరూపమున నిలకడఁ బొందును.

24. అనిచ్ఛయాప్యతోధ్యాయ న్విందత్యాత్మనిసంస్థితిం।
విచారకస్తువిజ్ఞాయ భవేదాత్మనిసంస్థితః॥

ఇందువలన యాత్మరూపమును గన్గొనవలెనని కోరక ధ్యానించుచున్నవాఁడును యాత్మయందలి నిలకడఁ బొందుచున్నాఁడు. ఆత్మను గుఱించి విమర్శించువాఁడు యాత్మరూపముఁ దెలిసికొని యాత్మయందు లీనమగుచున్నాఁడు.

25. ధ్యాయతో దేవతాంమంత్ర మన్యద్వాలక్ష్యముత్తమం।
ధ్యేయమాత్మమహాజ్యోతి ష్యంతతో లీనతాంవ్రజేత్॥

దేవతను, మంత్రమును, ధ్యానింపదగిన యుత్తమమగు మఱియొక లక్ష్యమునుగాని ధ్యానింపుచున్నవాని ధ్యేయవస్తువు కడపట యాత్మ యను గొప్ప వెలుగునందు లీనమగుచున్నది.

26. గతిరేవంద్వయో రేకా ధ్యాతుశ్చాత్మవిమర్శినః॥
ధ్యాయన్నేకః ప్రశాంతస్స్యాత్ అన్యోవిజ్ఞాయశామ్యతి॥

ఒకడు ధ్యానింపుచున్నవాడై శాంతుడగును, మఱియొకడు దెలిసికొని నెమ్మదిఁ జెందుచున్నాడు. ఇవ్విధముగ యాత్మను విమర్శించువానికిని, ధ్యానము సేయువానికిని గతియొక్కటియే.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే ఆత్మవిచారాధికారి
తదంగనిరూపణంనామ
సప్తమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణ శిష్యుండును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఆత్మవిచారాధికారి తదంగనిరూపణమను
ఏడవ అధ్యాయము.

అష్టమోధ్యాయః.

ఆశ్రమవిచారః.

1. కార్ష్ణేరేవాపరం ప్రశ్నం నిశమ్యభగవాన్మునిః।
చాతురాశ్రమ్యసంబద్ధ మధికారంన్యరూపయత్॥

ఎనిమిదవ అధ్యాయము.

కార్ష్ణి యొక్కయే మఱియొక ప్రశ్న నాలకించి నాలుగు ఆశ్రమములకు సంబంధించు నధికారమును రమణభగవంతుడు నిరూపించెను.

2. బ్రహ్మచారీగృహీవాపి వానప్రస్థోథవాయతిః।
నారీవావృషలోవాపి పక్వోబ్రహ్మవిచారయేత్॥

బ్రహ్మచారియు గృహస్థుడును వానప్రస్థుడును లేక యతియును స్త్రీయైనను శూద్రుడైనను పరిపాకముఁ జెందిన యెవరైనను బ్రహ్మస్వరూపమును విచారింపవచ్చును.

3. సోపానవత్పరంప్రాప్తుం భవిష్యత్యాశ్రమక్రమః।
అత్యంతపక్వచిత్తస్య క్రమాపేక్షానవిద్యతే॥

ఆశ్రమములయొక్క వరుస సోపానములవలె పరస్వరూపమును (అనగా ఆత్మస్వరూపమును) బొందుటకు ఆధారమగుచున్నది. మిగుల పరిపక్వమగు చిత్తముగలవారికి ఆశ్రమక్రమము ననుసరించుట యనవసరము.

4. గతయేలోకకార్యాణా మాదిశంత్యాశ్రమక్రమం।
ఆశ్రమత్రయధర్మాణాం నజ్ఞానప్రతికూలతా॥

లోకమునఁ జేయదగిన పనులకాశ్రమములవరుస యాధారమగుచున్నది. బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థములను మూడు యాశ్రమముల ధర్మములు యాత్మజ్ఞానమున కనుకూలించునవియేగాని ప్రతికూలములుకావు.

5. సన్న్యాసో నిర్మలం జ్ఞానం న కాషాయో న ముండనం।
ప్రతిబంధక బాహుళ్య వారణాయాశ్రమో మతః॥

పరిశుద్ధ జ్ఞానమే సన్న్యాసముగాని కాషాయవస్త్రములు ధరించుటయు ముండనమును సన్న్యాసము కాదు. కొన్ని ప్రతిబంధకములను నివారించుకొను నిమిత్తము ఆశ్రమస్వీకార మేర్పడినది.

6. బ్రహ్మచర్యాశ్రమే యస్య శక్తిరుజ్జృంభతే వ్రతైః।
విద్యయా జ్ఞానవృద్ధ్యా చ స పశ్చాత్ప్రజ్వలిష్యతి॥

బ్రహ్మచర్యాశ్రమమున యెవనికి వ్రతములచే విద్యచే జ్ఞానాభివృద్ధిచే శక్తి యతిశయింపుచున్నదో వాఁడు వెనుకటి యాశ్రమములలో ప్రకాశింపగలడు.

7. బ్రహ్మచర్యేణ శుద్ధేన గృహీ త్వే నిర్మలో భవేత్।
సర్వేషాముపకారాయ గృహస్థాశ్రమ ఉచ్యతే॥

పరిశుద్ధమగు బ్రహ్మచర్యముచే గృహస్థాశ్రమమున నిర్మలుడగును. గృహస్థాశ్రమము ముఖ్యముగ లోకోపకారమున కాధారమగుచున్నది.

8. సర్వథా వీతసంగస్య గృహస్థస్యాపి దేహినః।
పరం ప్రస్ఫురతి జ్యోతి స్తత్ర నైవాస్తి సంశయః॥

[తామరాకులో నీటి బిందువు అంటక నిలుచునటుల,] సంసారమున సుఖదుఃఖముల నంటక యున్నవాడగు గృహస్థుడైన పురుషునకును యాత్మప్రకాశము మిగులఁ బ్రకాశింపుచున్నది. అందు సంశయము లేదు.

9. తపస్స్వాశ్రమః ప్రోక్త స్తృతీయః పండితోత్తమైః।
అభార్యో వా సభార్యో వా తృతీయాశ్రమభాగ్భవేత్॥

మూడవదగు వానప్రస్థాశ్రమము తపస్సున కాధారమని పెద్దలు జెప్పుచున్నారు. భార్యతో గూడనివాడై లేక భార్యతో గూడినవాడై మూడవ యాశ్రమమునఁ జేరవచ్చును.

10. తత్ప్రసాదగ్ధపాపస్య పక్వచిత్తస్య యోగినః।
చతుర్థ ఆశ్రమః కాలే స్వయమేవ భవిష్యతి॥

తపస్సుచే పాపములఁ బోగొట్టికొనిన వాఁడును పరిపక్వమైన చిత్తము గలవాఁడును అగు యోగికి నాలుగవ యాశ్రమము (సన్యాసము) తనంతనే కాలములో గలుగుచున్నది.

11. ఏష ప్రాగుక్త ఏవాబ్దే త్వష్టమేద్వాదశేపునః।
ఉపదేశో భగవత స్సప్తమాష్టమయోరభూత్॥

ఈ సప్తమాష్టమోధ్యాయముల యుపదేశము 1917 ఆగష్టు పంద్రెండవ తేదీని జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే ఆశ్రమ విచారో నామ
అష్టమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఆశ్రమవిచారమను ఎనిమిదవ అధ్యాయము.

నవమోధ్యాయః

గ్రంథి భేద కథనం.

1. చతుర్దశేష్టమేరాత్రౌ మహర్షింపృష్టవానహం।
గ్రంథిభేదంసముద్దిశ్య విదుషాంయత్రసంశయః॥

తొమ్మిదవ అధ్యాయము.

ఆగష్టు పదునాల్గవ తేదిరాత్రి సర్వవిద్వాంసులకు సందేహాస్పదమగు గ్రంథి భేదమును గుఱించి నేనడిగితిని.

2. తమాకర్ణ్యమమప్రశ్నం రమణో భగవానృషిః।
ధ్యాత్వాదివ్యేనభావేన కించిదాహమహామనాః॥

గొప్ప మనస్సుగల భగవంతుడగు రమణఋషి ఆ నా ప్రశ్నను విని కొంచెముకాలము దివ్యభావముచే ధ్యానించి పలికెను.

3. శరీరస్యాత్మనశ్చాపి సంబంధో గ్రంథిరుచ్యతే।
సంబంధేనైవశారీరం భవతిజ్ఞానమాత్మనః॥

శరీరముయొక్కయాత్మయొక్కయు సంబంధము గ్రంథి (ముడి) యని జెప్పబడుచున్నది. ఆత్మయొక్క సంబంధముచేతనే శరీరసంబంధి యగు జ్ఞానము గలుగుచున్నది.

4. శరీరంజడమేవస్యా దాత్మాచైతన్యమిష్యతే।
ఉభయోరపిసంబంధో విజ్ఞానేనానుమీయతే॥

శరీరము జడస్వరూపముగ నుండును. ఆత్మ చైతన్యముగనుండును. జ్ఞానముచే రెంటియొక్క సంబంధమూహింపబడుచున్నది.

5. చైతన్యచ్ఛాయయాశ్లిష్టం శరీరంతాతచేష్టతే।
నిద్రాదౌ గ్రహణాభావా దూహ్యతేస్థానమాత్మనః॥

ఓ తండ్రీ! ఆత్మయొక్క ఛాయచే నావరింపబడినదై శరీరము కదలుచున్నది. నిద్ర మున్నగు వాటియందు ఆత్మ శరీరమును గ్రహించ నందువలన యాత్మకు స్థాన మూహింపబడుచున్నది.

6. సూక్ష్మాణాంవిద్యుదాదీనాం స్థూలేతంత్ర్యాదికేయథా।
తథాకళేబరేనాడ్యాం చైతన్యజ్యోతిషోగతిః॥

సూక్ష్మములగు మెఱుపు మున్నగు వానియొక్క విద్యుచ్ఛక్తి స్థూల

ములగు తంతి మున్నగు వాటియందువలె చైతన్యప్రకాశముయొక్క గతి శరీరములోని నాడిలో నగుచున్నది.

7. స్థలమేకముపాశ్రిత్య చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
సర్వంభాసయతే దేహం భాస్కరోభువనంయథా॥

సూర్యుడు లోకమునువలె చైతన్యముయొక్క వెలుగు యొక స్థలము నాశ్రయించి ప్రకాశించునదియై దేహమునంతయుఁ బ్రకాశింపజేయుచున్నది.

8. వ్యాప్తేనతత్ప్రకాశేన శరీరేత్వనుభూతయః।
స్థలంతదేవహృదయం సూరయస్సంప్రచక్షతే॥

ఆయాత్మప్రకాశము శరీరమునందు వ్యాపించినందున యనుభవములు గలుగుచున్నవి. ఆయాత్మజ్యోతియుండు స్థలమునే విద్వాంసులు హృదయమని వక్కాణింపుచున్నారు.

9. నాడీశక్తివిలాసేన చైతన్యాంశుగతిర్మతా।
దేహస్యశక్తయస్సర్వాః పృథఙ్నాడీరుపాశ్రితాః॥

నాడులయందలి శక్తులయొక్క విలాసముచే చైతన్యకిరణముల గతి యేర్పడుచున్నది. దేహముయొక్క శక్తులన్నియు వేఱుగ నాడుల నాశ్రయించి యున్నవి.

10. చైతన్యంతు పృథఙ్నాడ్యాం తాంసుషుమ్నాంప్రచక్షతే।
ఆత్మనాడీంపరామేకే పరేత్వమృతనాడికాం॥

చైతన్యము యొక నాడియందున్నది. దానిని సుషుమ్న యని వచింపుచున్నారు. కొందఱు దానిని యాత్మనాడి, పరానాడి యని చెప్పుచున్నారు. మఱికొందఱు దానిని యమృతనాడియనుచున్నారు.

11. సర్వందేహంప్రకాశేన వ్యాప్తోజీవోఽభిమానవాన్।
మన్యతే దేహమాత్మానం తేనభిన్నంచవిష్టపం॥

ప్రకాశముచే దేహమునందంతయు వ్యాపించి జీవుడభిమానముగల వాడై దేహమును యాత్మయనియు లోకము తనకంటె వేఱనియుం దలచుచున్నాడు.

12. అభిమానంపరిత్యజ్య దేహేచాత్మధియంసుధీః।
విచారయేచ్చే దేకాగ్రో నాడీనాం మథనంభవేత్॥

బుద్ధిమంతుడభిమానమును దేహమునందాత్మయను బుద్ధియు విడచి నిశ్చలుండై యాత్మయొక్క స్థితిని విచారించినట్లయిన నాడులయొక్క మథనము కలుగును.

13. నాడీనాంమథనేనైవ మాత్మాతాభ్యఃపృథక్కృతః।
కేవలామమృతాంనాడీ మాశ్రిత్యప్రజ్వలిష్యతి॥

ఇవ్విధముగ నాడుల శోధించినందుచే (అనగా మథనముచే) యాత్మ యా నాడులనుండి వేఱుచేయబడినదై కేవల మమృతనాడి నాశ్రయించి ప్రకాశింపగలదు.

14. ఆత్మనాడ్యాంయదాభాతి చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
కేవలాయాంతదానాన్య దాత్మనస్సంప్రభాసతే॥

కేవల మాత్మనాడియందు చైతన్యప్రకాశము ప్రకాశింపుచున్నపుడు ఆత్మకంటె వేఱేమియు గానరాదు.

15. సాన్నిధ్యాద్భాసమానంవా నపృథక్ప్రతితిష్ఠతి।
జానాతిస్పష్టమాత్మానం సదేహమివపామరః॥

సాన్నిధ్యబలముచే నేదియైన గ్రహింపఁబడినను వేఱుగా నది తలపబడదు. పామరుఁడు తన దేహమును బాగుగ గుర్తెఱిగినటుల జ్ఞాని యాత్మను తెలిసికొనుచున్నాడు.

16. ఆత్మైవభాసతేయస్య బహిరంతశ్చసర్వతః।
పామరస్యేవరూపాది సభిన్నగ్రంథిరుచ్యతే॥

పామరునికి రూపము మొదలగునది యంతట యున్నటుల దోచి నట్లు యే వేత్తకు ఆత్మ వెలుపల లోపలఁ దోచుచున్నదో (అనగా ప్రకాశింపుచున్నదో) వాడు గ్రంథులను (ముడులను) భేదించినవాడు.

17. నాడీబంధోऽభిమానశ్చ ద్వయంగ్రంథిరుదీర్యతే।
నాడీబంధేనసూక్ష్మోऽపి స్థూలంసర్వం ప్రపశ్యతి॥

నాడీబంధము యభిమానము అని గ్రంథులు రెండు. నాడీబంధముచే స్థూలమునంతయు సూక్ష్మమగు జ్యోతిస్సు కన్గొనుచున్నది.

18. నివృత్తంసర్వనాడీభ్యో యదైకాంనాడికాంశ్రితం।
భిన్నగ్రంథితదాజ్యోతి రాత్మభావాయకల్పతే॥

అన్ని నాడులనుండి మఱలినదై జ్యోతిస్సు యెప్పుడొకనాడినే యాశ్రయించియున్నదో అప్పుడు గ్రంథులను భేదించుకొని యాత్మస్థితి నొందుచున్నది.

19. అగ్నితప్తమయోగోళం దృశ్యతేగ్నిమయంయథా।
స్వవిచారాగ్నిసంతప్తం తథేదంస్వమయంభవేత్॥

అగ్నిలో కాలిన యినుపచిట్టె మగ్నిరూపమయినటుల యాత్మ విచారమను యగ్నిచే తప్తమైన శరీర మాత్మజ్యోతిర్మయమగును.

20. శరీరాదిజుషాంపూర్వ వాసనానాంక్షయస్తదా।
కర్తృత్వమశరీరత్వా న్నైవతస్యభవిష్యతి॥

అప్పుడు శరీరము మున్నగు వాని నాశ్రయించిన పూర్వవాసనలన్నియు నశింపుచున్నవి. ఆత్మ శరీరి కానందున కర్తృత్వమాత్మకు లేదు.

21. కర్తృత్వాభావతఃకర్మ వినాశోऽస్యసమీరితః।
తస్యవస్త్వంతరాభావా త్సంశయానామనుద్భవః॥

ఈయాత్మకు కర్తృత్వములేనందున కర్మవినాశము చెప్పబడిరెూ. దానికి వేఱువస్తువు లేనందున సంశయములు గలుగవు.

22. భవితానపునర్బద్ధో విభిన్న గ్రంథిరేకదా।
సాస్థితిఃపరమాశక్తి స్సాశాంతిఃపరమామతా॥

ఒక సమయమున ముడులఁ ద్రెంచుకొనిన వాడు మఱల బద్ధుడు గాడు. ఇదియే ఉత్తమమగుస్థితి. ఇదియే గొప్పశక్తి. ఇదియే సర్వోత్తమ మగు శాంతి.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
గ్రంథిభేదకథనం నామ నవమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమునందు గ్రంథిభేదకథనమను
తొమ్మిదియవ అధ్యాయము.

దశమోధ్యాయః

సంఘవిద్యా.

1. యతినోయోగనాథస్య మహర్షి రమణస్యచ।
దశమేత్రనిబధ్నీమ స్సంవాదంసంఘహర్షదం॥

పదియవ అధ్యాయము.

యతియగు యోగనాథునియొక్కయు మహర్షియగు రమణుని యొక్కయు సంఘమునకు సంతోషమును గలుగఁజేయు సంవాద మీపదియవ యధ్యాయమున బొందుపఱచుచున్నారము.

యోగనాథోవాచ.

2. సాంఘికస్యచసంఘస్య కస్సంబంధోమహామునే।
సంఘస్యశ్రేయసేనాథ తమేతంవక్తుమర్హసి॥

యోగనాథుని వాక్యము.

ఓ మహర్షీ! సాంఘికునకును సంఘమునకును సంబంధమేమి? సంఘముయొక్క శ్రేయస్సుకై యీవిషయముఁ జెప్పవలయును.

భగవానువాచ.

3. జ్ఞేయశ్శరీరవత్సంఘ స్తత్తదాచారశాలినాం।
అంగానీవాత్రవిజ్ఞేయా స్సాంఘికాస్సాధుసత్తమ।

భగవంతుని వాక్యము.

ఆయా యాచారముల ననుసరించువారికి సంఘము శరీరమువంటి దని తెలిసికొనవలయును. ఓ సాధుశ్రేష్ఠా! సాంఘికులీసంఘమునకు అవయవములవంటివారని గుర్తెఱుగవలయును.

4. అంగంయథాశరీరస్య కరోత్యుపకృతింయతే।
తథోపకారంసంఘస్య కుర్వన్జయతిసాంఘికః॥

శరీరమున కంగ ముపకృతిఁజేసినటుల సంఘమున కుపకార మొనర్చు సాంఘికుఁడు జయమునందుచున్నాడు.

5. సంఘస్యవాఙ్మనఃకాయై రుపకారోయథాభవేత్।
స్వయంతథాచరన్నిత్యం స్వకీయానపిబోధయేత్॥

ఈప్రపంచమునందలి తాను మనోవాక్కాయముచేత సంఘమున కుపకారముఁ గలుగునటుల తిరుగుచు, తనవారి నందఱిని, మేల్కొలుప వలయును.

6. ఆనుకూల్యేనసంఘస్య స్థాపయిత్వానిజంకులం।
సంఘస్యైవతతోభూత్యై కుర్యాద్భూతియుతంకులం॥

తనయొక్క కులము సంఘమున కనుకూలముగ నేర్పఱచి, సంఘముయొక్క సంపదకై కులమును సంపదగలదానినిగ యొనర్పవలయును.

యోగనాథ ఉవాచ.

7. శాంతిం కేచిత్ప్రశంసంతి శక్తిం కేచిన్మనీషిణః।
అనయోఃకోగుణోజ్యాయాన్ సంఘక్షేమకృతేమునే॥

యోగనాథుని వాక్యము.

సంఘముయొక్క క్షేమమును జేయుటకై కొందఱు శాంతి యుండవలయునని మఱికొందఱు విద్వాంసులు శక్తియుండవలయుననియుఁ జెప్పుచున్నారు. ఇందులో ఏది గొప్పది?

భగవానువాచ.

8. స్వమనశ్శుద్ధయేశాంతి శ్శక్తిస్సంఘస్యవృద్ధయే।
శక్త్యాసంఘంవిధాయోచ్చై శ్శాంతింసంస్థాపయేత్తతః॥

భగవంతుని వాక్యము.

తనయొక్క మనశ్శుద్ధికై శాంతియు సంఘముయొక్క వృద్ధికై శక్తియు నుపయోగపడుచున్నవి. శక్తిచే సంఘమును గొప్పదానినిగ నొనర్చి వెనుక శాంతిని స్థాపించవలయును.

యోగనాథ ఉవాచ.

9. సర్వస్యాపిచసంఘస్య నరాణామృషికుంజర।
గంతవ్యంసముదాయేన కింపరంధరణీతలే॥

యోగనాథుని వాక్యము.

ఓ ఋషిశ్రేష్ఠుడా! సంఘమునందు జేరిన మనుష్యసముదాయముచే భూమియందు బొందఁదగిన ఉత్తమమైన ప్రయోజనమెద్ది?

భగవానువాచ.

10. సముదాయేన సర్వస్య సంఘస్యతనుధారిణాం।
సౌభ్రాత్రం సమభావేన గంతవ్యంపరముచ్యతే॥

భగవంతుని వాక్యము.

సంఘమునందంతయు జేరిన మనుష్యసముదాయమునకు సమభావముగలిగి సహోదరులుగ నుండుటయే యుత్తమముగ పొందదగిన ఫలమని చెప్పబడుచున్నది.

11. సౌభ్రాత్రేణపరాశాంతి రన్యోన్యం దేహధారిణాం।
తదేయం శోభతేసర్వా భూమిరేకం గృహంయథా॥

తమలో దాము యన్నదమ్ములుగ మెలగుటచే మానవులకెల్ల శాంతి కలుగును. అప్పుడీభూమియంతయు నొక యిల్లువలె ప్రకాశించును.

12. అభూత్పంచదశేఘస్రే సంవాదస్సోయమష్టమే।
యోగనాథస్యయతినో మహర్షేశ్చదయావతః॥

ఎనిమిదవ మాసమున పదియైదవ వాసరమున యోగనాథయతికిని దయగల మహర్షికి నీసంవాదము జరిగెను.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సంఘవిద్యానామ దశమోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
శ్రీ రమణ శిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున సంఘవిద్య యను
పదియవ యధ్యాయము.

ఏకాదశోఽధ్యాయః.

జ్ఞానసిద్ధి సామరస్య కథనం.

1. షోడశేదివసేరాత్రౌ వివిక్తే మునిసత్తమం।
గురుం బ్రహ్మవిదాం శ్రేష్ఠం నిత్యమాత్మనిసంస్థితం॥

2. ఉపగమ్య మహాభాగం సోహంకైతవమానవం।
రమణంస్తుతవానస్మి దుర్లభజ్ఞానలబ్ధయే॥

పదునొకండవ అధ్యాయము.

పదియాఱవదినము రాత్రియందు రహస్యస్థలమున బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడును, యెల్లప్పుడాత్మనిష్ఠయందుండువాఁడును, ఋషిశ్రేష్ఠుఁడును, గొప్ప మహిమగలవాఁడును, నెపముచే మనుష్యుఁడుగ యవతరించిన దేవుఁడగు రమణుని గొప్ప జ్ఞానము గలుగుటకై స్తోత్రమొనర్చితిని.

3. త్వయ్యేవ పరమానిష్ఠా త్వయ్యేవ విశదామతిః।
అంభసామివవారాశిర్విజ్ఞానానాంత్వమాస్పదం॥

నీయందే యుత్తమమగు నిలకడ, నీయందే నిర్మలమగు బుద్ధి, ఉదకమునకు సముద్రమువలె విజ్ఞానమున కీవు తావు.

4. త్వంతుసప్తదశేవర్షే బాల్యఏవమహాయశః।
లబ్ధవానసివిజ్ఞానం యోగినామపిదుర్లభం॥

నీవు పదియేడవ వత్సరమున బాల్యమునందే యోగులకైనను పొందనలవిగాని విజ్ఞానమును బొందితివి.

5. సర్వేదృశ్యాఇమేభావాః యస్యచ్ఛాయామయాస్తవ।
తస్యతేభగవన్నిష్ఠాం కోనువర్ణయితుంక్షమః॥

చూడదగిన ఈ సకలవస్తువులు యే నీకు నీడరూపములుగ నున్నవో, ఓ! భగవంతుడా! ఆ నీయొక్క నిలకడను వర్ణించుట కెవఁడు శక్తుఁ డగును.

6. మజ్జతాంఘోరసంసారే వ్యాపృతానామితస్తతః।
దుఃఖంమహత్తితీర్షూణాం త్వమేకాపరమాగతిః॥

భయంకరమగు సంసారమున మునుగుచున్న వారై యీవలావల బడుచున్నవారై గొప్ప కష్టమును దాట నిశ్చయించువారికి నీవొక్కడవే ముఖ్యమగు గతి.

7. పశ్యామి దేవదత్తేన జ్ఞానేనత్వాంముహుర్ముహుః।
బ్రహ్మణ్యానాంవరంబ్రహ్మన్ సుబ్రహ్మణ్యంనరాకృతిం॥

బ్రహ్మనిష్ఠగలవారిలో శ్రేష్ఠుఁడగు మనుష్యాకృతి దాల్చిన సుబ్రహ్మణ్యుఁడవని నేను నిన్ను మాటిమాటికి దివ్యజ్ఞానముచేఁ జూచుచున్నాను.

8. నత్వంస్వామిగిరౌనాథ నత్వంకుణికపర్వతే।
నత్వం వేంకటశైలాగ్రే శోణాద్రావసివస్తుతః॥

స్వామిమలయందును చిరుతనికొండయందును తిరుపతికొండయందును నీవిప్పుడు వసించుటలేదు. అరుణాచలమునందున్నావు.

9. భూమవిద్యాంపురానాథ నారదాయమహర్షయే।
భవాన్ శుశ్రూషమాణాయ రహస్యాముపదిష్టవాన్॥

పరిచర్య యొనర్చుచున్న నారదమహర్షికి రహస్యమగు భూమవిద్యను పూర్వ ముపదేశించితివి కదా!

10. సనత్కుమారంబ్రహ్మర్షిం త్వామాహుర్వేదవేదినః।
ఆగమానాంతువేత్తార స్సుబ్రహ్మణ్యంసురర్షభం॥

వేదవేత్తలు నిన్ను సనత్కుమారుఁడను బ్రహ్మర్షియని వచింప చున్నారు. శాస్త్రజ్ఞులు సుబ్రహ్మణ్యుఁడవని చెప్పుచున్నారు.

11. కేవలంనామభేదోయం వ్యక్తిభేదోనవిద్యతే।
సనత్కుమారస్స్కందశ్చ పర్యాయాత్తవతత్వతః॥

ఇటుల జెప్పుట పేరులలో భేదమేగాని రూపభేదము గాదు. సనత్కుమారుఁడు స్కందుఁడు అను నీరెండు పర్యాయార్థక నామములు.

12. పురాకుమారిలోనామ భూత్వాబ్రాహ్మణసత్తమః।
ధర్మంవేదోదితంనాథ త్వంసంస్థాపితవానసి॥

పూర్వము కుమారిలుఁడను ప్రసిద్ధిజెందిన బ్రాహ్మణ శ్రేష్ఠుఁడవుగ యుండి వేదమునందుఁ జెప్పబడిన ధర్మములను స్థాపించినవాఁడవైతివి

13. జైనైర్వ్యాకులితేధర్మే భగవన్ద్రవిడేషుచ।
భూత్వాత్వంజ్ఞానసంబంధః భక్తింస్థాపితవానసి॥

ఓ భగవంతుఁడా! ద్రవిడ దేశములయందు జైనులు వైదికధర్మములఁ జెఱచునపుడు నీవు జ్ఞానసంబంధమూర్తివిగ యవతరించి భక్తి మార్గమును స్థాపించితివిగదా.

14. అధునాత్వంమహాభాగ బ్రహ్మజ్ఞానస్యగుప్తయే।
శాస్త్రజ్ఞానేనసంతృప్తైః నిరుద్ధస్యాగతోధరాం॥

ఓ మహిమగలవాడా! ఇప్పుడు శాస్త్రజ్ఞానముచేఁ దృప్తిజెంది యనుభవజ్ఞానము లేని వారిచే చెఱుపబడిన బ్రహ్మజ్ఞానానుభవముఁ దాని రక్షించుటకై భూమియందవతరించితివి.

15. సందేహాబహవోనాథ శిష్యాణాంవారితాస్త్వయా
ఇమంచమమసందేహం నివారయితు మర్హసి॥

శిష్యులకనేక సందేహములఁ బోగొట్టితివి. ఈ నాసందేహము కూడ బోగొట్టనర్హుడగుచున్నావు.

16. జ్ఞానస్యచాపిసిద్ధీనాం విరోధఃకింపరస్పరం।
ఉతాహోకోఽపిసంబంధం వర్తతేమునికుంజర॥

జ్ఞానమునకును అణిమాది సిద్ధులకును పరస్పరము విరోధమా లేక సంబంధ మున్నదా ?

17. మయైవంభగవాన్ పృష్టః రమణోనుతిపూర్వకం।
గభీరయాదృశావీక్ష్య మామిదం వాక్యమబ్రవీత్॥

ఇవ్విధముగ స్తోత్రపూర్వకముగ యడిగిన నన్ను గుఱించి గంభీరముగ జూచి భగవంతుఁడగు రమణఋషి ఈమాట చెప్పెను.

18. సహజాంస్థితిమారూఢః స్వభావేన దినేదినే।
తపశ్చరతిదుర్ధర్షం నాలస్యంసహజస్థితౌ॥

సహజమగు నిలకడను జెందిన వాఁడు స్వభావముగ ప్రతి దినమున యశక్యమగు తపంబొనరింపుచున్నాడు.

19. తపస్తదేవదుర్ధర్షం యానిష్ఠాసహజాత్మని।
తేననిత్యేనతపసా భవేత్పాకఃక్షణేక్షణే॥

ఆత్మయందలి సహజమగు నిలకడయె యలవిగాని తపంబు. ఆ యెడతెగని తపస్సుచేఁ బ్రతిక్షణమును పరిపాకము కలుగును.

20. పరిపాకేనకాలేస్య స్సిద్ధయస్తాతపశ్యతః।
ప్రారబ్ధంయదితాభిస్స్యాద్విహారోజ్ఞానినోఽపిచ॥

నిత్యాత్మదృష్టి గలవానికి తపఃపరిపాకముచే పక్వకాలమునందు సిద్ధులు కలుగును. ప్రారబ్ధమున్నయెడల జ్ఞానికూడా వాటితో విహరించును.

21. యథాప్రపంచగ్రహణే స్వరూపాన్నేతరన్మునేః।
సిద్ధయఃక్రియమాణాశ్చ స్వరూపాన్నేతరస్తథా॥

మననశీలునికి ప్రపంచము యాత్మరూపముకంటె వేఱుగానియట్లు దోచువిధమున, తపస్సుచే గలుగు సిద్ధులును యాత్మరూపముకంటె ఇతరములని దోచవు.

22. భవేన్నయస్యప్రారబ్ధం శక్తిపూర్ణోప్యయంమునిః।
అతరంగఇవాంభోధిః నకించిదపిచేష్టతే॥

ఎవనికి ప్రారబ్ధములేదో ఆ ముని సమగ్రమగు శక్తిగలవాఁడైనను అలలులేని సముద్రమువలె కొంచెమైనను చలింపడు.

23. నాన్యంమృగయతేమార్గం నిసర్గాదాత్మనిష్ఠితః॥
సర్వాసామపిశక్తీనాం సమష్టిస్స్వాత్మనిష్ఠితిః॥

స్వభావముగ యాత్మయందు నిలకడఁ జెందినవాఁడు వేఱగు మార్గమును వెదకడు. తనకాత్మయందలి నిలకడఁ గలుగుటయే సకలములగు శక్తులయొక్క చేరిక.

24. అప్రయత్నేనతుతప స్సహజాస్థితిరుచ్యతే।
సహజాయాంస్థితౌపాకా చ్ఛక్తీనాముద్భవోమతః॥

ప్రయత్నములేక కలిగిన తపస్సు సహజమగు నిలకడయని చెప్పబడుచున్నది. సహజమగు నిలకడయందు శక్తులుత్పత్తి జెందును.

25. పరీవృతోపిబహుభిః నిత్యమాత్మనిసంస్థితః।
ఘోరంతపశ్చరత్యేవ నతస్యైకాంతకామితా॥

తన్ను నేకులు జుట్టుకొనియున్నను సహజస్థితి గలవాఁడు దుష్కరంబగు తపంబాచరింపుచునే యున్నాడు. అతని కేకాంతముగ నుండవలసిన యవసరములేదు.

26. జ్ఞానంశక్తేరపేతంయో మన్యతేనైవవేదసః।
సర్వశక్తేభితఃపూర్ణే స్వస్వరూపేహిబోధవాన్॥

ఎవడు జ్ఞానమును శక్తితోఁ జేరనిదని తలచుచున్నాడో వాఁడు తెలియనివాఁడు. జ్ఞాని అన్నిటియందు శక్తిఁగలదియై యంతట నిండినదైన తనదగు యాత్మరూపమున నిలకడఁ జెందియున్నవాఁడుగదా.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానసిద్ధిసామరస్య కథనంనామ
ఏకాదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీ రమణశిష్యుండును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానసిద్ధి సామరస్య కథనమను
పదునొకండవ అధ్యాయము.

ద్వాదశోధ్యాయః.

శక్తి విచారః.

1. ఏకోనవింశేదివసే భారద్వాజోమహామనాః।
కపాలీకృతిషుజ్యాయా నపృచ్ఛత్ రమణంగురుం॥

పండ్రెండవ అధ్యాయము.

పందొమ్మిదవ వాసరమున భరద్వాజ గోత్రమున యుద్భవించిన వాఁడును, గొప్ప మనసుగలవాఁడును, విద్వాంసులలో శ్రేష్ఠుండునగు కపాలి రమణ గురుని ప్రశ్నించెను.

కపాల్యువాచ.

2. విషయీవిషయోవృత్తి రితీదంభగవంస్త్రికం।
జ్ఞానినాంపామరాణాంచ లోకయాత్రాసుదృశ్యతే॥

కపాలి వాక్యము.

విషయి అనగా అహంకారి, విషయమనగా రూపాదికము, వృత్తి (రెంటియొక్క సంబంధముచేనగు) వ్యాపారము, అను మూడు లోకము నందు పండిత పామరులకు సమానముగా నున్నవి.

3. అథ కేనవిశేషేణ జ్ఞానీపామరతోఽధికః।
ఇమంమేనాథసందేహం నివర్తయితుమర్హసి॥

ఇంక నే విశేషముచే జ్ఞాని పామరునికంటె నధికుఁడు? ఈ సందేహముఁ బోఁగొట్టవలయును.

భగవానువాచ.

4. అభిన్నోవిషయీయస్య స్వరూపాన్మనుజర్షభ।
వ్యాపారవిషయౌభాతః తస్యాభిన్నౌస్వరూపతః॥

భగవంతుని వాక్యము.

పురుష శ్రేష్ఠుఁడా! ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తి వేఱుగా ననుభవింపఁబడదో ఆతనికి వ్యాపారవిషయములు కూడ స్వరూపముకంటె భిన్నముగా భాసింపవు.

5. విభిన్నోవిషయీయస్య స్వరూపాదభిమానినః।
వ్యాపారవిషయౌభాతః తస్యభిన్నౌస్వరూపతః॥

అభిమానముగల ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తి భిన్నముగా నుండునో వానికి వ్యాపారవిషయములు స్వరూపముకంటె భేదము నొందినటుల దోఁచుచున్నవి.

6. భేదాభాసేవిజానాతి జ్ఞాన్యభేదంతుతాత్త్వికం।
భేదాభాసవశంగత్వా పామరస్తువిభిద్యతే॥

* భేదముగ దోఁచినటులుండినను యచ్చట జ్ఞానముగలవాఁడు తత్త్వమునకు సంబంధించు యభేదమునే గ్రహింపుచున్నాఁడు. భేదముగ

ప్రకాశించుటకు భ్రమచే నధీనతనుజెంది పామరుఁడు వేఱుజెందుచున్నాడు.

కపాల్యువాచ.

7. నాథయస్మిన్నిమేభేదా భాసంతేత్రిపుటీమయాః।
శక్తిమద్వాస్వరూపంతత్ ఉతాహోశక్తివర్జితం॥

కపాలి వాక్యము.

ఓ గురురాయా! ఈభేదము లెచ్చట ముప్పిరి గొనియున్నవో ఆ స్వరూపము శక్తిగలదా, లేనిదా, చెప్పుము.

భగవానువాచ.

8. వత్సయస్మిన్నిమేభేదా భాసంతేత్రిపుటీమయాః।
సర్వశక్తంస్వరూపంత దాహుర్వేదాంతవేదినః॥

భగవంతుని వాక్యము.

ఓ బిడ్డా! ఈ భేదము లెచ్చట ముప్పిరి గొనియున్నవో యాస్వరూపమును వేదాంతవేత్తలు సర్వశక్తులు గలదానినిగ వచింపుచున్నారు.

కపాల్యువాచ.

9. ఈశ్వరస్యతుయాశక్తి ర్గీతా వేదాంతవేదిభిః।
అస్తివాచలనంతస్యా మాహోస్విన్నాథనాస్తివా॥

కపాలి వాక్యము.

వేదాంత వేత్తలు దేనిని ఈశ్వరునియొక్క శక్తిగ స్తుతింపుచున్నారో దానియందు చలనమున్నదా లేదా?

భగవానువాచ.

10. శక్తేస్సంచలనాదేవ లోకానాంతాతసంభవః।
చలనస్యాశ్రయోవస్తు నసంచలతికర్హిచిత్॥

భగవంతుని వాక్యము.

శక్తియొక్క కదలికవలన తండ్రీ! లోకములయొక్క యుత్పత్తి గలుగుచున్నది. చలనమున కాశ్రయమగు వస్తువు యెకప్పుడును కదలక యున్నది.

11. అచలస్యతుయచ్ఛక్తే శ్చలనంలోకకారణం।
తామేవాచక్షతేమాయా మనిర్వాచ్యాంవిపశ్చితః॥

అచంచలమగు వస్తువు సంబంధమైన శక్తియొక్క యే చలనము లోకకారణమనియెదరో దానినే చెప్పనలవిగాని మాయ అని విద్వాంసులు చెప్పుచున్నారు.

12. చంచలత్వంవిషయిణో యథార్థమివభాసతే।
చలనంనవరశ్రేష్ఠ స్వరూపస్యతువస్తుతః॥

చలనము విషయియగు నహంకారికి నిజమగు దానివలె తోచుచున్నది. పురుషశ్రేష్ఠుండా! యాత్మకు చలనము నిజముగ లేదు.

13. ఈశ్వరస్యచశక్తేశ్చ భేదోదృష్టినిమిత్తకః।
మిథునంత్విదమేకంస్యాత్ దృష్టిశ్చేదుపసంహృతా॥

ఈశ్వరునికిని శక్తికిని భేదము దృష్టిచే గలిగినది. చూపును లోనికి త్రిప్పిన ఈ దంపతులు (జంట) యొకటిగనే యుండును.

కపాల్యువాచ.

14. వ్యాపారఈశ్వరస్యాయం దృశ్యబ్రహ్మాండకోటికృత్।
నిత్యఃకింఅథవాఽనిత్యో భగవాన్వక్తుమర్హతి॥

కపాలి వాక్యము.

చూడతగిన యనేక బ్రహ్మాండముల సృజించు ఈశ్వరుని వ్యాపారము నిత్యమా లేక అనిత్యమా భగవంతుడా! చెప్పవలసినది.

భగవానువాచ.

15. నిజయాపరయాశక్త్యా చలన్నప్యచలఃపరః।
కేవలంమునిసంవేద్యం రహస్యమిదముత్తమం॥

భగవంతుని వాక్యము

తనదైన యుత్తమమగు శక్తిచే కదలుచున్న వాఁడైనను ప్రకృతి కంటె పరుఁడగు వాఁడు (ఆత్మ) కదలకయే యున్నాఁడు. కేవలము ఋషులచేఁ దెలియదగినది యుత్తమ రహస్యమిది.

16. చలత్వమేవవ్యాపారః వ్యాపారశ్శక్తిరుచ్యతే।
శక్త్యాసర్వమిదందృశ్యం ససర్జపరమఃపుమాన్॥

చలనమే వ్యాపారము. వ్యాపారమే శక్తి యని చెప్పబడుచున్నది. శక్తిచేఁ బరమపురుషుఁడు ఈ దృశ్యప్రపంచమునంతయు సృజించెను.

17. వ్యాపారస్తుప్రవృత్తిశ్చ నివృత్తిరితిచద్విధా।
నివృత్తిస్థాయత్రసర్వ మాత్మైవాభూదితిశ్రుతిః॥

వ్యాపారమున్ను ప్రవృత్తియనియు నివృత్తియనియు రెండువిధములుగ నున్నది. "యత్ర సర్వమాత్మైవాభూత్" అను శ్రుతి నివృత్తిపరమై యున్నది.

18. నానాత్వంద్వైతకాలస్థం గమ్యతేసర్వమిత్యతః।
అభూదితిపదేనాత్ర వ్యాపారఃకోపిగమ్యతే॥

సర్వమనుటచే ద్వైతసంకేత సమయసిద్ధమగు నానాత్వము దోఁచుచున్నది. అభూత్ (ఆయెను) అను పదముచే ఈ ప్రపంచమందలి వ్యాపారమొకటి దోఁచుచున్నది.

19. ఆత్మైవేతివినిర్దేశా ద్విశేషాణాంసమంతతః।
ఆత్మన్యేవోపసంహార స్తజ్జాతానాంప్రకీర్తితః॥

"ఆత్మగనే" యని నిర్దేశించుటవలన ఆ యాత్మయం దుత్పత్తిఁ
జెందిన విశేషముల కన్నిటికిని ఆ యాత్మయందే లయముఁ జెప్పబడెను.

20. వినాశక్తింనరశ్రేష్ఠ స్వరూపంనప్రతీయతే ।
వ్యాపారఆశ్రయశ్చేతి ద్వినామాశక్తిరుచ్యతే॥

శక్తిలేక స్వరూపము ప్రకాశింపదు. వ్యాపారము, ఆశ్రయము అని శక్తి రెండుపేరులు గలదిగ జెప్పబడుచున్నది.

21. వ్యాపారోవిశ్వసర్గాది కార్యముక్తంమనీషిభిః ।
ఆశ్రయోద్విపదాంశ్రేష్ఠ స్వరూపాన్నాతిరిచ్యతే॥

ప్రపంచముయొక్క సృష్టి మొదలగు కార్యమును వ్యాపారము చెప్పుచున్నారు. ఓ మనుష్య శ్రేష్ఠుఁడా! స్వరూపమే ఆశ్రయము.

22. స్వరూపమన్యసాపేక్షం నైవసర్వాత్మకత్వతః।
శక్తింవృత్తింస్వరూపంచ యఏవంవేదవేదసః॥

సర్వస్వరూపమగుటవలన యాత్మరూప మితర వస్తువులయొక్క యపేక్షతోఁ గూడినదియె కాదు. ఈ విధముగా శక్తిని ఆశ్రయముగాను వ్యాపారముగాను గూడ నెవడు తెలిసికొనుచున్నాడో వాడు వేత్త.

23. వృత్తేరభావేతుసతో నానాభావోనసిద్ధ్యతి।
సత్తాశక్త్యతిరిక్తాచే ద్వృత్తేర్నైవసముద్భవః॥

వృత్తియొక్క లేమియందు సత్తుకు నానాత్వము (అనేక విధవలుగ నుండుట) సిద్ధించదు. సత్తు శక్తిని యతిక్రమించినట్టయి (వృత్తికి) వ్యాపారమున కుత్పత్తియె గలుగదు.

24. యదికాలేనభవితా జగతఃప్రళయోమహాన్।
అభేదేనస్వరూపేఽయం వ్యాపారోలీనవద్భవేత్॥

కాలక్రమము ననుసరించి జగమునకు గొప్ప ప్రళయము గలిగినను వ్యాపారము ఆత్మయందు భేదములేక లయించినదివలె నుండును.

25. సర్వోపివ్యవహారోయం నభవేచ్ఛక్తిమంతరా।
నసృష్టిర్నాపివిజ్ఞానం యదేత త్త్రిపుటీమయం॥

శక్తిని విడచి ఈ సర్వమగు వ్యవహారమున్ను గలుగదు. సృష్టియు గలుగదు. ఏ యీ జ్ఞానము ముప్పిరిగొనియున్నదో యట్టి జ్ఞానమును గలుగదు.

26. స్వరూపమాశ్రయత్వేన వ్యాపారస్సర్గకర్మణా।
నామభ్యాముచ్యతేద్వాభ్యాం శక్తిరేకాపరాత్పరా॥

పరాత్పరమైనశక్తి ఆశ్రయముగానుండి స్వరూపమనియు సృష్టి చేయుచు వ్యాపారమనియు రెండుపేళ్లతో వ్యవహరింపబడుచున్నది.

27. లక్షణంచలనంయేషాం శక్తేస్తేషాంతదాశ్రయః।
యత్కించిత్పరమంవస్తు వక్తవ్యంస్యాన్నరర్షభ॥

ఎవరికి శక్తియొక్క లక్షణము చలనముగ నున్నదో వారికి యీ చలన శక్తికి ఆశ్రయమై యేదేని యొక విలక్షణమగు వస్తువున్నదని యో పురుషశ్రేష్ఠుఁడా! చెప్పదగినదిగ యున్నది.

28. తదేకంపరమంవస్తు శక్తిమేకేప్రచక్షతే।
స్వరూపంకేపివిద్వాంసో బ్రహ్మాన్యేపురుషంపరే॥

ఆయుత్తమమగు యొకవస్తువును కొందఱు శక్తిగఁ జెప్పుచున్నారు; కొందఱు ఆత్మరూపమని వచింపుచున్నారు; కొందఱు విద్వాంసులు బ్రహ్మయనియు, మఱికొందఱు పురుషుఁడనియు వచింపుచున్నారు.

29. వత్ససత్యంద్విధాగమ్యం లక్షణేనచవస్తుతః।
లక్షణేనోచ్యతేసత్యం వస్తుతస్త్వనుభూయతే॥

ఓ తండ్రీ! లక్షణముచేతను వస్తురూపముచేతను రెండువిధములుగ సత్యము బొందదగినదిగ నున్నది. సత్యమును లక్షణముచే జెప్పుచున్నారు; వస్తురూపముగ యనుభవింపుచున్నారు.

30. తస్మాత్స్వరూపవిజ్ఞానం వ్యాపారేణచవస్తుతః।
తాటస్థ్యేనచసాక్షాచ్చ ద్వివిధంసంప్రచక్షతే॥

అందువలన స్వరూప విజ్ఞానమును (ఆత్మరూపము కన్గొనుటను) వ్యాపారముచేతను వస్తురూపముచేతను, అనగా తటస్థభావముచే, ప్రత్యక్షభావముచే, రెండువిధములుగఁ జెప్పుచున్నారు. ఆత్మయొక్క వ్యాపారమును తటస్థభావము చేతను, ఆత్మయొక్క వస్తురూపమును ప్రత్యక్షముగను కన్గొనవలెను.

31. స్వరూపమాశ్రయంప్రాహు ర్వ్యాపారంతాతలక్షణం।
వృత్త్యావిజ్ఞాయతన్మూల మాశ్రయేప్రతితిష్ఠతి॥

స్వరూపమును ఆశ్రయముగ వ్యాపారమును లక్షణముగ ఓ తండ్రీ! చెప్పుచున్నారు. వ్యాపారముచే దానియొక్క మూలము నాశ్రయముగ తెలిసికొని ఆశ్రయమగు ఆత్మయందు నిలకడఁ జెందుచున్నారు.

32. స్వరూపంలక్షణోపేతం లక్షణంచస్వరూపవత్ ।
తాదాత్మ్యేనైవసంబంధ స్త్వనయోస్సంప్రకీర్తితః॥

స్వరూపము లక్షణముతో గూడినది. లక్షణమున్ను స్వరూపము గలది. ఈ రెంటికిని తాదాత్మ్యసంబంధమున్నది.

33. తటస్థలక్షణేనైవం వ్యాపారాఖ్యేనమారిష।
యతోలక్ష్యంస్వరూపంస్యా న్నిత్యవ్యాపారవత్తతః॥

ఓయీ! వ్యాపారమను పేరుగల తటస్థలక్షణముచే ఆత్మనిరూపింపబడినదగుటచేత యాత్మకు వ్యాపారము నిత్యమని యొప్పుకొనక తప్పదు.

34. వ్యాపారోవస్తునోనాన్య ద్యదిపశ్యసితత్వతః।
ఇదంతుభేదవిజ్ఞానం సర్వంకాల్పనికంమతం॥

వ్యాపారము వస్తువుకంటె నితరముగాదు. తత్వముచే దెలిసికొనినవాఁడవైతివా ఈ భేదజ్ఞానమంతయు కల్పనచేఁ గలిగినదని తోచును.

౩౫. శక్త్యుల్లాసాహ్వయా సేయం సృష్టిస్స్యాదీశకల్పనా।
కల్పనేయమతీతా చేత్స్వరూపమవశిష్యతే॥

శక్తియొక్క ప్రకాశమను పేరుగల ఆ యీ సృష్టి ఈశ్వరుని యొక్క కార్యముగనుండును. ఆ యీ కార్యమును దాటిన ఆత్మరూపము మిగులుచున్నది.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
శక్తివిచారో నామ ద్వాదశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీ రమణశిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున శక్తివిచారమను పండ్రెండవ అధ్యాయము.

త్రయోదశోఽధ్యాయః.

సన్యాసే స్త్రీపురుషయో స్తుల్యాధికార నిరూపణం.

1. అత్రీణామన్వయజ్యోత్స్నా వసిష్ఠానాంకులస్నుషా।
మహాదేవస్యజననీ ధీరస్యబ్రహ్మవేదినః॥
2. ప్రతిమానంపురంధ్రీణాం లోకసేవావ్రతేస్థితా।
విభ్రాణామహతీంవిద్యాం బ్రహ్మాదివిబుధస్తుతాం॥
3. దక్షిణేవింధ్యతశ్శక్తే స్తారిణ్యాఆదిమాగురుః।
తపస్సఖీమేదయితా విశాలాక్షీయశస్వినీ॥
4. ప్రశ్నద్వయేన రమణా హ్వాయంవిశ్వహితంమునిం।
అభ్యగచ్ఛదదుష్టాంగీ నిక్షిప్తేనముఖేమమ॥

పదుమూడవ అధ్యాయము.

ఆత్రేయుల వంశమునకు వెన్నెలయు, వాసిష్ఠకులమునకు కోడలును, ధీరుఁడగు బ్రహ్మవేత్త యయిన మహాదేవునికి తల్లియు, పతివ్రతలలో శ్రేష్ఠురాలును, లోకసేవ యను వ్రతమున దీక్షగలదియు, విబుధులచే స్తుతింపబడు బ్రహ్మోదియనగా కాది (కకారాది) పంచదశీ మహావిద్యను ధరింపుచున్నదియు, వింధ్యాద్దక్షిణదేశమునందు తారిణీశక్తి మహావిద్యకు ఆదిమగురువుగ ప్రసిద్ధురాలును తపస్సఖియగు నా భార్య విశాలాక్షి లోకహితుఁడగు శ్రీరమణఋషిని రెండు ప్రశ్నలను నాద్వారా యడిగించెను.

5. ఆత్మస్థితానాంనారీణా మస్తిచేత్ప్రతిబంధకం।
గృహత్యాగేనహంసీత్వం కిముస్యాత్ శాస్త్రసమ్మతం॥

ఆత్మయందు నిలకడఁజెందిన స్త్రీలకు ప్రతిబంధక మున్నయెడల ఇల్లు విడచి పరమహంసినిలుగ యుండుట శాస్త్రసమ్మతమగునా?

6. జీవన్త్యాఏవముక్తాయా దేహపాతోభవేద్యది।
దహనంవాసమాధిర్వా కార్యంయుక్తమనంతరం॥

జీవన్ముక్తురాలికి దేహపతనము సంభవించిన యనంతరము దహనమొనర్చవలయునా సమాధి నాచరించవలయునా, యుక్తమెద్ది?

7. ప్రశ్నద్వయమిదంశ్రుత్వా భగవాన్ ఋషిసత్తమః।
అవోచన్నిర్ణయంతత్ర సర్వశాస్త్రార్థతత్వవిత్॥

ఈ రెండు ప్రశ్నలు విని సర్వ శాస్త్రార్థముల నిజముఁ దెలిసిన వాఁడును భగవంతుఁడునగు ఋషిశ్రేష్ఠుఁడు అందలి నిర్ణయముఁ దెలిపెను.

8. స్వరూపేవర్తమానానాం పక్వానాంయోషితామపి।
నివృత్తత్వాన్నిషేధస్య హంసీత్వంనైవదుష్యతి॥

స్త్రీలయినను పరిపాకముఁ జెందినవారై ఆత్మరూపమున నిలకడఁ జెందినవారికి విషేధములేనందున హంసినిలుగ నుండుట తప్పుగాదు.

9. ముక్తత్వస్యావిశిష్టత్వాత్ బోధస్యచవధూరపి।
జీవన్ముక్తానదాహ్యాస్యా త్తద్దేహోహిసురాలయః॥

ముక్తియు జ్ఞానమును స్త్రీపురుషులకు తుల్యమగుటచేత స్త్రీయైనను జీవన్ముక్తురాలిని దహింపదగదు. (ఏలన) ఆమె దేహమును దేవాలయముగ నున్నది.

10. యేదోషా దేహదహనే పుంసోముక్తస్యసంస్మృతాః।
ముక్తాయాస్సంతి తేసర్వే దేహదాహేచయోషితః॥

ముక్తుఁడగు పురుషునియొక్క దేహదహనమున యెన్ని దోషము లున్నవో, ముక్తురాలగు స్త్రీయొక్క దేహమును దహనమొనర్చినను అన్ని దోషములున్నవి.

11. ఏకవింశేహ్నిగీతో౽భూ దయమర్థోమనీషిణా।
అధికృత్యజ్ఞానవతీం రమణేనమహర్షిణా॥

ఇరువదియొకటవదినమున నీ యర్థమును వేత్తయగు రమణమహర్షి జ్ఞానవతినిగుఱించి ఉపన్యసించెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సన్యాసే స్త్రీపురుషయోస్తుల్యాధికార నిరూపణం
నామ త్రయోదశో౽ధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు శ్రీ
రమణశిష్యుండును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన గ్రంథ
మున సన్యాసే స్త్రీపురుషయోస్తుల్యాధికార నిరూపణ
మను పదుమూడవ అధ్యాయము.

చతుర్దశోధ్యాయః.

జీ వ న్ము క్తి వి చా రః.

1. నిశాయామేకవింశేహ్ని భారద్వాజోవిదాంవరః।
ప్రాజ్ఞశ్శివకులోపాధి ర్వైదర్భోవదతాంవరః॥

పదునాలుగవ అధ్యాయము.

ఇరువదియొకటవ దినమున రాత్రియందు వేత్తలలో శ్రేష్ఠుఁడును విద్వాంసుఁడును చక్కఁగ మాటలాడువాఁడును శివకులమను యుపాధిగలవాఁడును అగు భారద్వాజవైదర్భుఁడు

2. జీవన్ముక్తింసముద్దిశ్య మహర్షింపరిపృష్టవాన్।
అథసర్వేషుశృణ్వత్సు మహర్షిర్వాక్యమబ్రవీత్॥

జీవన్ముక్తినిగుఱించి మహర్షిని యడిగెను. పిమ్మట యందఱు వినుచుండఁగ మహర్షి బదులుఁ జెప్పెను.

3. శాస్త్రీయైర్లౌకికైశ్చాపి ప్రత్యయైరవిచాలితా।
స్వరూపేసుదృఢానిష్ఠా జీవన్ముక్తిరుదాహృతా॥

శాస్త్రసంబంధములగు లోకసంబంధములగు వాసనలచేఁ జలింపని మిగుల దృఢమగు యాత్మరూపమందలి నిలకడయె జీవన్ముక్తియని చెప్పఁబడుచున్నది.

4. ముక్తిరేకవిధైవస్యాత్ ప్రజ్ఞానస్యావిశేషతః।
శరీరస్థంముక్తబంధం జీవన్ముక్తంప్రచక్షతే॥

గొప్ప జ్ఞానముఁ గలవానికి సామాన్యముగ ముక్తి యొక విధము గనే యుండును. శరీరమందున్నవాఁడైనను, బంధమునుండి తొలగిన వానిని జీవన్ముక్తునిగఁ జెప్పుచున్నారు.

5. బ్రహ్మలోకగతో ముక్తః శ్రూయతే నిగమేషుయః।
అనుభూతౌ న భేదోఽస్తి జీవన్ముక్తస్య తస్యచ॥

ఎవనిని బ్రహ్మలోకముఁజేరి ముక్తిఁజెందినవానినిగ శాస్త్రములు జెప్పుచున్నవో, జీవన్ముక్తునికిని వానికిని యాత్మానుభవంబున భేదంబులేదు.

6. ప్రాణాస్సమవలీయంతే యస్యాత్రైవ మహాత్మనః।
తస్యాప్యనుభవో విద్వన్నేతయోరుభయోరివ॥

ఇచ్చటనే ఏ మహాత్మునియొక్క ప్రాణములు యాత్మయందు లీనమగుచున్నవో వానియొక్క ముక్త్యనుభవమును వీరిద్దరియొక్క యనుభవమువలె నున్నది.

7. సామ్యాత్స్వరూపనిష్ఠాయాః బంధహానేశ్చ సామ్యతః।
ముక్తిరేకవిధైవస్యాత్ భేదస్తు పరబుద్ధిగః॥

ఆత్మరూపమందలి నిలకడ సమమగుటవలన బంధమునుండి తొలగుటయు సమానమైనదగుటవలన ముక్తియొక్క విధముగలదిగనే యుండును. ఇందలి భేదము పరబుద్ధికిమాత్రము తోచునదిగా నున్నది.

8. ముక్తోభవతి జీవన్యో మహాత్మాత్మని సంస్థితః।
ప్రాణాస్సమవలీయంతే తస్యైవాత్ర నరర్షభ॥

పురుషశ్రేష్ఠుఁడా! ఆత్మస్థితుఁడైన యే మహాత్ముఁడు దేహముండగానే ముక్తుఁడగుచున్నాడో వానికిమాత్ర మీలోకముననే ప్రాణములాత్మయందు లయము నొందుచున్నవి.

9. జీవన్ముక్తస్య కాలేన తపసః పరిపాకతః।
స్పర్శాభావోఽపిసిద్ధస్స్యాత్ రూపేసత్యపి కుత్రచిత్॥

కాలక్రమముగ తపస్సుయొక్క పరిపాకముచే రూపమున్నను జీవన్ముక్తునికి తాకుడుయొక్కలేమియు సిద్ధించును.

10. భూయశ్చ పరిపాకేన రూపాభావోపిసిద్ధ్యతి।
కేవలం చిన్మయోభూత్వా ససిద్ధో విహరిష్యతి॥

మఱలన్ను (పిమ్మటను) ఆత్మానుభవరూప తపఃపరిపాకముచే రూపముయొక్క లేమియును సిద్ధింపుచున్నది. అట్టి సిద్ధుఁడు కేవలము జ్ఞానరూపుఁడై విహరింపగలడు.

11. శరీరసంశ్రయంసిద్ధ్యోర్ద్వయమేతన్నరోత్తమ।
అల్పేనాపిచకాలేన దేవతానుగ్రహాద్భవేత్॥

దేవతానుగ్రహమువలన శరీరము నాశ్రయించిన ఈ రెండు సిద్ధులు పురుషశ్రేష్ఠుఁడా! అల్పకాలముననే గలుగును.

12. భేదమేతం పురస్కృత్య తారతమ్యంనసంపది।
దేహవానశరీరోవా ముక్తఆత్మనిసంస్థితః॥

ఈ భేదముననుసరించి ఆత్మానుభవసంపదయందు హెచ్చుతక్కువలు గలుగవు; దేహముగలవాఁడైనను లేనివాఁడైనను ఆత్మయందు నిలకడఁ జెందినవాఁడు ముక్తుఁడుగ నున్నాఁడు.

13. నాడీద్వారార్చిరాద్యేన మార్గేణోర్ధ్వగతిర్నరః।
తత్రోత్పన్నేనబోధేన సద్యోముక్తో భవిష్యతి॥

సుషుమ్నానాడినుండి యర్చిరాది మార్గమున యూర్ధ్వగతిగలవాఁడైన పురుషుఁడు అచ్చట గలిగిన జ్ఞానముచే యప్పుడె ముక్తిఁజెందినవాఁడు గాగలడు.

14. ఉపాసకస్యసుతరాం పక్వచిత్తస్య యోగినః।
ఈశ్వరానుగ్రహాత్ప్రోక్తా నాడీద్వారోత్తమాగతిః॥

ఉపాసకుఁడును మిగులఁ బరిపాకము నొందిన చిత్తముగలవాఁడునైన యోగికీశ్వరానుగ్రహముచే సుషుమ్నానాడిమూలకముగ యుత్తమగతి లభింపుచున్నది.

15. సర్వేషు కామచారోఽస్య లోకేషు పరికీర్తితః।
ఇచ్ఛయాఽనేకదేహానాం గ్రహణంచాప్యనుగ్రహః॥

వీనికి సర్వలోకములయందు ఇష్టమువచ్చినటుల సంచరించుటయు, కోరికననుసరించి దేహములను గ్రహించుశక్తియు లోకానుగ్రహశక్తియు గలుగును.

16. కైలాసం కేపిముక్తానాం లోకమాహుర్మనీషిణః।
ఏకేవదంతి వైకుంఠం పరేత్వాదిత్యమండలం॥

విద్వాంసులు ముక్తులు వసించులోకమును కైలాసమని కొందఱు, వైకుంఠమని మఱికొందఱు, మఱికొందఱు సూర్యమండలమనియుఁ జెప్పుచున్నారు.

17. ముక్తలోకాశ్చ తేసర్వే విద్వన్ భూమ్యాది లోకవత్।
చిత్రవైభవయాశక్త్యా స్వరూపే పరికల్పితాః॥

ఓయీ విద్వాంసుఁడా! భూలోకము మున్నగులోకములవలె యీ ముక్తలోకము లన్నియు ఆత్మయొక్క యాశ్చర్యమైనదియు చిత్రమైనదియునగు వైభవముగల శక్తిచే నాత్మరూపమునందే కల్పింపఁబడినవి.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జీవన్ముక్తి విచారోనామ చతుర్దశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు శ్రీరమణ శిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన గ్రంథమున జీవన్ముక్తి విచారమను పదునాలుగవ అధ్యాయము.

పంచదశోఽధ్యాయః.

శ్రవణ మనన నిదిధ్యాసన నిరూపణం.

1. శ్రవణంనామకింనాథ మననం నామకింమతం।
కింవా మునికులశ్రేష్ఠ నిదిధ్యాసనముచ్యతే॥

పదునైదవ అధ్యాయము.

ఓప్రభో! శ్రవణమన నేమి? మననమనిన యభిప్రాయమేమి? మునులగుంపులో శ్రేష్ఠుఁడా! నిదిధ్యాసనమన నేమని చెప్పబడుచున్నది?

2. ఇత్యేవం భగవాన్పృష్టో మయాబ్రహ్మవిదాంవరః।
ద్వావింశేదివసేప్రాత రబ్రవీచ్ఛిష్యసంసది॥

ఇవ్విధమున నేనడుగగ నా బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడగు భగవంతుడైన రమణఋషి ఇరువది రెండవదినమున శిష్యులయొక్క సభ యం దివ్విధముగఁ జెప్పెను.

3. వేదశీర్షస్థవాక్యానా మర్థవ్యాఖ్యానపూర్వకం।
ఆచార్యాచ్ఛ్రవణం కేచి చ్ఛ్రవణం పరిచక్షతే॥

అర్థము వెల్లడియగునటుల వేదాంతవాక్యముల నాచార్యునివలన వినుటను శ్రవణమని కొందఱు జెప్పెదరు.

4. అపరేశ్రవణంప్రాహు రాచార్యాద్విదితాత్మనః।
గిరాంభాషామయీనాంచ స్వరూపంబోధయంతియాః॥

మఱికొందఱు ఆత్మరూపమునుఁ దెలుపునవియు తమయొక్క భాషలలోఁ జేరినవియగు మాటలను కూడ ఆత్మను దెలిసిన యాచార్యునివలన వినుటను శ్రవణమని చెప్పుచున్నారు.

• 5. శ్రుత్వా వేదాంతవాక్యాని నిజవాక్యానివాగురోః।
జన్మాంతరీయ పుణ్యేన జ్ఞాత్వావోభయమంతరా॥

గురువువలన వేదాంతవాక్యములను, స్వంతవాక్యములనుగాని విని పూర్వజన్మ పుణ్యముచే ఉభయము వినా తెలిసికొనిగాని,

6. అహంప్రత్యయమూలంత్వం శరీరాదేర్విలక్షణః।
ఇతీదం శ్రవణంచిత్తాచ్ఛ్రవణం వస్తుతోభవేత్॥

"నేను" అనువృత్తికి మూలమగు వాఁడవు నీవు శరీరము మున్నగు వానికంటె విలక్షణుఁడవు యను చిత్తవృత్తినుంచి గలిగిన యీ శ్రవణమే శ్రవణమగును.

7. వదంతి మననం కేచిత్ శాస్త్రార్థస్య విచారణం।
వస్తుతో మననంతాత స్వరూపస్యవిచారణం॥

కొందఱు శాస్త్రార్థమును విచారించుట మననమని చెప్పుచు న్నారు. ఓ తండ్రీ! నిజముగ ఆత్మరూపమును విచారించుటయే మననము.

8. విపర్యాసేనరహితం సంశయేనచమానద।
కైశ్చిద్బ్రహ్మాత్మవిజ్ఞానం నిదిధ్యాసనముచ్యతే॥

ఓయీ గౌరవశాలీ! వైపరీత్యము లేనిదై సంశయమునుండి తొలగి నదియు నగు బ్రహ్మమే ఆత్మస్వరూపమను విజ్ఞానమును కొందఱు నిది ధ్యాసనమనుచున్నారు.

9. విపర్యాసేనరహితం సంశయేనచయద్యపి।
శాస్త్రీయమైక్య విజ్ఞానం కేవలం నానుభూతయే॥

విపరీతభావమునుండి తొలగినదియు సంశయము లేనిదియునైనను కేవలము శాస్త్రముచే గలిగిన జీవేశ్వరైక్యజ్ఞానము అనుభవమునకురాదు.

10. సంశయశ్చవిపర్యాసః నివార్యేతే ఉభావపి ।
అనుభూత్యైవ వాసిష్ఠ నశాస్త్ర శతైరపి॥

సంశయమున్ను విపరీత భావనయున్ను రెండును, ఓయీ వాసిష్ఠుఁడా! అనుభవముచేతనే బోగొట్టబడుచున్నవి. నూఱు శాస్త్రములచేనైనను దొలగవు.

11. శాస్త్రం శ్రద్ధావతో హంతి సంశయంచవిపర్యయం।
శ్రద్ధాయాః కించిదూనత్వే పునరభ్యుదయ స్తయోః॥

శ్రద్ధగలవానికి శాస్త్రమును గుఱించి వేఱగు సంశయమును విపరీత భావనయును గలుగవు; గాని ఆ శ్రద్ధ కొంచెము తగ్గినయెడల సంశయము విపరీతభావనయు మఱల కలుగును.

12. మూలచ్ఛేదస్తువాసిష్ఠ స్వరూపానుభవేతయోః।
స్వరూపే సంస్థితి స్తస్మాత్ నిదిధ్యాసనముచ్యతే॥

ఓయీ వాసిష్ఠుఁడా! ఆత్మరూపానుభవమునందే ఆసంశయ విపర్యాసములయొక్క వేరుకు నాశము కలుగును. అందుచే నాత్మ రూపమున నిలుచుటనిదిధ్యాసనమని చెప్పఁబడుచున్నది.

13. బహిస్సంచరతస్తాత స్వరూపేసంస్థితింవినా।
అపరోక్షో భవేన్నోధః నశాస్త్రశతచర్చయా॥

ఆత్మరూపమున నిలకడఁజెందక వెలుపల మెలగుచున్నవానికి యో తండ్రీ! నూఱు శాస్త్రములఁ జర్చించినను ప్రత్యక్షజ్ఞానము గలుగదు.

14. స్వరూపసంస్థితిస్స్యాచ్చేత్ సహజాకుండినర్షభ!
సాముక్తిస్సాపరానిష్ఠా ససాక్షాత్కార ఈరితః॥

ఓయి కుండిన శ్రేష్ఠుఁడా! సహజమైన ఆత్మరూపమున నిలకడ గలిగినట్లాయెనా యదియె ముక్తి; అదియె నిలకడ; అదియె సాక్షాత్కార మని చెప్పఁబడుచున్నది.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
శ్రవణమనన నిదిధ్యాసననిరూపణంనామ
పంచదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీ రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున శ్రవణమనననిదిధ్యాసన
నిరూపణమను పదునైదవ అధ్యాయము.

షోడశోధ్యాయః.

భ క్తి వి చా రః.

1. అథభక్తింసముద్దిశ్య పృష్టఃపురుషసత్తమః।
అభాషతమహాభాగో భగవాన్రమణోమునిః॥

పదునాఱవ అధ్యాయము.

పిమ్మట భక్తినియుద్దేశించి యడుగబడినవాఁడై పురుషశ్రేష్ఠుఁడును గొప్ప మహిమగలవాఁడును భగవంతుడు నగు రమణఋషి పలికెను.

2. ఆత్మాప్రియస్సమస్తస్య ప్రియంనేతరదాత్మనః।
అచ్ఛిన్నాతైలధారావ ప్రీతిఃభక్తిరుదాహృతా॥

ఆత్మ అందఱికిని యిష్టమైనది. ఆత్మకంటె ఇష్టమైనది వేఱొద్దియును లేదు. ఎడతెగనిదై తైలధారంబోలు ప్రీతియె భక్తియని చెప్పబడినది.

3. అభిన్నంస్వాత్మతఃప్రీత్యా విజానాతీశ్వరంకవిః।
జానన్నప్యపరోభిన్నం లీనఆత్మనితిష్ఠతి॥

విద్వాంసుడీశ్వరుని తన యాత్మకంటె వేఱుగ యుండనివానినిగ ప్రీతిచేఁ దెలిసికొనుచున్నాడు. మఱియొకడు భేదముఁ జెందినవానినిగఁ దెలిసికొనుచున్నవాఁడైనను ఈశ్వరభక్తిచేఁ ఆత్మయందు లీనుఁడుగ నున్నాడు.

4. వహంతీతైలధారావద్యాప్రీతిఃపరమేశ్వరే।
అనిచ్ఛతోపిసాబుద్ధిం స్వరూపంనయతిధ్రువం॥

ఏ ప్రీతి పరమేశ్వరునియందు తైలధారవలె ప్రవహింపుచున్నదో యా ప్రీతి కోరనివానియొక్క బుద్ధినికూడ యాత్మరూపమును నిజముగ పొందింపుచున్నది.

5. పరిచ్ఛిన్నంయదాత్మానం స్వల్పజ్ఞంచాపిమన్యతే।
భక్తోవిషయ*రూపేణ తదాక్లేశనివృత్తయే॥

భక్తుఁడాత్మను స్వల్పజ్ఞునిగాను పరిచ్ఛిన్నునిగాను ఎప్పుడు తలచుచున్నాడో అప్పుడు క్లేశముల నివృత్తికొఱకు లక్ష్యరూపముగా— (ఉత్తరశ్లోకముతో నన్వయము.)

6. వ్యాపకంపరమంవస్తు భజతేదేవతాధియా।
భజంశ్చదేవతాబుద్ధ్యా తదేవాంతేసమశ్నుతే॥

సర్వప్రపంచమును వ్యాపించినదగు ఉత్తమవస్తువును దేవతాబుద్ధిచే సేవింపుచున్నాడు. దేవతయను బుద్ధిచే సేవించుచున్నవాడై కడపట ఆ వస్తువునే బొందుచున్నాడు.

7. దేవతాయానరశ్రేష్ఠ నామరూపప్రకల్పనాత్।
తాభ్యాంతునామరూపాభ్యాం నామరూపేవిజేష్యతి॥

ఓ పురుషశ్రేష్ఠుఁడా! దేవతకు నామరూపములను కల్పించుట

---

* విషయి అని పాఠాంతరము.

వలన యీ నామరూపములచేతనే ప్రాపంచిక నామరూపములను జయింపగలఁడు.

8. భక్త్యాతుపరిపూర్ణాయా మలంశ్రవణమేకదా।
జ్ఞానాయపరిపూర్ణాయ తదాభక్తిఃప్రకల్పతే॥

భక్తిపరిపూర్ణమగుచుండగా వినికిడి యొకసారియె చాలును. పరిపూర్ణజ్ఞానమునకై భక్తి అప్పుడు సాధనమగుచున్నది.

9. ధారావ్యపేతాయాభక్తి స్సావిచ్ఛిన్నేతికీర్త్యతే।
భక్తేఃపరస్యాస్సాహేతు ర్భవతీతివినిర్ణయః॥

ఏ భక్తి ధారలేనిదో యది విచ్ఛిన్న భక్తియని చెప్పబడుచున్నది. విచ్ఛిన్నభక్తి పూర్ణభక్తికి కారణమగును.

10. కామాయభక్తింకుర్వాణః కామంప్రాప్యాప్యనిర్వృతః।
శాశ్వతాయసుఖాయాంతే భజతేపునరీశ్వరం॥

కోరికకై భక్తి నభ్యసించినవాఁడై కోరికను బొందియు తృప్తి బొందనివాఁడై కడపట శాశ్వతసుఖము నొందుటకు మఱల నీశ్వరుని సేవించుచున్నాఁడు.

11. భక్తిఃకామసమేతాపి కామాప్త్యానివర్తతే।
శ్రద్ధావృద్ధాపరేపుంసి భూయఏవాభివర్ధతే॥

భక్తి కోరికలతో గూడినదైనను కోరికలు సిద్ధించినవెనుక మఱలదు. పరమపురుషునియందు వృద్ధిఁజెందిన శ్రద్ధ యప్పుడు మఱల వృద్ధిఁ జెందును.

12. వర్ధమానాచసాభక్తిః కాలేపూర్ణాభవిష్యతి।
పూర్ణయాపరయాభక్త్యా జ్ఞానేనేవభవంతరేత్॥

ఆ భక్తి వృద్ధిఁజెందుచున్నదై సమయమున నిండినదిగఁ గాగలదు. నిండినదగు ఉత్తమమైన భక్తిచేత జ్ఞానముచేతవలె సంసారమును పురుషుఁడు దాటును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
భక్తివిచారోనామ షోడశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు శ్రీ రమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన గ్రంథమున భక్తివిచారమను పదునాఱవ అధ్యాయము.

సప్తదశోధ్యాయః.

జ్ఞానప్రాప్తి విచారః.

1. పంచవింశేతుదివసే వైదర్భోవిదుషాంవరః ।
ప్రశ్రయావనతోభూత్వా మునింభూయోపిపృష్టవాన్ ॥

పదునేడవ అధ్యాయము

ఇరువదియైదవదినమున విద్వచ్ఛ్రేష్ఠుఁడగు వైదర్భుఁడు అడకువచే వంగినవాఁడై మునిని తిరుగ ప్రశ్నించెను.

వైదర్భ ఉవాచ.

2. క్రమేణాయాతికింజ్ఞానం కించిత్కించిద్దినేదినే ।
ఏకస్మిన్నేవకాలే కిం పూర్ణమాభాతిభానువత్ ॥

వైదర్భుని వాక్యము.

ప్రతిదినమున కొంచెము కొంచెము క్రమముగ జ్ఞానము గలుగుచున్నదా, లేక యొకే సమయమున నిండినదై సూర్యునివలె వెలుగుచున్నదా?

భగవానువాచ.

3. క్రమేణాయాతినజ్ఞానం కించిత్కించిద్దినేదినే।
అభ్యాసపరిపాకేన భాసతేపూర్ణమేకదా॥

భగవంతుని వాక్యము.

ప్రతిదినమున క్రమముగ జ్ఞానము కొంచెము కొంచెముగఁ గలుగను. అది అభ్యాసముయొక్క పరిపాకముచే పూర్ణమై యొకప్పుడే ప్రకాశింపుచున్నది.

వైదర్భ ఉవాచ.

4. అభ్యాసకాలేభగవన్ వృత్తిరంతర్బహిస్తథా।
యాతాయాతం ప్రకుర్వాణా యాతేకింజ్ఞానముచ్యతే॥

వైదర్భుని వాక్యము.

ఓ భగవంతుఁడా! వ్యాపారము (ఆత్మవృత్తి) యభ్యాసకాలమున లోపలికి బయటికి బోవుచు వచ్చుచునున్నది; ఈ యాతాయాతముగ నుండువృత్తి జ్ఞానమని చెప్పబడునా?

భగవానువాచ.

5. అంతర్యాతామతిర్విద్వన్ బహిరాయాతిచేత్పునః।
అభ్యాసమేవతామాహుః జ్ఞానంహ్యనుభవోచ్యతః॥

భగవంతుని వాక్యము.

ఓ విద్వాంసుఁడా! లోపలప్రవేశించిన బుద్ధి మఱల వెలుపల వచ్చుచున్నదాయెనా దాని నభ్యాసముగనే జెప్పుదురు. జ్ఞానని యనుభవమే జ్ఞానమనిఁ జెప్పబడుచున్నది.

వైదర్భ ఉవాచ.

6. జ్ఞానస్యమునిశార్దూల భూమికాఃకాశ్చిదీరితాః।
శాస్త్రేషువిదుషాంశ్రేష్ఠైః కథంతాసాంసమన్వయః॥

వైదర్భ్యుని వాక్యము.

ఓ మునిశ్రేష్ఠుఁడా ! విద్వచ్ఛ్రేష్ఠులు శాస్త్రములయందు జ్ఞానమునకుఁ గొన్ని తారతమ్యములను జెప్పిరి. వానియొక్క చేరిక (సమన్వయము) ఎటుల ?

భగవానువాచ.

7. శాస్త్రోక్తాభూమికాస్సర్వాః భవంతిపరబుద్ధిగాః।
ముక్తిభేదాఇవప్రాజ్ఞ జ్ఞానమేకంప్రజానతాం॥

భగవంతుని వాక్యము.

ముక్తిభేదములవలనే శాస్త్రమునందు జెప్పిన జ్ఞానముయొక్క తారతమ్యములు పరబుద్ధికిమాత్రము గోచరించును. వస్తుతః జ్ఞానుల జ్ఞానమొక్కటియే.

8. చర్యాందేహేంద్రియాదీనాం వీక్ష్యారబ్ధానుసారిణీం।
కల్పయంతిపరేభూమీ స్తారతమ్యంనవస్తుతః॥

ప్రారబ్ధమునను సరించినది అయిన దేహము ఇంద్రియము మున్నగు వానియొక్క నడవడినిజూచి, ఇతరులు జ్ఞానమునకు భేదములను ఏర్పఱచుచున్నారు. వస్తురూపమున నిజముగ జ్ఞానమునకు హెచ్చుతక్కువలు లేవు.

వైదర్భ ఉవాచ.

9. ప్రజ్ఞానమేకదాసిద్ధం సర్వాజ్ఞాననిబర్హణం।
తిరోధత్తేకిమజ్ఞానా త్సంగాదంకురితాత్పునః॥

వైదర్భని వాక్యము.

సకలములగు అజ్ఞానములఁ బోగొట్టునదియైన గొప్ప జ్ఞానము ఒకప్పుడు కలిగినదై సంగముచేఁ గలిగిన యజ్ఞానముచే మఱల మఱుఁగగు చున్నదా ?

భగవానువాచ.

10. అజ్ఞానస్య ప్రతిద్వంద్వి నపరాభూయ తేపునః
ప్రజ్ఞానమేకదాసిద్ధం భరద్వాజకులోద్భవ॥

భగవంతుని వాక్యము.

ఓ భారద్వాజుఁడా! అజ్ఞానమును యణఁగద్రొక్కినదై యొకప్పుడు గలిగిన జ్ఞానము మఱలఁదిరస్కరింపఁబడదు. (అనగా తొలగదు).

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానప్రాప్తి విచారోనామ సప్తదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానప్రాప్తివిచారమను
పదునేడవ అధ్యాయము.

అష్టాదశోధ్యాయః.

సి ద్ధ మ హి మా ను కీ ర్త న ం.

1. వరపరాశరగోత్రసముద్భవం, వసుమతీసురసంఘయశస్కరం
విమలసుందరపండితనందనం, కమలపత్రవిశాలవిలోచనం॥

పదునెనిమిదవ అధ్యాయము

శ్రేష్ఠమగు పరాశరగోత్రమందుద్భవించిన వాఁడును, బ్రాహ్మ
సంఘమునకు కీర్తిదెచ్చినవాఁడును, నిర్మలుఁడైన సుందరపండిత
కొమారుఁడును, తామర రేకులవలె విశాలములగు కన్నులుగలవాఁడు;

2. అరుణశైలగతాశ్రమవాసినం
పరమహంసమనంజనమచ్యుతం ।
కరుణయాదధతంవ్యవహారితాం
సతతమాత్మనిసంస్థితిమక్షరే ॥

అరుణశైలమందలి యాశ్రమమున వసించువాడును, పరమహం
డును, నిష్కళంకుడును నిష్ఠనుండి జారనివాఁడును, దయచే మౌన
వదలి మాటలాడు వాఁడును, ఎప్పుడు నాశరహితమగు యాత్మయం
దెల్లప్పుడు నిలకడఁ జెందిన వాఁడును;

3. అఖిలసంశయవారణ భాషణం
భ్రమమదద్విరదాంకుశవీక్షణం ।
అవిరతంపరసౌఖ్యకృతోద్యమం
నిజతనూవిషయేష్వలసాలసం ॥

సకల సంశయములఁ దొలగఁద్రోయు మాటలు గలవాఁడు,
భ్రమయను మదగజమునకు అంకుశముబోలు చూపుగలవాఁడును, ఎ
డును ఇతరుల సుఖమునకు ప్రయత్న మొనర్చువాఁడును, తనయొక
శరీరవిషయములందు మిగుల యలసుఁడును;

4. పరిణతామ్రఫలప్రభవిగ్రహం
చలతరేంద్రియనిగ్రహసగ్రహం ।
అమృతచిద్ఘనవల్లిపరిగ్రహం
మితవచోరచితాగమసంగ్రహం ॥

పండినమామిడిపండుయొక్క కాంతివంటి కాంతిగల శరీరముగ

వాఁడును, మిగుల చరించు ఇంద్రియములను లోఁబఱచుకొను శక్తిగల వాఁడును, నాశరహితమగుజ్ఞానము అను గొప్పదగు వల్లీ నాయికను స్వీకరించినవాఁడును, మితములయిన మాటలచే శాస్త్రసంగ్రహమును గల్పించువాఁడును;

5. అమలదీప్తతరాత్మమరీచిభిః
నిజకరై రివపంకజబాంధవం।
పదజుషాంజడభావమనేహసా
పరిహరంతమనంతగుణాకరం॥

తనకిరణములచేత సూర్యునివలె నిర్మలములై మిగుల ప్రకాశించు ఆత్మతేజస్సులచే పదంబుల నాశ్రయించినవారియొక్క జడభావమును కాలక్రమముగ బోఁగొట్టుచున్నవాఁడును, యనంతగుణంబుల కునికిపట్టగువాఁడును;

6. మృదుతమంవచనేదృశిశీతలం
వికసితంవదనేసరసీరుహే।
మనసిశూన్యమహశ్శశిసన్నిభే
హృదిలసంతమనంతఇవారుణం॥

మృదువులగు మాటలుగలవాఁడును, చల్లని చూపులు గలవాఁడును, వికసించిన ముఖపద్మము గలవాఁడును పగటిచంద్రునివలె శూన్యంబగు మానసము గలవాఁడును, ఆకాశమునందు సూర్యునివలె హృదయమునందు నిష్ఠితుండై ప్రకాశించువాఁడును;

7. అదయమాత్మతనౌకఠినంవ్రతే
పరుషచిత్తమలంవిషయవ్రజే।
ఋషిమగోషమపేతమనోరథం
ధృతమదంఘన చిల్లహరీవశాత్॥

తనశరీరమునందభిమానములేనివాఁడును, కఠినమగు నియమము గల

వాఁడును, స్రక్చందనాది భోగములందు అపేక్షలేని చిత్తముగా వాఁడును, కోపము లేనివాఁడును, కోరికలు గోరనివాఁడును, గొప్పదగు జ్ఞానప్రవాహమున కధీనుఁడగుటచేత మైమఱచినవాఁడును ;

8. విగతమోహమలోభమభావనం
శమితమత్సరముత్సవినంసదా ।
భవమహోదధి తారణకర్మణి
ప్రతిఫలేఽవినైవసదోద్యతం॥

మోహము లేనివాఁడును, లోభము లేనివాఁడును, తలంపులు లేని వాఁడును, మాత్సర్యము లేనివాఁడును, ఎల్లప్పుడు సంతోషము గలవాఁడును, ప్రతిఫలము లేకనే యెప్పుడును భక్తులను సంసారమను సముద్రమును తరింపజేయుటయందు ప్రయత్నించువాఁడును ;

9. మాతామమేతినగరాజసుతోరుపీఠం
నాగాననేభజతియాహిపితామమేతి।
అంకంహరస్యసమవాప్యశిరస్యనేన
సంచుంబితస్యగిరిరంధ్రకృతోవిభూతిం॥

విఘ్నేశ్వరుఁడు తల్లి నాదియని పార్వతియొక్క అంకపీఠమును చేరియుండగ, తండ్రి నావాఁడు నీవు పొమ్మని యీశ్వరుని యంక మాశ్రయించిన వాఁడును, ఈశ్వరునిచే శిరస్సున ముద్దు బెట్టుకొనబడినవాఁడునగు కుమారస్వామి యొక్క అంశభూతుఁడును ;

10. వేదాదిపాకదమనోత్తరకచ్ఛపేశైః
యుక్తైర్ధరాధరసుషుప్త్యమరేశ్వరైశ్చ।
సూత్మ్యాత్మ్యతాయుగమ్యతేనసహప్రణత్యా
సంపన్నశబ్దపటలస్యరహస్యమర్థం॥

1. వేదాది అనగా వేదమునకాదియగు ప్రణవము ఓం

2. పాకదమన అనగా ఇంద్రబీజ ల కారము నకు ఉత్తరము అనగా ప్రక్కనిదగు. వ

3. కచ్ఛపేశం అనగా కూర్మబీజమగు చ

4. ధరాధర అనగా పర్వతబీజ ద కారము సుషుప్తిఅనగా నిద్రాబీజ భ కారము అమరేశ్వర అనగా రుద్రబీజ ఉ కారము ఈ మూడును కలిసినదైన ద్భు

5. సూక్ష్మామృతా అనగా ఏ కారముతో గూడిన అమృతము అనగా నమృతబీజ వ కారము (అనగా) వే

6. ప్రణుతి, నమస్కారము నమః

అను వీనిచే నేర్పడిన శబ్దపటలమునకు అనగా మంత్రమునకు రహస్యార్థమైనవాఁడును [''ఓం వచద్భువేనమః'' అను స్కందమహామంత్రముచే నుపాసింపదగినవాఁడని తాత్పర్యము].

11. దండంవినైవయతినంబతదండపాణిం
దుఃఖాబ్ధితారకమరింబతతారకస్య।
త్యక్త్వాభవంభవమహోసతతంభజంతం
హంసంతథాపిగతమానసనంగరాగం॥

దండము లేని యతియయ్యు దండపాణియు (ఇది ఆశ్చర్యము), దుఃఖసముద్రమునకు తారకుఁడు (దాటించువాఁడు) అయినను తారకునికి

శత్రువును (కుమారుడు), సంసారమును వదలి యెప్పుడును ఈశ్వరుని సేవించువాడును (అనగా భవమును వదలియు భవుని సేవించువాడును), హంసయైనను మానససరోవరమున అనురాగము లేనివాడును, (అనగా మనస్సంబంధమగు యనురాగము లేనివాడును);

12. ధీరత్వసంపదిసువర్ణగిరేరనూనం
వారాన్నిధేరధికమేవగభీరతాయాం।
క్షాంతౌజయంతమచలామఖిలస్యధాత్రీం
దాంతౌనిదర్శనమశాంతికథాదవిష్టం॥

ధైర్యమున మేరువుకంటె తగ్గనివాడును, గాంభీర్యమున సముద్రముకంటె నధికుడును, ఓర్పునందు భూమిని జయించినవాడును, అంతరింద్రియ నిగ్రహమున యుదాహరణమును, శాంతిగలవాడును;

13. నీలారవిందసుహృదాసదృశంప్రసాదే
తుల్యంతథామహసితోయజబాంధవేన।
బ్రాహ్మ్యాంస్థితౌతుపితరంవటమూలవాసం
సంస్మారయంతమచలంతమనూదితంమే॥

చల్లదనమున చంద్రుని బోలువాడును, ప్రకాశమున సూర్యుని బోలువాడును, బ్రాహ్మీస్థితియందు వటమూలవాసియగు దక్షిణామూర్తిని తలపింపజేయువాడును, యచలుడును, నాకు తరువాత నుదయించినవాడును;

14. యస్యాధునాపి రమణీరమణీయభావా
గీర్వాణలోకపృతనాశుభవృత్తిరూపా।
సంశోభతేశిరసినాపిమనోజగంధ
స్తత్త్వాదృశంగృహిణమప్యధిపంయతీనాం॥

ఎవనియొక్క శిరస్సున ఇప్పటికిని రమణీయవృత్తియనెడు దేవసేన

(రమణి) యున్నదో, ఉండినను మన్మథవాసనయు లేదో అట్టి గృహస్థుఁడైనను యతులలో గొప్పవాఁడును;

15. వందారులోకవరదంనరదంతినోపి
మంత్రేశ్వరస్యమహతో గురుతాంవహంతం।
మందారవృక్షమివసర్వజనస్యపాద
చ్ఛాయాంశ్రితస్యపరితాపమపాహరంతం॥

భక్తజనవరదుఁడును, నరదంతి నామయుతుఁడగు మంత్రేశ్వరునికి (గణపతియను మంత్రశాస్త్రవేత్తకు) గురువును, పాదములనీడ నాశ్రయించిన ఎల్లరకు పారిజాతమువలె తాపముఁ బోగొట్టువాఁడును;

16. యస్తంత్రవార్త్తికమనేకవిచిత్రయుక్తి
సంశోభితంనిగమజీవనమాతతాన।
భట్టస్యతస్యబుధసంహతిసంస్తుతస్య
వేషాంతరంతునిగమాంతవచోవిచారి॥

ఎవఁడు వేదములకాధారమగు యనేక విచిత్రయుక్తులచేఁ బ్రకాశించు తంత్రవార్త్తిక మొనర్చెనో యా పండిత సన్నుతుఁడగు భట్టపాదుని యొక్క మాఱువేషము అగువాఁడును, వేదాంతవచనముల విచారించువాఁడును;

17. వేదశీర్షచయసారసంగ్రహం
పంచరత్నమరుణాచలస్యయః।
గుప్తమల్పమపిసర్వతోముఖం
సూత్రభూతమతనోదిమంగురుం॥

ఎవఁడు వేదాంతసారముయొక్క చేరికయగునదియు, మఱుగుచేయబడి యల్పముగ నుండినను అంతట వ్యాపించునదియగు అరుణాచల పంచరత్నమును సూత్రప్రాయముగ నొనర్చెనో యాగురుఁడును;

18. దేవవాచిసుతరామశిక్షితం
కావ్యగంధరహితంచయద్యపి।
గ్రంథకర్మణితథాపిసంస్ఫుర
ద్భాషితానుచరభావసంచయం॥

సంస్కృతమును బాగుగ నభ్యసింపనివాఁడైనను, కావ్యగంధము లేనివాఁడైనను గ్రంథకార్యమునవచనములకు వెనుక నడుచు భావముల పుష్టిగల వాఁడును;

19. లోకమాతృకుచదుగ్ధపాయిన
శ్శంకరస్తవకృతోమహాకవేః।
ద్రావిడద్విజశిశోర్నటద్గిరః
భూమికాంతరమపారమేధసం॥

లోకమాతయొక్క స్తన్యమును ద్రాగినవాఁడై శంకరస్తుతి నొనర్చిన మహాకవియు, ద్రావిడబ్రాహ్మణశిశువును, నాట్యమాడుచున్న వాక్కులుగలవాఁడగు సంబంధమూర్తి యొక్కమాఱు వేషమును, అపారబుద్ధిగల వాఁడును;

20. భూతలేత్విహతృతీయముద్భవం
క్రౌంచభూమిధరరంధ్రకారిణః।
బ్రహ్మనిష్ఠితదశాప్రదర్శనాత్
యుక్తివాదతిమిరస్యశాంతయే॥

బ్రహ్మనిష్ఠగలవారియొక్క స్థితిని కనుబఱచి, యుక్తివాదమను చీకటిని పోగొట్టుటకై జనించిన కుమారునియొక్క మూడవ యవతారమును;

21. కుంభయోనిముఖమౌనిపూజితే
ద్రావిడేవచసివిశ్రుతంకవిం।

దృష్టవంతమజరంపరంమహః
కేవలంధిషణయాగురుంవినా॥

అగస్త్యుఁడు మున్నగు ఋషులచేత బూజింపబడిన ద్రావిడభాషయందు ప్రసిద్ధకవియు, గురువులేక కేవలముబుద్ధిచే నాశరహితమగు మాయకంటె పరంబగు తేజస్సును చూచినవాఁడును;

22. బాలకేపిజడగోపకేపివా, వానరేపిశునివాఖలేపివా।
పండితేపిపదసంశ్రితేపివా, పక్షపాతరహితంసమేక్షణం॥

బాలునియందును, జడునియందును, గొల్లవానియందును, వానరమందును, కుక్కయందును, దుర్జనునియందును, పండితునియందును, ఆశ్రితునియందును పక్షపాతము లేనివాఁడై సమమగు చూపుగలవాఁడును;

23. శక్తిమంతమపిశాంతిసంయుతం
భక్తిమంతమపిభేదవర్జితం।
వీతరాగమపిలోకవత్సలం
దేవతాంశమపినమ్రచేష్టితం॥

శక్తిగలవాడయ్యును శాంతికలవాడును, భక్తిగలవాఁడయ్యును భేదము లేనివాఁడును, అనురాగము లేనివాఁడైనను లోకమునందు వాత్సల్యము గలవాడును, దివ్యాంశముగలవాఁడైనను అణకువజెందిన నడవడి గలవాఁడును;

24. ఏషయామిపితురంతికంమమా
న్వేషణంతునవిధీయతామితి।
సంవిలిఖ్యగృహతోవినిర్గతం
శోణశైలచరణంసమాగతం॥

నేను తండ్రియగు ఈశ్వరుని సన్నిధానమున కేగెదను, నన్ను వెదుకవద్దని జాబువ్రాసి ఇంటనుండి బయలువెడలి యరుణగిరి జేరినవాడును;

25. ఈదృశం గుణగణైరభిరామం
ప్రశ్రయేణ రమణం భగవంతం ।
సిద్ధలోకమహిమానమపారం
పృష్టవానమృతనాథయతీంద్రః ॥

ఈలాటివాఁడును, గుణముల యొక్క గుంపుచే మనోహరుఁడును యగు రమణభగవంతుని అపారంబగు సిద్ధలోకమహిమను గుఱించి అమృతనాథయతీంద్రుఁ డడిగెను.

26. ఆహతం స భగవాననగవాసీ
సిద్ధలోకమహిమా తు దురూహః ।
తే శివేన సదృశాః శివరూపా
శ్శక్నువంతి చ వరాణ్యపి దాతుం ॥

అరుణగిరియందుండు రమణభగవంతుఁ డమృతనాథయతికి సిద్ధుల మహిమ ఊహింపనలవిగానిదియు శివునితో సమానులును శివరూపులు నయి వరముల నిచ్చుటకుగూడ సమర్థులగుచున్నారనియును వచించెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీరమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే సిద్ధమహిమానుకీర్తనం నామ
అష్టాదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
రమణశిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున సిద్ధమహిమానుకీర్తనమను
పదునెనిమిదవ అధ్యాయము.

శ్రీరమణార్పణమస్తు.

శ్రీ రమణాయనమః.

అనుబంధము ౧.

శ్రీ రమణ చత్వారింశత్.

1. కథయా నిజయా కలుషం హరతా
కరుణానిధినాఽరుణశైలజుషా ।
ఖగవాహనభాషితతత్త్వవిదా
వృషవాహన మౌనరహస్యభృతా ॥

తన కథచేతఁ బాపములను హరించువాఁడును, కరుణానిధియు, ఆరుణాచలుని సేవించువాఁడును, గరుడవాహనుఁడగు విష్ణువు భాషితము (అనఁగా భగవద్గీత)యొక్క తత్త్వము నెఱింగినవాఁడును, వృషభవాహనుఁడగు శివుని మౌనరహస్యమును భరించువాఁడును,

2. గణరాణ్ముఖసూరిసభాగురుణా
గుణసంచయరత్నమహోదధినా ।
ఘనగూఢసహస్రకరేణయథా
తనుకంచుకగుప్తమహోమహసా ॥

గణపతి మొదలగు పండితుల సభకు గురువైనవాడును, గుణరత్నసమూహమునకు మహాసముద్రమైనవాఁడును, మబ్బుమాటయిన వేవెలుంగువలె దేహమను కంచుకముచే దాపఁబడిన మహాతేజస్స్వరూపమైనవాఁడును,

3. చతురేణచలేంద్రియనిగ్రహణే
పటునాపరకీయగుణగ్రహణే ।

ఛలవర్జితమౌనసమాధిజుషా
బలతర్జితభీకరకామరుషా ॥

చలించుస్వభావముగల యింద్రియములను లోఁబఱచుకొనుటయందు నేర్పరియు, పరులగుణములను గ్రహించుటయందు సమర్థుఁడును, వంచన యించుకయు లేని మౌనసమాధిం బూనినవాఁడును, భయంకర కామక్రోధములను బలముచే నడఁగఁగొట్టిన వాఁడును,

4. జఠరంసమయేపరిపూరయతా
కఠినంవ్రతమద్రితటేచరతా ।
ఝషకేతనశస్త్రదురాపహృదా
కృషిమాత్మవిబోధవిధాదధతా ॥

తా॥ సమయమునఁ గడుపు నింపుకొను వాఁడును, గొండచేఱియలోఁ గఠినవ్రతమును జరపుకొనువాఁడును, మీనకేతుని (అనఁగా మన్మథుని) శస్త్రములకు అగ్గముగాని హృదయము గలవాఁడును, ఆత్మవిబోధ విధానమునఁ బనిఁగొన్నవాఁడును,

5. భవభీకరవారినిధింతరతా
కరతామరసేనసుపాత్రవతా ।
స్వదృశాధికశీతలకాంతిభృతా
భయమంఘ్రిసరోజజుషాంహరతా ॥

జన్మరూపమైన భయంకరసముద్రమును దాఁటినవాఁడును, కేలుతమ్మియందుఁ జక్కని పాత్రగలవాఁడును, మిక్కిలి చల్లని కాంతి దాలుకు తనచూడ్కిచేఁ జరణకమల సేవకుల భయమునుహరించువాఁడును,

6. నమతామతిభక్తిమతాంనిధినా
ఘనతాపవిధూననసన్నిధినా ।
యతిధర్మతతింపరిపాలయతా
పరితశ్చతమోవినివారయతా ॥

మిక్కుటమగు భక్తితో మ్రొక్కులిడువారి పాలిటి పెన్నిదియైనవాఁడును, సన్నిధి మాత్రమున నెంత దొడ్డ తాపమునైనను బారఁద్రోలువాఁడును, యతిధర్మముల నెల్లఁ బరిపాలించువాఁడును, జుట్టునున్నవారి తమమును జక్కఁగా నివారించువాఁడును,

7. ఫణినాయకవర్ణ్యగుణౌఘభృతా
భణితీః ప్రియసత్యహితా భణతా।
బహుమానవశాదయతా సుఖితా
మవమానతతేరవిదూనవతా॥

పాములరాజు (అనగా ఆదిశేషువు) పొగడఁదగిన గుణసమూహము గలవాఁడును, ప్రియము సత్యము హితము నగు మాటలఁ బలుకువాఁడును, బహుమానవశమున నుబ్బనివాఁడును, అవమానము లెన్ని వచ్చినను గుందనివాఁడును,

8. యతినామధిపేన కుశాగ్రలస
న్మతినా ధృతినాశితచిత్తభువా।
లహరీం ప్రమదస్య సదా వహతా
నిహతాంతరశాత్రవసంహతినా॥

యతులనాయకుఁడును, కుశాగ్రబుద్ధియైనవాఁడును, చిత్తసంభవుని (అనగా మన్మథుని) ధీరతచే నాశ మొనర్చినవాఁడును, ఆనందలహరిని సదా వహించువాఁడును, అంతశ్శత్రుసమూహమును సమయించినవాఁడును,

9. భగవత్పదమన్యజనాసులభం
స్వగుణైరధిగత్య పరం జయతా।
మమ తారహితేన హితేన సతాం
నిహితేన గణప్రభుణా హృదయే॥

ఇతర జనులకు సులభముగాని భగవత్పదమును దనగుణముల చేతc బొంది పరమును జయించినవాcడును, మమతలేనివాcడును సజ్జనము నకు హితుడును, గణపతిచేత హృదయమందు నిలుపుకొనcబడినవాcడును,

10. ధరణీధరజాంకమపిత్యజతా
ధరణీతలవాసితమోధుతయే ।
నరవేషభృతానగరంధ్రకృతా
రమణేనసనాథమిదంభువనం ॥

భూతలవాసుల తమము నెగురcగొట్టుటకై పార్వతియొడిని సైతము వీడినవాcడును, మనుష్యవేషముc దాల్చిన క్రౌంచబిలకారి (క్రౌంచేగుబ్బలిని దూటువోడిచినవాcడు, అనగాc గుమారస్వామి)యునగు శ్రీ రమణునిచేత నీలోకము సనాథమైనది.

11. పరదేశివేషధవళేనవాసస:
శకలేనవేష్టితకటీవిశోభినా ।
వరదేశికేననరవేషధారిణా
శిఖివాహనేనగురుమజ్జగద్భవేత్ ॥

పరదేశివలెc దెల్లని గోచిపేలికను మొలకుcజుట్టి శోభిల్లు వాcడును, శ్రేష్ఠగురువును, మనుష్యవేషముcదాల్చిన మయూరవాహనుcడు అనగాc గుమారస్వామియును అగు శ్రీ రమణునిచేత జగము గురుయుక్త మయ్యెడిని.

12. అతీతగుణజాలాయ
నైష్ఠికబ్రహ్మచారిణే ।
నమోమాయామనుష్యాయ
గురవేతారకారయే॥

గుణసమూహమున కతీతుఁడైనవాఁడును, నైష్ఠికబ్రహ్మచారియు, మ్యాయామనుష్యాకారుఁడును, దారకాసురవైరి, అనగా కుమారస్వామియును అగు గురువునకు నమస్కారము.

13. యానాయాత్ర న కేకినాంకులపతిః
స్నానాయ నస్వర్ణదీ
పానాయ క్షితిభృన్మహేంద్రదుహితు
ర్నస్తన్యదుగ్ధామృతం।
గానాయ ప్రమథేశ్వరాస్సవయసో
నైవాత్ర వీణాభృతో
వాసం శోణగిరౌ కరోషి భగవన్
క్రౌంచాద్రిభేత్తః కుతః॥

ఇచ్చట యానమునకై నెమళులకులపతి లేఁడు; స్నానమునకై స్వర్గనది లేదు; పానమునకై పార్వతీదేవి చనుబాలు అను నమృతము లేదు; గానమునకై సవయస్కులగు వీణాధరులు ప్రమథనాథులు ఇచ్చట లేనే లేరు; మఱి, క్రౌంచగుబ్బలిని దొలిచిన వాఁడా (కుమారస్వామి), భగవంతుఁడా, అరుణాచలమందేల నివసింతువు?

14. ఏకం వక్త్రముమాంకవాసవిరహః
పాణౌ న శక్త్యాయుధం
మర్త్యత్వం న పతాకినీ చ పృతనా
పార్శ్వద్వయే నాకినాం।
వేషోలంపునరేష ముగ్ధనయన
ప్రచ్ఛాదనే భూజుషా
మంతర్ధానముపైషి తారకరిపో
కస్త్వన్యదాయాదతః॥

ఒకే మొగము, పార్వతియొడినుండి వీడ్పాటు, చేతి శక్తియను నాయుధములేమి, మర్త్యజన్మము, పతాకములఁ బూని సేన యిరుప్రక్కల లేమి-ఈవేసము భూలోకవాసుల ముగ్ధనే| మూసివేయుటకుఁ జాలును గాని, యో తారకాసురవైరీ(కుమారస్తన్యదాయాదినుండి యెట్లు నీవంతర్ధానము కాఁగలవు?

15. కేచిద్యోగవిదాంపురస్సర ఇతి
ప్రజ్ఞానిబుద్ధ్యాపరే
సాధుః కశ్చిదితీతరేగురుధియా
కేప్యంఘ్రిపద్మంతవ।
సేవంతేరమణాభిధానమనుజ
క్షేమాయజాతక్షితౌ
ద్విత్రాస్త్వాంగిరిజాంకపీఠనిలయం
జానంతి దేవంగుహం॥

యోగవిదులలో నగ్రేసరుఁడని యొక కొందఱును, ప్ర యను తలంపుతో మఱికొందఱును, యొకానొక సాధువని యితరు గురువని భావించి యెవరో కొందఱును నీపాదపద్మములను సేవిం ఓ రమణనామధారీ,నీవు మానవక్షేమముకొఱకుఁ బుడమియందవతరి యుమాంకపీఠవాసియగు దేవుఁడవే (కుమారస్వామివే) అని యిరు ముర్వురో యెఱుంగుదురు.

16. ఒంకారార్థముపాదిశోభగవతే
వాణీమనోహారిణే
తాతాయాప్యపదేష్టుముద్యతమభూ
త్కించిత్త్వదీయంముఖం।
జ్యేష్ఠస్యాద్యసహోదరస్యగురుతాం
ప్రాప్తోసిధీగౌరవాత్

సుబ్రహ్మణ్యాకనిష్ఠతామపిగత
స్సర్వాధిక స్త్వంగుణైః॥

భగవంతుఁడగు వాణీమనోహరునకు (బ్రహ్మదేవునకు) ఓంకారార్థము నుపదేశించితివి. నీమోము తండ్రికిఁగూడ నించుక యుపదేశింప సమకట్టినదాయెను. బుద్ధిగౌరవమువలన నిప్పుడు అన్నకు గురువైతివి. ఓ సుబ్రహ్మణ్యా, నీవు పిన్నవయ్యును గుణములచేత నందఱికన్న మిన్నవైనాఁడవు.

17. యత్పూర్వం శ్రుతిపారదర్శిధిషణో
ద్వైపాయనోధ్యారుహత్
పశ్చాద్బోధకలావిధూతతిమిర
శ్శంకాపహశ్శంకరః।
తత్సంప్రత్యఖిలావనీతలజుషా
మాచార్యసింహాసనం
దేవత్వాం ప్రతివీక్షతేనరతనో
గీర్వాణసేనాపతే॥

దేనిని మున్ను వేదపారము నెఱుఁగు బుద్ధిగల ద్వైపాయనుఁడు (వ్యాసుఁడు)ను, బిమ్మట బోధకళచేతఁ జిమ్మచీఁకటి నెగఁజిమ్మువాఁడు శంకాపహారియగు శంకరుఁడును అధిరోహించిరో, ఆ యఖిలజగదాచార్య సింహాసనము ఇప్పుడన్ననో ఓ దేవా, మనుష్యదేహమును దాల్చిన యో దేవసేనాపతీ (కుమారస్వామీ), నిన్నుఁగోరి యెదురుచూచుచున్నది.

18. ధర్మేనాశముపాగతే త్రిభువనే
పర్యాకులేపాపతః
ప్రజ్ఞానేపరితోగిరాంపథిముధా
సంచార్యమాణేజనైః।

సద్భావేపరమేశ్వరస్యచపితు
స్సందేహడోలాంగతే
ద్వీపఃకైతవమర్త్యకేకితురగ
త్వామంతరాకస్సతాం॥

ధర్మము పాడగుచుండఁగా, ముల్లోకములును పాపమువలన నల్లాడుచుండఁగాఁ, దండ్రియగుపరమేశ్వరుని సద్భావమే (ఉనికియే) సందేహడోలాగతమగుచుండఁగా, ఓ మాయామర్త్యరూపా, ఓ మయూరవాహనా, సజ్జనమునకు నీవుదక్క మఱి ద్వీపము(శరణ్యము) ఏమిగలదు?

19. వైరాగ్యంతవవిత్తమస్తుకరుణాం
శక్నోషిహాతుంకథం
దూష్యస్తేస్తుసముద్యమఃపితృపద
ధ్యానంచకింతాదృశం।
కామస్తేస్తువిగర్హితోవినమతాం
రక్షాచకింగర్హితా
స్కందచ్ఛద్మమనుష్యకిన్నసమయం
కంచిత్సముద్వీక్షసే॥

వైరాగ్యము నీ సొత్తగునుగాక, కరుణ నెట్లు పారిపుచ్చఁగలవు? పనిబూనుట నీకు దూష్యమగునుగాక, పితృపదధ్యానమును అట్టిదేనా? కామము నీకు నింద్యమగునుగాక. భక్తరక్షణము నింద్యమగునా? ఓ స్కందుఁడా, ఓ మాయామనుష్యుఁడా, యేదేనొక సమయము నెదురు చూచుచు నూరకున్నావా యేమి?

20. దూరంయాహికువాదధర్మవృషతే
నేతఃపరంపంగుతా
దుర్భాగ్యంతేభువనంజహీహిపరితో
వర్ధస్వసంసత్సతాం।

సోదర్యేణసమన్వితోభువమిమాం
ప్రాప్తోగురుగ్రామణీః
శూరాంతఃపురనేత్రవిభ్రమహరో
దేవోభవానీసుతః॥

కువాదమా, దూరముగాఁ బొమ్ము; ధర్మవృషభమా, యిఁక మీఁద నీకుఁ గుంటువలదు; దుర్భ్రాంతీ, పుడమిని వీడుము; సజ్జనులకూట మా, చుట్టును వర్ధిల్లుము; (ఏల యన), శూరాసురుని రాణివాసముల చూడ్కి వేడుకను హరించిన దేవుఁడు పార్వతీపుత్రుఁడు (కుమారస్వామి) గురూత్తముఁడు సోదరునితోఁ గలసికొని యీ భూమిని జేరినాఁడు.

21. జన్మస్థానమవాప్యగుప్తమహామో
యోభేదమాధూతవాగ్
భూతానాంచరతాంపృథగ్విధధియా
మాత్మేవయోభాసతే।
దేహంసర్వమిదంజగచ్చవిభవా
దాక్రమ్యయఃప్రోల్లస
త్యేకస్తంగురుమూర్తిమానమతరే
లంబోదరభ్రాతరం॥

నేననునది పుట్టుచోటును జెంది యెవఁడు భేదము రూపుమాపెనో, చరించు భూతముల నానావిధచేతములం దెవ్వఁడు తాను (ఆత్మ) గా నే వెలుంగునో, దేహమును ఈసర్వజగత్తును విభవమువలన నాక్రమించి యెవ్వఁడు ఒక్కఁడే పరిఢవిల్లునో, ఆ గురుమూర్తిని లంబోదరసోదరునిఁ (గుమారస్వామిని) బ్రార్థింపుమోయి.

22. అంతర్యశ్చబహిర్విధూతతిమిరం
జ్యోతిర్మయంశాశ్వతం

స్థానం ప్రాప్య విరాజతే వినమతా
మజ్ఞానమున్మూలయన్ ।
పశ్యన్విశ్వమపీదముల్లసతి యో
విశ్వస్య పారే పరః
తస్మై శ్రీరమణాయ లోకగురవే
శోకస్య హంత్రే నమః॥

ఎవ్వఁడు లోపలను వెలుపలను దిమిరమును బటాపంచలు గావించిన జ్యోతిర్మయశాశ్వతస్థానమును బొంది భక్తుల యజ్ఞానమును నిర్మూలించుచు విరాజిల్లుచున్నాఁడో, యెవ్వఁడు ఈ విశ్వమును జూచుచున్నను విశ్వముయొక్క పారమునందుఁ బరుఁడై పరిఢవిల్లుచున్నాఁడో, లోకగురువును శోకనాశకుఁడునైన యా శ్రీ రమణునకు నమస్కారము.

23. ప్రసరతాదితః శుభవిలోకితం ।
రమణ తే సకృత్ఫలతు మే కృతం॥

ఓ రమణా, యెప్పుడైన నొకమాఱు నీ శుభవీక్షణ మిటు ప్రసరించుటం జేసి నా పున్నెము ఫలించును గాక!

24. రమణ జన్మినాం మయి భవాన్ గురుః ।
అభిద ఆశయ స్తవ మహానురుః॥

ఓ రమణా, నీవు జీవులకు గురువవోయి. భేదమెఱుఁగని నీ యాశయము (హృదయము) చాల గొప్పది.

25. జగదహం పరః స్ఫురత మే త్రయం ।
సదభిదం గిరా తవ విసంశయం॥

జగము నేను ఈశ్వరుఁడు అను మూడును సత్తునకు (ఉన్న వస్తువునకు) వేఱు గాకుండుట నీ వాక్కువలన నిస్సందేహముగా నాకుఁ దోఁచెడిని.

26. త్వదుపదేశతోగలతిసంవిదా।
మయినిరన్వయా సదహమోర్భిదా॥

నీ యుపదేశమువలన నాయందు వేఱులేని యెఱుకచే సత్తున కును (ఉన్నవస్తువునకును) నేనను దానికిని భేదము జాఱిపోయినది.

27. అహమిమోంతరస్తమమలంహృది।
అనుభవేమభోస్తవకృపాయది॥

నీ కృప యున్నయెడల, నేననుదానిలోపలనున్న యా నిర్మల వస్తువును హృదయమం దనుభవింతుమయ్యా!

28. నకరుణాగుణాస్తవవిదాంపతే।
హృదయతేజసః సహజభైవతే॥

విద్వత్సార్వభౌమా, కరుణ నీకు గుణముకాదు; అది నీహృదయ తేజస్సుయొక్క సహజప్రకాశమే.

29. తవతనుర్జ్వలత్యనఘవిద్యుతా।
తవదృగాతతాలసతిభాస్వతా॥

నీ నెమ్మేను మెఱుమై కనులకు మిఱుమిట్లు గొలుపుచున్నది. నీ నిడుద చూడ్కి కాంతిం దొలుకుచు వెలుగుచున్నది.

30. కబలితంమనస్తవవిభోహృదా।
త్వమసిసంతతంవిలసితోముదా॥

ఓ విభుండా, నీమనము హృదయముచే మ్రింగఁ బడినది. నీ వెల్లపుడును ఆనందమునఁ దేలియాడుచున్నావు.

31. భువనభూపతేర్భగవతఃకృతే।
భవసిపాచకోయమవతాంపతే॥

ఓ యతిపతీ, జగత్ప్రభువైన భగవంతునికొలువున నీవు వంటలవాఁడవై యున్నావు.

32. నరపశూనిమానహామి తాడయన్।
పరశివౌదనంవితను పేపచన్॥

తా॥ ఈ మనుష్యపశువులను అహమునఁ గొట్టి పరమశివుని యన్నము వండుచున్నావు.

33. తిమిరాణిన కేవలంవచోభిః
కరుణాపాంగవిలోకితైశ్చనృణాం।
హృదయే ప్రసరంతిమర్దయంతం
భగవంతం రమణం గురుం నమామి॥

చీకటులను కేవలము వాక్కులచేతనే గాక కరుణాకటాక్ష వీక్షణములచేతను వెడలనడుచుచు మానవుల హృదయమందు వ్యాపించు భగవంతుఁడు గురువును అగు రమణునకు మ్రొక్కెదను.

34. భవజలనిధింగాహంగాహం
చిరాదలసాఽలసాన్
పదజలరుహద్వంద్వద్వీపం
శ్రితాం స్తవసంప్రతి।
రమణభగవన్ కల్యాణానాం
నికేతనపాహినః
సదయదయయాసిక్తైర్భక్తా
నపాంగవిలోకితైః॥

చిరకాలము సంసారసాగరమందు మునిఁగిమునిఁగి డస్సిడస్సి యిప్పుడు నీ పదకమలద్వయమను దీవిగడ్డ నాశ్రయించిన భక్తులమగు మమ్ము ఓ. దయాళూ, ఓ కల్యాణనిలయా, ఓ రమణభగవంతుడా, దయార్ద్రములగు కటాక్షవీక్షణములచే రక్షింపుము.

35. యదినజననీ స్తన్యందద్యా
చ్ఛిశోర్బతకాగతిః

యదిపశుపతిః క్రోధంకుర్యా
త్పశోరవనంకుతః ।
యదిపదజుషామాచార్యత్వం
నిహంసినసంశయం
భ్రమశతపరాభూతాఏతే
తరంతుభవంకథం ॥

తల్లి చేనుబాలియ్యదేని యకటా! బిడ్డగతి యేమి కాఁగలదు? పశుపతి కోపము సేయునేని పశురక్షణ మెవ్వలనఁ జొప్పడును? (అట్లే) ఓ యాచార్యుఁడా, నీవు పదభక్తుల సంశయమును హతమార్పవేని లెక్కలేని భ్రమలకుఁ జిక్కువడి పరువుఁ గోల్పోయిన వీరు జన్మమునుండి కడతేఱుట యెట్లు ఘటిల్లును?

36. విశదహసితే పూర్ణాశాంతిః
సుధాకరసోదరే
స్థిరపృథులయోః పూర్ణాశక్తిః
దృశోరతులార్చిషోః ।
హృదయకమలే నిత్యానిష్ఠా
బహిశ్చరత్విషే
రమణభగవన్ కోవామానీ
సమస్తవభూతలే ॥

అమృతకరునకుఁ (జంద్రునకుఁ) దోఁబుట్టువనఁదగు విమల హాసము నందు నిండు శాంతి (నెలకొన్నది). దీటులేని తేజము కలిగి చలింపని గొప్పకన్నులందు నిండుశక్తి (నెలకొన్నది). వెలికిఁ బ్రసరించు కాంతిగల హృదయకమలమందు నిత్యనిష్ఠ (చెదరనినిలుకడ) (నెలకొన్నది). ఓ రమణ భగవంతుఁడా, భూతలమందు నీకు సమానుఁడగు మాని యెవ్వడు?

37. దేవీ శక్తిరియం స్వాశ్రితజన
ధ్వాంతౌఘదాయినీ
దేవీ శ్రీరియమంబుజాక్షమహిషీ
చిత్తే సహస్రచ్ఛదే।
దేవీ బ్రహ్మవధూరియం విజయతే
వ్యాహారరూపాపరా
విద్యాచార్యమహానుభావరమణ
త్వాం స్తోతుకః ప్రాకృతః॥

స్వాశ్రితజనుల తమము రూపుమాపు శక్తిదేవియు, వేయి రేకుల కమలమున నిదే పద్మాక్షుని పట్టపురాణి శ్రీదేవియు, వాక్కురూపము దాల్చియున్నది యిదే బ్రహ్మయిల్లాలు పరాదేవియు విజయమొందుచున్నారు. ఓ విద్యాచార్యా, ఓ మహానుభావా, ఓ రమణా, ప్రాకృతుఁ డెవ్వఁడు నిన్నుఁ బొగడఁగలఁడు?

38. సోఽహం జాతో రమణభగవన్
పాదయోస్తే దవిష్ఠో
మధ్యప్యస్మిన్ సతి సమయే
శక్తిలాస్యే ప్రవృత్తే।
సూర్యస్యేవ జ్వలితమహసో
దూరగాం నాథ శక్తిం
విశ్వవ్యాప్తాం తవ మమ మనో
వీతమః ఖం తథాపి॥

ఓ రమణభగవంతుఁడా, నేను నీపాదయుగ్మమునకు ఎంతయో దవ్వైన నున్నవాఁడనై తిని. అట్లయ్యును ఓ నాథా, శక్తిలాస్యము(నర్తన) గల యీ మహత్సమయము పొడచుచుండగా, సూర్యుని తేజము వలె పగద్ధ

ాయమానమై దూరమేఁగుచెంచు నీ మేటిశక్తిని నమ్ముకొని నామనము దుఃఖరహితమగుచున్నది.

39. తద్భాగధేయమసమానమనేకమాని
వాసార్జితంశ్రుతిభృతఃఖలులోహితస్య।
అంగీచకారభగవాన్ రమణోమహర్షి
రన్యేషుసత్స్వయదిమంబహుషుస్థలేషు॥

అరుణాచలమునకుఁ బలువురు మానులు నివసించుటంజేసి చేకూఱిన భాగ్యము అసమానమైనది. (ఏలన) భగవంతుఁడు రమణమహర్షి యితర మహాస్థలములెన్నో యుండఁగా దీనినే అంగీకరించినాఁడు.

40. శాంతిర్నితాంతమధికాపరమాస్యశక్తిః
వైరాగ్యమద్భుతతమంకరుణాతుసాంద్రా।
జ్ఞానంనిరస్తకుహనంమధురంచవృత్తం
నౄణాంనిదర్శనమయంరమణోమహర్షిః॥

ఇతనికి శాంతియో అత్యంతము, శక్తియో పరమోత్కృష్టము; ఇతనికి వైరాగ్యమో అద్భుతతమము, కరుణయో సాంద్రము (దట్టమైనది); ఇతనికి జ్ఞానమో మాయను మటుమాయము గావించినట్టిది, వర్తనమో మధురమైనది; (కావున) మానవులకు నిదర్శనమైనవాఁడీ రమణమహర్షి.

నారసింహిర్గణపతిర్వాసిష్ఠోరమణంగురుం।
చత్వారింశన్మితైఃపద్యైఃస్కందాంశంస్తుతవాన్నృషిం॥

నరసింహుని పుత్రుఁడు వాసిష్ఠగణపతి చత్వారింశత్ (నలువది) అను పరిమితిగల ఈ పద్యములచే గురువును స్కందాంశసంభవుఁడును అగు రమణమహర్షిని స్తోత్రము గావించెను.

శ్రీ రమణార్పణ మస్తు.

అనుబంధము ౨.

శ్రీరమణ విభక్త్యష్టకము.

1. శ్రీమత్పారాశరోయం ప్రముదితవదనః
పావనః పార్వతీయః
ప్రత్యగ్దృగ్దేవకల్పోవిగతభవభయ
స్సర్వదాసుప్రసన్నః ।
ఆత్మన్యేవప్రలీనః పరమగుణనిధి
ర్మౌనముద్రోపపన్నో
దృష్టస్సంతృప్తచిత్తోరమణమునిరహో
సచ్చిదానందకందః॥

శ్రీమంతుఁడు పారాశరుఁడు నగుమోమువాఁడు పవిత్రుఁడు పార్వతీపుత్రుఁడు దివ్య(జ్ఞాన) దృష్టిం బొరసినవాఁడు దేవునితో సమానుఁడు జన్మభయరహితుఁడు సదాప్రసన్నుఁడు ఆత్మ (తన)యందే యడఁగియున్నవాఁడు పరమగుణనిధి మౌనముద్రదాల్చినవాఁడు మిక్కిలి తనిసిన మనస్సుగలవాఁడు సచ్చిదానందకందమైనవాఁడు అగు రమణముని ఆహా! యిదే దర్శనమొసంగుచున్నాఁడు.

2. యందృష్ట్వైవావశిష్టం భవతిపునరహో
నేహాకర్తవ్యతాయాం
సద్యశ్చిత్తప్రసాదాద్విగలతిమనసః
సర్వసంకల్పజాలం ।

వృత్తిః శామ్యత్యనేకావిధిమనుజనితా
ద్వేషిణీవానిషేధాత్
సంతంపారాశరంతంగురురమణయతిం
సంతతంచింతయామి॥

ఆహా! యెవనిఁ బొడగాంచిన యంతనే యిఁక నిటఁ గర్తవ్యత నిశ్శేషముగ నశించునో, అప్పుడే పొడమిన చిత్తప్రసాదమువలన మనస్సునందలి సంకల్పసమూహ మెల్ల జాఱిపోవునో, విధిని (చేయవలయు దానిని) అనుసరించి పుట్టినదియు నిషేధము (చేయఁగూడనిది) అగుటవలనఁ బగయైనదియును అగు పలుతెగల తలంపు అణఁగిపోవునో, ఆ మహాత్మునిఁ బారాశరుని గురుని రమణయతిని నిరంతరము తలంతును.

3. యేనేయంచిత్రసృష్టిః బహిరివమనసా
స్వప్నవత్సంప్రదృష్టా
దృష్టిః ప్రత్యగ్గతాపిప్రణతభయహరీ
సంవిసృష్టాదయార్ద్రా।
స్వార్థాస్సంగస్యహానా త్తదనుగతధియ
స్సర్వతస్సన్నిరస్తాః
త్రాతస్తేమహానేర్త్యోరమణభగవతా
ధన్యతాంయాతిసద్యః॥

ఎవనిచేత నీ చిత్రసృష్టి వెలుపలిదివోలె మనస్సుచే స్వప్న సమానముగాఁ జూడఁబడెనో, చూడ్కి—దివ్యత్వమును (జ్ఞానమును) బొరసిన దయ్యు భక్తులభయమును హరించునదిగా దయార్ద్రముగా నొనర్పబడెనో సంగము వెన్నంటి వచ్చు స్వార్థభావములు సర్వమును సంగహానివలన సమయింపఁబడెనో, ఆ రమణభగవంతునిచేత రక్షింపఁబడు నిచ్చటి మర్త్యుడు తత్‌క్షణమే ధన్యత నొందును.

4. యస్మైతత్త్వార్థవేత్రేపరమపదవిదే
స్వాత్మనోబోధయిత్రే
స్వానందస్యాపయిత్రేజనిమరణభయా
త్ప్రాణినఃపాలయిత్రే ।
ఆత్మానంప్రార్ప్యబుద్ధ్యాశరణముపగతా
ధన్యతాంయాంతిలోకా
స్తస్మైపారాశరాయోంరమణభగవతే
జ్ఞానదాత్రేనమస్తే॥

తత్త్వార్థవేత్తకై పరమపదవిదునికై స్వాత్మబోధకునికై స్వానందముఁ గొలుపువానికై జననమరణభయమునుండి ప్రాణుల రక్షించువానికై యెవనికై లోకులు బుద్ధిపూర్వకముగా ఆత్మను (తనను) సమర్పించుకొని శరణముం బడసి ధన్యతనొందుదురో, ఆ జ్ఞానదాతకై పారాశరునికై ఓం రమణభగవంతునికై వందన మిడెదను.

5. యస్మాత్సంపూర్ణకామాద్విగతకలిమలా
ద్దివ్యవాగాత్మదేహా
న్నిత్యంప్రద్యోతమానాజ్జగతిహితపసా
సంస్థితప్రజ్ఞతోన్యః ।
సంతప్తానాంప్రజానాంవిషయవిషధరై
ర్నైవకశ్చిచ్ఛరణ్యః
తస్మాత్పారాశరాన్మేరమణమునివరా
దాత్మనస్సంవిదస్తు ॥

ఎవనికంటె - సంపూర్ణకామునికంటెఁ గలిమలరహితునికంటె దివ్యవాగాత్మదేహునికంటె జగమందెల్లప్పుడుఁ దేజరిల్లుచున్నవానికంటె విషయములు అను విషధరముల (పాముల) చేఁ దపింపఁబడు ప్రజలకు శర

ణ్యము వేఱొదియు లేనేలేదో ఆ పారాశరునివలన రమణమునివరునివలన నాకు ఆత్మజ్ఞానము కలుగునుగాక.

6. యస్యాహమ్మమతిర్హిస్వయమిహగళితా
సంవిదేవావశిష్టా
ధర్మాధర్మప్రపంచఃసహవిధిభిరహో
సంప్రశాంతోనిషేధైః ।
ఇష్టానిష్టేసమానేస్థితిరపిజగతి
ప్రాణినాంవాహితార్థా
తస్యేదంపాదయుగ్మంరమణభగవతః
సంప్రపద్యేశరణ్యం॥

ఆహా! యెవనికి "నేను" "నాది" అను తలంపు తనంతటనే వీఁడిపోయెనో, యెఱుకమాత్రమే మిగిలెనో, విధినిషేధములతో (వలయును - వలదు అను కట్టడలతోఁ) గూడిన ధర్మాధర్మప్రపంచము బొత్తిగా నణగిపోయెనో, ఇష్టానిష్టసమానస్థితియుఁగూడ జగమందలి జీవుల మేలుకొఱకే అయ్యెనో, శరణ్యమైన యా రమణభగవంతుని యొక్క పాదయుగ్మము నిదే భజింతును.

7. యస్మిన్నత్యాశ్రమస్థేహ్యభయముపగతే
వీతవర్ణప్రపంచే
బ్రహ్మిష్ఠేనిత్యతృప్తేపరమరసనిధౌ
సిద్ధయోష్టౌప్రణమ్రాః॥
కామాశ్చప్రాప్తకామాన్సుఖమిహపరమం
సంవిశంతీవనిత్యం
తస్మిన్పారాశరేమేరమణమునివరే
ధీంద్రియాణ్యారమంతాం॥

ఎవనియందు ఆశ్రమాతీతుఁడై యున్న వానియందు అక్షయ మొందినవానియందు వర్ణప్రపంచ రహితుని యందు బ్రహ్మనిష్ఠునియందు నిత్యతృప్తునియందుఁ బరమగసనిదానమైనవానియందు అష్టసిద్ధులు (అణిమాదులు) మిక్కిలి వంగియున్నవో (అడఁకువఁ జూపుచున్నవో), మఱియుఁ గామములు సఫలములై యెల్లప్పుడుఁ బరమసుఖముం బొరయు చట్లున్నవో, ఆ పారాశరునియందు రమణమునివరునియందు నా బుద్ధియు నింద్రియములును గ్రీడించుచుండును గాక !

8. స్వామిన్ సర్వార్తిహారిన్నయిపరమగురో
నిర్మలజ్ఞానమూర్తే
వాసిష్ఠస్యప్రసాదాత్తవచరణయుగం
ప్రాప్యసద్భిర్దురాపం।
పూర్ణాఃకామాఇహేతిప్రణిహితమనసా
ధన్యతాంభావయంతం
త్రాహీమంపాపజాలాద్రమణమునిపతే
దైవరాతంప్రపన్నం॥

స్వామీ, సర్వార్తిహారకుఁడా, ఓ పరమగురూ, ఓ నిర్మల జ్ఞానమూర్తీ, అందఱకు నందరాని నీ పాదయుగ్మమును వాసిష్ఠుని (వాసిష్ఠ గణపతియొక్క) ప్రసాదమువలనం బడయఁగలిగి యిటఁ గోరికలు నిండినవని దండి నిలుకడం జెందిన డెందముతో ధన్యోఽస్మి యనుకొనుచున్న శరణాగతుఁడగు నీ దైవరాతుని పాపసమూహమునుండి కాపాడుము.

రమణం రమణీయ చిద్విలాసం
శరణం సంస్మరణీయ సద్విలాసం।
పరమం పరమార్థతత్త్వబోధం
కలయేకల్మషకలనప్రబోధం॥

• రమణీయమగు చిద్విలాసము గలవాఁడును శరణమైనవాఁడును మిక్కిలి యెన్నఁదగిన చక్కని విలాసము (కౌదా - సర్వస్తువు యొక్క లీల) గలవాఁడును బరముఁడును బరమాత్మతత్త్వబోధగలవాఁడును బాపకీలనమునుండి మేలుకొలుపువాఁడును అగు శ్రీ రమణునిఁ దలంతును.

ఇతీదం దైవరాతీయం శ్రీ రమణ విభక్త్యష్టకం

సంపూర్ణం.

ఇట్లు దైవరాత విరచితమగు శ్రీ రమణ విభక్త్యష్టకము

సంపూర్ణము.

శ్రీ రమణార్పణ మస్తు.

అనుబంధము 3.

శ్రీ గురుగీతము.

1. అవ్యక్తాద్యతఏతద్వ్యక్తం జాతమశేషం ।
యద్ధత్తేతదజస్రంయత్రాంతేలయమేతి॥

అవ్యక్తమగు దేనినుండి సమస్తప్రపంచము పుట్టినదో, ఏ అవ్యక్తము ఆవ్యక్తప్రపంచమును ధరింపుచున్నదో, ఏ అవ్యక్తమునందు అంతమునం దది లయమును బొందుచున్నదో;

2. ఆధారేఖిలుయస్మినోళానాంసహలక్షైః।
బ్రహ్మాండంప్రతితిష్ఠత్యేతన్నిస్తులసత్వే॥

ఈ బ్రహ్మాండము గోళముల లక్షలతోసహా నిరుపమాన సత్వము గల ఏ ఆధారమునందు నిలచియున్నదో;

3. సూర్యాదిగ్రహభాసాంయన్మూలంఘన తేజః।
యద్బ్రహ్మాదిసురాణాంశక్త్యశక్తిరుతాహో॥

ఏ ఘనతేజస్సు సూర్యాదిగ్రహ తేజస్సులకు మూలమో, ఎయ్యది బ్రహ్మాది దేవతల శక్తికి కారణమో లేక శక్తిగానే యున్నదో;

4. జ్ఞాత్వాతత్త్వమసంగాభాసాయస్యరమంతే।
యజ్జాలేనసమస్తేద్వైతేక్షాల్పమతీనాం॥

సంగరహితులు తత్త్వమును దేని ప్రకాశముచే తెలుసుకొని ఆనందించుచున్నారో, అల్పబుద్ధిగలవారికి దేని మాయచే సమస్తమునందు ద్వైతబుద్ధి కలుగుచున్నదో;

5. యద్ధ్యానేనభవంతిస్వాత్మానందనిమగ్నాః।
యన్నిష్ఠాఖిలుముక్తిర్యచ్ఛన్దోపితదర్థః॥

దేనిని ధ్యానించి స్వాత్మానందమునందు మునుగుచున్నారో, దేనియందు నిష్ఠ ముక్తియో, ఎయ్యది వేదమైయుండియు దాని యర్థమై యున్నదో;

6. తద్బ్రహ్మప్రణవాఖ్యంచిత్తేధ్యానకృతేమే।
అశ్రాంతంరమణాఖ్యాంబిభ్రద్భాతుమదిష్టాం॥

అట్టి ప్రణవపరబ్రహ్మము సంతతము నాచిత్తమునందు ధ్యానము నిమిత్తము నాకిష్టమగు రమణనామమును ధరించినదై భాసించును గాక.

7. ఆధారేధృతమూలంహార్దాబ్జేకృతవాసం।
శీర్షాబ్జాయవహద్యత్పశ్చాదింద్రియశక్త్యై॥

ఎయ్యది మూలాధారమునందు వేళ్లుదన్ని హృదయపద్మమున వసించుచున్నదై పిమ్మట సహస్రారమునకు ప్రవహించుచు, తరువాత ఇంద్రియ శక్తులకుఁ గారణమగుచున్నదో;

8. దృష్ట్యాంతత్రపరాచ్యాంయద్దేహభ్రమకారి ।
ఆవృత్తంతుపునర్యత్స్వాత్మైక్యానుభవాయ॥

ఆ ఇంద్రియద్వారా గలిగిన పరాచీ దృష్టియందు ఎయ్యది దేహాత్మభ్రమను కలుగజేయుచున్నదో, ఎయ్యది తిరిగియు స్వజన్మస్థానమునకు (హృదయమునకు) ఆవృత్తమై స్వాత్మైక్యానుభవమునకు గారణమగుచున్నదో;

9. పశ్యద్వావిషయాంఘంవిశ్రాంతంయదుతాహో।
ముక్త్యైసంస్థితమంతర్వృత్త్యైక్యానుభవేన॥

విషయములను జూచినను లేక విశ్రమించియున్నను ఎయ్యది ఏకవృత్త్యనుభవముచే లోపల నిలచినయెడల ముక్తికి గారణమగుచున్నదో;

10. ఆత్మజ్యోతిరిదంమేబిభ్రాణంరమణాఖ్యాం ।
అశ్రాంతంస్ఫురతాత్తచ్ఛుద్ధంహార్దసరోజే॥

రమణనామమును వహించు శుద్ధమగు ఆ ఆత్మజ్యోతిస్సు సంతతము నాహృదయపద్మమునందు స్ఫురించునుగాక;

11. యద్దీపాద్రమణాఖ్యాద్విప్రష్టంగాణపతీషు ।
వాణీభిత్తిషుధత్తేగీతాచిత్రవిలాసం॥

ఎయ్యది రమణుడను దీపమునుండి వెలువడి గణపతివాక్కులనెడి గోడలయందు గీతయనెడి చిత్రరూపము ధరింపుచున్నదో;

12. యద్ధంతిచ్ఛవిజాలైరజ్ఞానాంతిమిరాణి।
తత్తత్వంస్ఫురతాద్వస్తారధ్యానసమాధౌ॥

ఎయ్యది కాంతిజాలములచే అజ్ఞానమనెడి చీకట్లను పోగొట్టుచున్నదో, ఆజ్యోతిస్తత్వము మా ప్రణవధ్యాన సమాధియందు స్ఫురించునుగాక.

13. యాతాయాతవిహారై రాధారేషుచశీర్షే।
సంచారంవిదధానంకించాశేషవిసారి॥

షడాధారచక్రములందును సహస్రారమునందును యాతాయాతములచే సంచారము చేయునదియు, మఱియు సర్వమును వ్యాపించునదియు;

14. ఆలంబేనవిహీనంవ్యోమాభంపరిపూర్ణం।
నిశ్శబ్దంగురురూపంతద్బ్రహ్మాస్ఫురతాన్మే॥

నిరాలంబము ఆకాశసదృశము పరిపూర్ణము నిశ్శబ్దము గురురూపమునగు పరబ్రహ్మము నాకు స్ఫురించునుగాక.

15. జ్ఞానంభాతిపరోక్షంయత్తత్వశ్రవణేన।
యత్సాంగత్యవిశేషోహేతుస్స్యాదపరోక్షే॥

దేని తత్త్వమును వినిన వారలకు పరోక్షజ్ఞానము భాసింపుచున్నదో, దేని సాంగత్యము అపరోక్షజ్ఞానమునకు కారణమగుచున్నదో;

16. యచ్చింతాస్థిరముక్త్యైబ్రహ్మైతద్రమణాఖ్యం।
మామావృత్యసమంతాదానందేనిదధాతు॥

దేనిచింత స్థిరముక్తికి కారణమగుచున్నదో, ఆ రమణాఖ్యబ్రహ్మము అంతటను నన్నావరించి ఆనందమునందు ముంచునుగాక.

తారానందనియుక్తః ప్రీత్యాతస్యమతేన।
అర్థాద్దీప్తగభీరంవాసిష్ఠోగురుగీతం॥

ప్రణవానందప్రేరితుఁడై వానిమతము ననుసరించి అర్థగంభీరముగల గురుగీతమును ప్రీతితో వాసిష్ఠుడొనరించెను.

శ్రీ రమణార్పణమస్తు.

లిబర్టీ ముద్రాక్షరశాల, చెన్నపురి.

శోధనపత్రము.

ప్రక్క.	పంక్తి.	అశుద్ధము.	శుద్ధము.
i	7	గ్రథ	గ్రంథ
iii	7	మగు	ముగ
x	5	తతం	తం
67	7	స్త్రీ	శ్రీ
74	12	ఎప్పుడు నాశ	నాశ
79	2	హస్తు	హస్థు
,,	9	మంత్ర	మంత్ర
,,	24	యగు	యునగు
92	21	స్ఫురత	స్ఫురతి
99	18	మహానే	నేహామ
100	24	వానికంటె	వానికంటె తపముచే స్థిరప్రజ్ఞు లైనవాని కంటె
102	26	కలన	కీలన
103	21	నోళ్లా	న్రోళ్లా
104	2	తేజ॥	తేజః